24-12Pg1exHMNWJQE.qxd:24-12Pg1exHMNWJQE.qxd 01/01/01 8:40 AM Page 1

వారాంతం
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు  : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 326 పేజీలు: 12 వెల: 6.50

ముగ్గురు ఖలిస్థానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్
ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు
9లో

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం


సోమవారం బిసి సంక్షేమంపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు, మంత్రి సవిత తదితరులు


## స్థానిక సంస్థల్లో వారికి తిరిగి 34% రిజర్వేషన్ల సాధనకు న్యాయపోరాటం

### నామినేటెడ్ పోస్టుల్లోనూ 34 శాతం కేటాయింపులు

### హాస్టళ్లలో వసతుల కల్పన, తక్షణ మరమ్మతులకు సిఎం చంద్రబాబు ఆదేశం

### 104 బిసి హాస్టళ్లలో నాలెడ్జి కేంద్రాలు

**విజయవాడ,డిసెంబరు23.ప్రభాతవార్తప్రతినిధి:** బిసి సంక్షేమహాస్టళ్లలో వసతుల కల్పనపై ముఖ్య మంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బిసి విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకు గాను ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలుచేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.
13 బిసి స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ >>2



## బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ సినీ దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ ఇక లేరు

### న్యూవేవ్ సినిమాకు ఆద్యుడుగా ప్రసిద్ధి

### 18 జాతీయ పురస్కారాలు అందుకున్న 'పద్మభూషణు'డు

### అంకుర్, మంథన్, జునూన్, భూమిక, అనుగ్రహం.. జాతీయ ఆదరణ పొందిన ఆయన చిత్రాలలో కొన్ని

### సికింద్రాబాద్ తిరుమలగిరిలో జననం, ఒయులో ఎంఎ విద్యాభ్యాసం

**కోల్‌కత్తా, డిసెంబరు 23:** జాతీయ అంతర్జాతీయ అవార్డు చిత్రాలునిర్మించిన సామాజిక స్పృహలిగిన చిత్ర దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యాం బనెగల్ 90వ ఏట పరమపదించారు. కోల్‌కత్తాలోనే ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలపై చికిత్స పొందుతున్నారు. సోమవారం సాయంత్రం 6.38 గంటలకు ముంబైలోని సిటీ ఆసుపత్రి వొకార్డ్‌లో తన తండ్రి తుదిశ్వాస విడిచారని కుమార్తె పీయా బెనగల్ వెల్లడించారు. అంకుర్, భూమిక, మంథన్, నిషాంత్ వంటి చిత్రాలతో ఆయన దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు పొందారు. ఇటీవలే కొద్దిరోజులక్రితం శ్యాంబెనగల్ తన 90వ పుట్టినరోజు వేడుకలను తన కుటుంబం సన్నిహిత మిత్రుల మధ్యలో జరుపుకున్నారు. ఈదర్శకునితోనే చిత్రసీమలోకి ప్రవేశించిన బహుముఖ నటి షబానా అజ్మి అంకుర్‌చిత్రంద్వారా అద్భుత నటన >>2

# అమరావతితో పాటు అన్ని ప్రధాన నగరాల అభివృద్ధి

## వచ్చే జూన్ కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి

### అమరావతికోసం ఇప్పటిదాకా రూ. 47,228 కోట్లు ఆమోదం

### రాష్ట్రంలోని 26 జిల్లాలు సమానంగా అభివృద్ధి: సిఆర్డీఏ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతితో పాటు రాష్ట్రంలో కీలక నగరాలన్నింటిని అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాజధాని నగరంతో పాటు రాష్ట్రంలోని ప్రతి నగరం ఆ ప్రాధాన్యత అంశాల పరంగా ప్రత్యేకతను కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామమని తెలిపారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సిఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని సిఎం ఆదేశించారు.
ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47,




288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సిఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమావేశంలో సిఎం చంద్రబాబుకు తెలిపారు. జోన్ 7, జోన్ 10 లేఅవుట్‌ల కోసం రూ. 2723 కోట్లకు అథారిటీ అంగీకారం తెలిపిందన్నారు. నేటితో రూ.47,288 కోట్లకు అథారిటీ అమారావతిలో అనుమతి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన వర్క్సుకు త్వరలోనే ఆమోదం ఇస్తామన్నారు. వర్క్సుకు సంబంధించి వరుసగా టెండర్లు పిలిచి కంప్లీట్ చేస్తామన్నారు.
నిరుపేదలకు మంచి ఇళ్లు కట్టాలని, ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా చూడాలని సిఎం ఈ సమావేశంలో ఆదేశించారు.. 7 లక్షల 1 వెయ్యి 481 ఇళ్లు కేంద్రం ఇవ్వగా వాటిలో 5 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతి ఇచ్చామని.. వాటిలో 4లక్షల 54వేలు 706 ఇళ్లు గ్రౌండ్ అయ్యాయన్నారు కచ్చితంగా ఆ వెంటనే పనుల ప్రారంభమవుతాయని స్పష్టంచేశారు. టిడ్కో గృహాలపైనా ఈ సమావేశంలో సిఎం సమీక్ష నిర్వహించారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని >>2



## ఒకే రోజున 71 వేల ఉద్యోగ నియామకాలు

### గత ఒకటిన్నరేళ్లలోనే 10 లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వెల్లడించిన ప్రధాని

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్డీయే పాలనలో యువతకు పెద్ద మొత్తంలోప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గడచిన ఒకటిన్నరేళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. దేశచరిత్రలో ఇదిపెద్ద రికార్డు అన్నారు. ఉద్యోగాల భర్తీప్రక్రియలో నిజాయితీ పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71వేలమందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లేఖలు ఇచ్చామన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళుతుందని >>2




## నో డిటెన్షన్ విధానం రద్దు

### 5 నుంచి 8వ తరగతి దాకా విద్యార్థులకు ఉత్తీర్ణత తప్పనిసరి

### కేంద్రం ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానం రద్దు కావడంతో.. ఇకపై 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణతకావల్సి ఉంటుంది. పాస్ కాకపోతే వారిని పై తరగతులకు (6వ, 9వ) అనుమతించరు. నో డిటెన్షన్ విధానం రద్దుకావడంతో 5వ, >>2

## రాష్ట్ర పండుగగా రథసప్తమి

### - మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 ప్రభాతవార్త:** అరసవిల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరిన వెంటనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగ వేడుకలను కోలహాలంగా జరుపుకోవడానికి ఉత్త >>2

## ఇద్దరు సంఘమిత్రలు 2.16కోట్లు స్వాహా

### రూ.54లక్షల రికవరీ, నిగ్గుతేల్చిన అధికారులు

**తొట్టంబేడు, డిసెంబరు, 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో నిరుపేద సంఘమిత్రలు పొదుపు చేసుకున్న సొమ్ములు రూ.2.16కోట్లు ఇద్దరు సంఘమిత్రలు స్వాహా చేసినట్లు సోమవారం జరిగిన ఉన్నత స్థాయి విచారణలో తెటతెల్లమైంది. అయితే రూ.54లక్షలు రికవరి చేసినట్లు వివరించారు. కొద్దికాలంగా ఇద్దరు నిర్వాహకులు పొదుపరుల నమ్మ కాన్ని వమ్ము చేసి రాజకీయ ముసుగులో కోట్లు స్వాహా చేసారు. అయితే గతంలో కూడా విచారణలు జరిపినా రాజకీయ మద్దతుతో చర్యల్లేవు. ప్రస్తుతం మరోసారి విచారణ జరిపారు. స్వాహా వాస్తమేనని నిగ్గ తేల్చారు.

**ఇద్దరు సంఘ మిత్రల చేతి వాటం:**
మండలంలోని వెలుగు కార్యాలయంలో గతంలో ఎపిఎంగా ఉన్న గురుమూర్తి హయాంలో మండలంలోని సంఘమిత్రలుగా పనిచేస్తున్న మునిలక్ష్మి, మునిశేఖర్‌లు రూ.2.16కోట్లు స్వాహాచేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విషయం బయటపడడంతో పత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి పంచాయతీల్లో అక్రమాలుపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఒక్క చియ్యవరంలోనే కాకుండా గుండేలిగుంట, చోడవరం, కాసరం, రాంబట్లపల్లిలో ప్రత్యేక బృందాలు గతంలో విచారణ చేసి తూతూ మంత్రంగా ముగించారు. ఒక్క చియ్యవరంలోనే మూడు గ్రామసంఘాలు ఉండగా 1,3 సంఘాల్లో మాత్రం అవినీతి అక్రమాలు జరిగాయి. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే సంఘమిత్రనే బ్యాంకుమిత్రగా ఉండడం గమనించదగ్గ విషయం దీంతో ప్రభుత్వ సొమ్మును స్వాహాచేశారంటే వారికి ఎంత మాత్రం భయం లేకపోవడం గమనార్హం. సోమవారం విచారణ జరిపిన అధికారులకు రికవరీ సొమ్ముకు ఈనెల 25వ తేదీ >>2


వెలుగు అవినీతి, స్వాహాపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారులు

24-12pg2exHMNWJQE.qxd:24-12pg2exHMNWJQE.qxd 01/01/01 8:36 AM Page 1





మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా సోమవారం పార్లమెంటు భవనంలో నివాళులర్పిస్తున్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తదితరులు

# 2.16కోట్లు స్వాహా

>> వరకు గడువు మొరబెట్టుకున్నట్లు వివరణ అధికారులు తెలిపారు.వెలుగు పథకంలో గ్రామ సంఘాలు సిఐఎఫ్ నుంచి పొదుపు నిధులు, రుణాలు, కమ్యూనిటీ వడ్డీరుణాలు అందించడంతోపాటు స్త్రీనిధి, ఎస్‌బిఐ రుణాలు,టీఎస్‌పి పథకంకింద ఎస్‌టిలకు రుణాలు, బ్యాంకు లింకేజ్ రుణాలు, సంఘాల్లో పొదుపు రుణాలు అందిస్తారు మండలంలో మొత్తం 1053 సంఘాలు ఉండగా 43 గ్రామసంఘాలు ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.5కోట్లు వరకు ఆర్థిక లావాదేవీలు జరుగుతోంది.కార్యాలయంలో ఎపిఎంతో పాటు6మంది సిసిలు, 1 ఎపిఎం, 1 అకౌంటెంట్లు పనిచేస్తున్నారు.

**ప్రభుత్వ నిధులంటే లెక్కలేదు..**

గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా పరిపుష్టిచేయడం కోసం వెలుగు సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు అందించి వారిని ఆర్థిక పరిపుష్టిగా చేయడం కోసం తపథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, సంఘమిత్రలు గ్రామాల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఆసరాగా చేసుకుని వారి నిధులను స్వాహాచేస్తున్నారు. ఒక్క చియ్యవరం గ్రామంలోనే రూ.2.16కోట్లు స్వాహాచేశారంటే ఇందులో రూ.54లక్షలు రికవరీ చేశారు.

**రుణాలు స్వాహా చేసినా మళ్ళీ పోస్టింగ్:**

మండలంలోకి కాసరం క్లస్టర్ పరిధిలోని చియ్యవరం గ్రామంలో జరిగిన అవినీతి అక్రమాలపై కోట్లు స్వాహాచేసిన నిధులలో మహిళా సిసిదే కీలకపాత్ర అనివెల్లడైంది. తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఓ మహిళా నేతతో కలిసి సుమారు రూ.40 నుంచి రూ.50వేల నగదు స్వాహా చేసినట్లు సమాచారం. అనంతరం బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోకి బదిలీకావడంతో ఇక్కడ కూడా తన చేతివాటాన్ని ప్రదర్శించి సుమారు రూ.20లక్షలు స్వాహాచేసినట్లు సమాచారం. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 5సంవత్సరాలు పనిచేసి ప్రస్తుతం తిరిగి తొట్టంబేడు వెలుగు కార్యాలయంలో సిసిగా పని చేస్తోంది. సస్పెండ్ చేయకుండా ఉండడం అధికారుల నిర్లక్ష్యం అని చెప్పవచ్చును.అయితే సిసిని సస్పెండ్ చేసి స్వాహాచేసిన నిధులను ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలుతీసుకోవాల్సి అవసరం ఉంది.

**స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ: నిర్ధారణ**

తొట్టంబేడు మండలంలోని చియ్యవరంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి సోమవారం స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ జరిపారు. ఈబృందంలో ఎపిఎం 'హేమంతకుమార్,మునిరత్నం,జిల్లా మేనేజర్లు వనజ, మురళి కృష్ణ,మల్లేశ్వరయ్యలు గ్రామంలో విచారణ జరిపారు.వీరి విచారణలో స్త్రీనిధి నిధులు కూడా మరో రూ.13లక్షలు దుర్వినియోగం అయినట్లు సమాచారం.ఈ మేరకు నివేదికలను ప్రభుత్వానికి అందిస్తామని వివరణ ఇచ్చారు.

# ఉద్యోగ నియామకాలు

>> అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో నిజాయితీతో దేశం కోసం పనిచేస్తున్నారని ఇలాగే ముందుకు సాగితే 2047కల్లా వికసిత్‌భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధి మొత్తం యువతపైనే ఆధారపడి ఉంటుందని అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని అందుకనుగుణంగా మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్‌భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ పునరుత్పాదక ఇంధనం, పర్యాటక రంగాల్లో భారత్‌ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని అన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు కూడా ఉన్నారని మోదీ అన్నారు.

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

>> తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్‌కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డిపిఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 201419 మధ్య విదేశాల్లో చదువుకున్న బిసి విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 202425 బడ్జెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బిసి భవనాల నిర్మాణాలకు 201617లో నాటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బిసి నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలోఉన్న మూడు బిసిభవనాలు త్వరితగతిన పూర్తిచెయ్యాలని సిఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బిసిల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్ లో రూ.896.79 కోట్లు కేటాయించింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్ల తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సిఎం సూచించారు.

**ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు**

రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బిసి విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

# శ్యామ్ బెనెగల్ ఇక లేరు

>> ప్రదర్శించారు. అదే చిత్రంలో నసీరుద్దీన్‌షా కూడా నటించారు. సాంప్రదాయ ప్రధాన సినిమా స్రవంతిని కళ్లకు కట్టినట్లు చూపించడంలో శ్యాంబెనగల్ అందెవేసిన చేయి. సహజత్వం, సామాజిక స్పృహతో ఆయన చిత్రాలుండేవి. 1970-1980 మధ్యకాలంలో బహుముఖ ఆదరణ పొందిన చిత్రాలు తీశాలు. ఆ చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్యాం బెనెగల్ అనేక అవార్డులు కూడా సాధించారు. భూమిక(1977), జునూన్ (1978) ఆరోహణ్ (1982)నేతాజీ సుభాష్ చంద్రబోస్ ది ఫర్గాటెన్ హీరో(2004), మంథన్(1976), వెల్‌డన్ అబ్బా (2010)వంటిచిత్రాలు తీసారు. చిట్టచివరిగా ముజిబ్ అనే చిత్రాన్ని 2023లో తీసారు. ఆయన తీసిన మంథన్‌చిత్రం కేన్స్ చిత్రోత్సవంలో ప్రదర్శించారు. నసీరుద్దీన్‌షా, దివంగత నటి స్మితా పాటిల్‌లు ఈ చిత్రంలోనటించారు. 1977లో ఈ చిత్రం జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు పొందింది. గుజరాత్‌లోని సహకార పాల ఉద్యమాన్ని ఈ చిత్రంలోచూపించడంతో గుజరాత్‌రైతులు వెల్లువలా వచ్చి ఈచిత్రాన్ని చూసారు. 1934 డిసెంబరు 14వ తేదీ సికింద్రాబాద్ పరిధిలోని తిరుమల్‌గిరిలో జన్మించిన బెనెగల్ కొంకణిభాష మాట్లాడే చిత్రాపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. కర్ణాటకనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన బెనెగల్ తండ్రి శ్రీధర్ బి బెనెగల్ మంచి ఫోటోగ్రాఫర్. ఉస్మానియా యూనివర్సిటీనుంచి శ్యాంబెనెగల్ ఎంఎ ఎకనమిక్స్ పట్టా పొందారు. హైదరాబాద్ ఫిలింసొసైటీని కూడా స్థాపించారు. ప్రముఖ దర్శకుడు గురుదత్ నాయనమ్మ, శ్యాంబెనెగల్ నాయనమ్మ ఇద్దరూ అక్కాచెల్లెళ్లు. దీనితో గురుదత్, శ్యామ్‌బెనెగల్‌లు ఇద్దరూ కూడా సోదరులుగా బంధువులయ్యారు. ముంబయి కేంద్రంగా ఉన్న అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా 1959లో పనిచేసారు. ఆతర్వాత క్రియేటివ్‌హెడ్‌గా మారారు. గుజరాతిలో ఘేర్‌భేతా గంగా డాక్యుమెంటరీ తీసారు. అడ్వర్టయిజింగ్‌లో ఉంటూనే సుమారు 900వరకూ ప్రాయోజిత డాక్యుమెంటరీలు తీసారు. పూణెలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో పాఠాలు కూడా బోధించేవారు. ఆ తర్వాత రెండుసార్లు పూణె సంస్థకు ఛైర్మన్‌గాపనిచేసారు. 70కిపైగా లఘుచిత్రాలుకూడా తీసారు. హోమిజె బాబా ఫెలోషిప్‌కూడా పొందారు. శ్యాంబెనెగల్‌కు భార్య నీరాబెనెగల్, కుమార్తె ప్రియా బెనెగల్‌లుఉన్నారు. ఆమె కాస్ట్యూమ్ డిజైనర్‌గా అనేక చిత్రాలకు పనిచేసారు. 1976లో పద్మశ్రీ, 1989లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ అవార్డు, 1991లో పద్మభూషణ్, కోల్‌కత్తా యూనివర్సిటీ 20212లో డీలిట్, 2013లో ఎఎన్ఆర్ జాతీయ అవార్డు. గ్వాలియర్‌లోని ఐటిఎం యూనివర్సిటీనుంచి 2016లో డీలిట్ గౌరవ పట్టాలు పొందారు.





సోమవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

>> ర్యులు జారీ చేశారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకల ఏర్పాట్లుపై మంత్రి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తితో కలిసి సమీక్షించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ముందుగా వేడుకలకు సంబంధించి చేపట్టనున్న పనులపై నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి వారికి పట్టు వస్త్రాలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చేతుల మీదుగా అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రథసప్తమికి రెండు రోజుల ముందు నుంచే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆలయానికి రంగులు వేయాలన్నారు. డిసిఎంఎస్ కార్యాలయం నుంచి మూడు లైన్లలో దర్శనానికి ఏర్పాటు చేయాలని ప్రతి పాస్‌పై క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలనిఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. డోనర్లు, ఐదు వందల టికెట్, ఉచిత దర్శనం వారికి డిసిఎంఎస్ నుంచి, వివిపిలకు ఆలయ ముఖద్వారం నుంచి ప్రవేశం కల్పించాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలన్నారు. పార్కింగ్‌కు ముందుగా మూడు ప్రాంతాలు గుర్తించాలన్నారు. కేశఖండనశాల ఏర్పాట్లుపై దృష్టి సారించాలన్నారు. మంత్రి గూగుల్ మ్యాప్‌లో అరసవిల్లి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. కోవెల ఎదురుగా ఉన్న షాప్‌లు తొలగించాలని, దానికి సంబంధించిన అనుమతులు తెప్పించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. దేవాలయానికి డొనేషన్ ఇచ్చిన వారు జనవరి 5వ తేదీలోగా కోవెల కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే డోనర్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ప్రతి 300, 400 మీటర్లకు త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మీడియాకి సంబంధించి లింక్ అందజేయడం జరుగుతుందన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మందుగుండు సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. రెండవ సమావేశం కోవెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్ఓ అప్పారావు, ఆర్‌డిఓ సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బి.మీనాక్షి, సంబంధిత శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నో డిటెన్షన్ విధానం రద్దు

>> 8వ తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. అయితే ఫెయిలైన విద్యార్థులకి మరో అవకాశం కల్పించనున్నారు. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించ నున్నారు. ఫెయిలైన వారికి 2 నెలల్లో నిర్వహించే పరీక్షలో పాస్ అయితే పైతరగతికి అనుమతించే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం అనేది విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. వాటిల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉంటాయి. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలో ఉండటం వలన ఈ విషయంలో రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. దీంతో దేశ వ్యాప్తంగా ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రస్తుతం నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం 2010లో బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు నిబంధనలను అధికారికంగా సవరించింది. 5వ, 8వ తరగతి విద్యార్థులకు సక్రమంగా బోర్డు పరీక్షలు నిర్వహించే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించింది. 2009లో అమల్లోకి వచ్చిన నో డిటెన్షన్ విధానానికి దీని ద్వారా చెక్ పడనుంది. చివరగా 2019లో రైట్ టూ ఎడ్యుకేషన్(ఆర్‌టీఈ)లో పలు సవరణలు చేశారు. అందులో ఐదేళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి సవరణలు చేపట్టగా... 5వ, 8వ తరగతి పిల్లలకు డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలి నిర్ణయించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసే వరకు ఏ పిల్లవాడిని పాఠశాల నుండి బయటికి పంపించరాదని కేంద్రం స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 570548
2nd Prize Rs.7000/- 68532
3rd Prize Rs.3500/-
03404 04607 06308 15549 33269
49778 79179 86875 88173 94937
4th Prize Rs.200/-
0096 0802 5494 5997 6235
6629 7504 8454 9122 9907
5th Prize Rs.100/-
0770 3275 3286 4146 4913
5260 5315 5777 7367 7979
6th Prize Rs.50/-
0047 1455 3076 3853 5994 7898
0126 1551 3085 4086 6182 7927
0140 1616 3141 4097 6202 8117
0219 1727 3159 4161 6217 8287
0225 1863 3166 4473 6249 8314
0275 1967 3181 4633 6356 8441
0373 2031 3184 4692 6479 8497
0483 2091 3260 4764 6483 8553
0541 2101 3422 4788 6531 8598
0577 2130 3455 4934 6541 8697
0623 2149 3564 5043 6609 8939
0867 2261 3610 5267 6823 9229
0938 2369 3653 5355 6852 9278
0966 2387 3671 5565 7223 9525
1151 2935 3672 5692 7410 9784
1171 3015 3736 5752 7429
1356 3064 3777 5982 7463

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 434680
2nd Prize Rs.7000/- 54451
3rd Prize Rs.3500/-
03902 23140 23252 33143 43716
45954 52149 54710 65934 84812
4th Prize Rs.200/-
0824 1949 4326 5033 5778
6899 8119 8325 8557 8583
5th Prize Rs.100/-
0304 0433 1176 1256 1553
3598 4903 7625 7709 8827
6th Prize Rs.50/-
0017 1644 2947 4595 6104 8374
0029 1700 2950 4659 6390 8562
0235 1719 2953 4751 6412 8639
0238 1736 3050 4754 6551 8750
0498 1756 3094 4778 6668 8976
0530 1792 3242 4972 6701 9260
0574 1888 3460 5093 6814 9421
0722 1910 3511 5102 6919 9448
0726 1935 3559 5308 6985 9503
1052 1997 3673 5600 7413 9551
1267 2507 3744 5775 7670 9568
1289 2529 4054 5802 7689 9663
1451 2797 4064 5815 7762 9670
1487 2836 4080 5956 7887 9742
1518 2920 4200 6033 8304 9756
1566 2940 4259 6065 8314
1639 2941 4349 6073 8361

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 568578
2nd Prize Rs.7000/- 50575
3rd Prize Rs.3500/-
13130 21382 35565 39899 43139
52813 71120 80513 89369 91446
4th Prize Rs.200/-
1397 1847 1863 2188 2603
2621 3041 8502 8713 8798
5th Prize Rs.100/-
1089 3584 3969 5753 6763
7110 8065 8589 9661 9814
6th Prize Rs.50/-
0353 2012 3455 4736 7116 8418
0400 2076 3470 4888 7142 8549
0449 2147 3525 5010 7204 8626
0510 2164 3543 5323 7270 8712
0528 2223 3649 5361 7326 8899
0530 2345 3658 5387 7363 8926
0691 2368 3676 5703 7488 9148
0859 2387 3765 5914 7568 9231
0927 2787 3774 6039 7570 9352
0952 2901 3807 6157 7709 9417
1212 2978 3814 6247 7911 9485
1449 3000 3815 6251 8056 9551
1548 3052 3898 6349 8069 9559
1650 3223 4054 6368 8122 9663
1668 3371 4180 6564 8353 9680
1851 3398 4207 6616 8382
1927 3447 4355 7030 8413

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 192135
2nd Prize Rs.7000/- 33210
3rd Prize Rs.3500/-
00788 03684 08858 16726 19516
27773 36344 57727 61504 74340
4th Prize Rs.200/-
0864 1809 3575 3737 5429
7369 8325 8789 9049 9062
5th Prize Rs.100/-
0135 0493 1001 4094 4372
4491 5916 6259 6579 8013
6th Prize Rs.50/-
0000 2614 4224 6382 7936 8790
0598 2652 4342 6515 7949 8850
0630 2901 4378 6547 7956 9127
0944 2961 4411 6656 7966 9187
1030 2971 4413 6816 8133 9255
1486 3139 4445 6820 8151 9321
1547 3178 4716 6824 8190 9386
1562 3238 4982 6961 8204 9569
1861 3278 5092 7113 8244 9578
2092 3284 5137 7114 8267 9607
2111 3410 5390 7120 8301 9680
2151 3567 5559 7175 8334 9705
2203 3844 5921 7401 8340 9734
2218 3890 5933 7525 8464 9876
2424 4036 6067 7575 8507 9993
2481 4124 6196 7839 8696
2556 4162 6350 7905 8751

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 764218
2nd Prize Rs.7000/- 39881
3rd Prize Rs.3500/-
12032 29505 42458 56053 69789
81580 90270 91722 96051 96474
4th Prize Rs.200/-
0522 1358 3700 4352 5200
5906 6362 7248 8195 9778
5th Prize Rs.100/-
0312 2568 3127 3355 4863
8385 9166 9447 9877 9991
6th Prize Rs.50/-
0211 1703 2988 3630 6001 8159
0269 1993 3016 3747 6201 8405
0352 2034 3048 4168 6295 8441
0628 2123 3098 4169 6595 8589
0691 2263 3112 4362 6618 8772
0736 2291 3144 4426 6636 8898
0856 2317 3165 4458 6685 8937
1027 2335 3178 4669 6758 8941
1082 2457 3195 4679 7207 9202
1162 2485 3219 4753 7301 9215
1251 2547 3256 5112 7416 9581
1261 2560 3418 5337 7544 9623
1431 2572 3437 5390 7627 9707
1471 2592 3488 5488 7687 9843
1515 2620 3568 5725 7725 9911
1535 2857 3572 5751 7743
1686 2965 3596 5762 7975

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 334292
2nd Prize Rs.7000/- 48322
3rd Prize Rs.3500/-
05548 11303 12608 15504 15772
44236 50008 52215 87087 94301
4th Prize Rs.200/-
0135 4133 6317 6771 6784
7171 7804 8155 8409 9888
5th Prize Rs.100/-
0442 0913 0959 2461 3820
5810 7749 8345 9485 9694
6th Prize Rs.50/-
0169 2101 3048 4839 6530 8445
0351 2117 3158 5124 6534 8675
0361 2229 3290 5327 6560 8864
0409 2241 3384 5362 6709 8890
0438 2311 3427 5414 6827 8960
0594 2480 3573 5553 7029 8964
0625 2483 3661 5579 7120 8992
0739 2511 3728 5797 7166 9293
0742 2599 3748 5861 7203 9372
0747 2617 3783 5905 7216 9443
0934 2621 3893 6123 7495 9454
1358 2667 3933 6287 7660 9467
1402 2680 4208 6328 7713 9470
1413 2687 4445 6359 7797 9946
1695 2778 4474 6379 7937 9986
1791 2868 4510 6432 8148
1976 2888 4628 6460 8393

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 554420
2nd Prize Rs.7000/- 30898
3rd Prize Rs.3500/-
02907 16581 32578 50937 61599
74083 81838 83937 96174 97468
4th Prize Rs.200/-
0244 1200 1267 2057 3270
5280 5717 6461 6465 6945
5th Prize Rs.100/-
0371 1011 2185 2206 5948
6411 8244 8431 9476 9667
6th Prize Rs.50/-
0054 1592 3395 5827 6932 8776
0143 1595 3789 5920 7071 8798
0218 1719 3814 5936 7343 8837
0356 1832 3919 5964 7509 8838
0363 2023 3934 5999 7555 8868
0416 2423 4058 6086 7691 8932
0460 2514 4333 6140 7703 9024
0468 2561 4338 6216 7711 9109
0511 2632 4833 6219 7757 9156
0617 2662 5066 6317 7890 9295
0708 2672 5184 6404 8178 9536
0769 2706 5328 6422 8358 9648
1122 2852 5449 6479 8377 9826
1131 2885 5570 6574 8414 9852
1140 3005 5631 6579 8463 9948
1462 3053 5669 6644 8602
1519 3341 5813 6830 8767

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 762184
2nd Prize Rs.7000/- 15334
3rd Prize Rs.3500/-
02151 04783 21138 42407 49419
62927 77738 77810 80143 88982
4th Prize Rs.200/-
0955 2253 2276 3261 3456
4082 5750 6909 9260 9688
5th Prize Rs.100/-
0148 3422 3855 3998 4160
4659 5960 6460 6800 8731
6th Prize Rs.50/-
0014 2586 4776 6176 8003 9150
0078 2960 4777 6328 8072 9159
0156 3106 4860 6362 8134 9237
0277 3125 4921 6400 8252 9321
0313 3196 5069 6601 8349 9357
0349 3306 5188 6623 8367 9401
0428 3445 5297 6661 8374 9436
0516 3625 5373 6855 8399 9682
0788 3667 5399 7014 8488 9703
0820 3711 5454 7091 8509 9802
0879 4093 5621 7100 8669 9812
0926 4215 5680 7147 8762 9839
1045 4396 5904 7507 8791 9899
1055 4421 6072 7564 8924 9933
1150 4502 6115 7588 8956 9962
1795 4576 6126 7877 9009
2080 4722 6130 7891 9095

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 976389
2nd Prize Rs.7000/- 62797
3rd Prize Rs.3500/-
15651 23814 33033 36305 64002
66227 71688 73824 80165 84973
4th Prize Rs.200/-
0622 2062 2610 3304 3368
3421 4187 5018 5280 9267
5th Prize Rs.100/-
0185 0914 2805 3024 3648
3992 6407 7260 9065 9488
6th Prize Rs.50/-
0135 1862 3441 5138 6323 8219
0204 1967 3474 5242 6371 8224
0583 1976 3488 5281 6395 8287
0601 2059 3578 5290 6494 8343
0714 2472 3690 5333 6553 8460
0796 2483 3736 5426 6573 8509
1056 2657 4036 5510 6868 8599
1064 2751 4051 5601 6908 8919
1107 2811 4076 5811 6950 9074
1122 2918 4165 5862 7383 9365
1365 2939 4415 6003 7481 9399
1483 2947 4416 6029 7851 9584
1573 3016 4466 6159 7892 9788
1647 3147 4661 6167 7993 9874
1711 3219 4666 6205 8002 9951
1796 3308 4856 6228 8003
1838 3315 5125 6294 8095

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 244290
2nd Prize Rs.7000/- 58845
3rd Prize Rs.3500/-
02822 23844 34751 56218 64022
76421 85103 89266 94446 97794
4th Prize Rs.200/-
0231 0388 0920 2981 3245
5531 5797 7324 8807 8964
5th Prize Rs.100/-
0064 1149 1614 3330 3358
4238 4928 6559 6771 9586
6th Prize Rs.50/-
0077 1503 3820 5428 7336 8383
0159 1531 3904 5432 7476 8601
0171 1639 4109 5516 7531 8778
0264 1724 4275 5635 7625 8781
0364 1725 4355 5697 7703 8785
0400 2026 4386 5758 7744 8891
0408 2135 4440 5828 7753 8969
0542 2373 4443 5890 7763 9081
0879 2456 4545 5951 7843 9114
0948 2550 4682 6057 7924 9121
1000 2707 4870 6494 7939 9387
1204 2842 4917 6509 7972 9442
1215 2967 4983 6558 8122 9565
1231 3441 5268 6862 8246 9686
1287 3483 5311 6933 8251 9987
1367 3516 5382 6942 8253
1376 3734 5405 7033 8303

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 831554
2nd Prize Rs.7000/- 97203
3rd Prize Rs.3500/-
18844 29400 31428 42803 53533
64204 64640 75766 86637 97738
4th Prize Rs.200/-
1055 2269 3893 4653 5210
5843 5995 6449 7527 8437
5th Prize Rs.100/-
2261 2628 2632 3227 4488
4717 5059 5948 7001 8260
6th Prize Rs.50/-
0023 2119 3954 5139 7301 8549
0070 2391 3962 5197 7304 8730
0445 2451 4071 5311 7365 8804
0510 2549 4091 5313 7723 8817
0761 2586 4102 5532 7741 9152
0850 2740 4311 5550 7877 9193
0914 2744 4473 5836 7897 9201
0920 2990 4503 6059 8109 9227
0982 2998 4517 6421 8114 9238
1007 3007 4560 6499 8189 9484
1547 3183 4728 6684 8238 9597
1653 3334 4823 6738 8277 9693
1711 3538 4845 6791 8315 9696
1800 3543 4952 7000 8369 9778
1803 3615 4984 7016 8431 9876
1809 3646 5001 7036 8463
1839 3821 5037 7246 8481

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 241460
2nd Prize Rs.7000/- 74913
3rd Prize Rs.3500/-
17689 28761 39931 41262 52489
63663 74297 85959 96198 96451
4th Prize Rs.200/-
0113 0603 0762 1870 2510
3090 5654 6800 6813 8383
5th Prize Rs.100/-
0283 0473 0876 2054 2594
3065 3815 5798 5908 5963
6th Prize Rs.50/-
0033 1210 2799 5193 6917 8703
0049 1288 3173 5258 7069 8765
0302 1530 3315 5441 7084 8794
0356 1544 3337 5450 7245 9059
0357 1704 3364 5494 7274 9079
0458 1726 3768 5510 7342 9132
0629 1835 3812 5511 7436 9157
0636 2000 3847 5659 7498 9270
0724 2085 4008 5730 7531 9325
0806 2101 4160 5922 7578 9359
0817 2176 4203 5945 7938 9364
0825 2289 4374 6027 7976 9472
0839 2296 4514 6029 8209 9498
0891 2329 4775 6039 8337 9609
0935 2369 4835 6136 8423 9742
1008 2564 5003 6665 8476
1014 2566 5037 6851 8503

# ప్రధాన నగరాల అభివృద్ధి

>> సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని గుర్తు చేశారు. రూ.3.90 లక్షలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. కట్టని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకుని అనేక సమస్యలు తెచ్చిందని మండిపడ్డారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందన్నారు. బ్యాంకులకు కట్టాల్సిన రూ.. 102 కోట్లు విడుదలకు సిఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణ ఖర్చు భారం ఏదీ ప్రజలపై పడదని తెలిపారు. భూములు అమ్మకం, రాజధాని అభివృద్ధి ద్వారా జరిగే సంపద సృష్టితోనే రాజధాని నిర్మాణానికి తీసుకునే రుణాలు చెల్లిస్తామన్నారు. వైఎస్సార్సీపీ నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరనందుకే తమ మీడియా ద్వారా విష ప్రచారం కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు.

ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47, 288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని సమావేశంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని నారాయణ గుర్తు చేశారు. 3.90 లక్షల రూపాయలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు. జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. బ్యాంకులకు కట్టాల్సిన 102 కోట్లు విడుదలకు సీఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు.

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

**విజయవాడ,డిసెంబరు 23, ,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి నాలుగు రోజుల పాటు మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్ పులివెందుల పర్యటించనున్నారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల24న ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు, అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు, మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారుఈ నెల 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతం పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారుఈ నెల26నపులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారుఈ నెల 27నఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవు తారు, అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

# బలహీనపడిన అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. తీరం వద్దే ఉండటం వల్ల ఆకాశం మేఘావృతమై ఉన్నట్లు తెలిపింది. మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 16న అల్పపీడనం ఏర్పడింది. తర్వాత వాయుగుండంగా బలపడి, తమిళనాడు తీరానికి దగ్గరగా వెళ్లొచ్చని నిపుణులు భావించారు. తర్వాత రెండు రోజులకు తీవ్ర అల్పపీడనంగా బలపడి ఏపీ తీరం వైపు వచ్చింది. మరో రెండు రోజులకు వాయుగుండంగా మారింది.అనంతరం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.

## వారం - వర్జ్యం

**తేది : 24-12-2024, మంగళవారం**
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి రా.7.53
హస్త మ.12.16
వర్జ్యం : రా.9.18-11.06
దు.ఉ.8.55-9.39,
2) రా.10.13-10.57
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనవసర విషయములతో కాలయాపన అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** ఆదాయ వ్యయాలతో సమతుల్యత ఏర్పడుతుంది. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా కొత్త పెట్టుబడులను పెడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం :** నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వస్తులాభం.

**సింహం:** కీళ్ళనొప్పులు, వెన్ను నొప్పులు బాధిస్తాయి. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**కన్య :** నూతన పరిచయాలు ఏర్పడుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:**ప్రభుత్వరంగంలోని వారికి అనుకూలం. తీర్థయాత్రలు చేసే సూచనలున్నాయి.

**ధనుస్సు:** వాహన, గృహం, శుభకార్యాల సంబంధమైన విషయాలకు గాను ఎక్కువగా ఖర్చుచేయవలసి వస్తుంది.

**మకరం:** చిన్ననాటి స్నేహితులను కలుసుకొనటం వలన గతస్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు.

**కుంభం:** సేవా కార్యక్రమములకు గాను చందాలను పోగు చేస్తారు. మీ ప్రతిష్టపెరుగుతుంది.

**మీనం :** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరును గడిస్తారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

**ఏకాదశి నుండి తొమ్మిదిరోజులు అనుమతి**

**టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు**




వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని స్పష్టం చేసింది.

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అదిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. దర్శన టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు, వృద్దులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్‌టోకెన్లలో నిర్దేశిత సమయానికే క్యూలైన్లలోనికిచేరుకోవాలని సూచిస్తున్నారు.

**జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతంది. శ్రీదేవిభూదేవి సమే తంగా మలయప్పస్వామివారు విశేష అలంక రణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢ వీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

# తిరుమల సమాచారం



## అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి తనవంతుగా ఓ దాత 1,00, 10,116రూపాయలు విరాళమిచ్చాడు. తిరుపతి లక్కీపర్‌యు ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన సూర్య పవన్‌కుమార్ దాత భక్తుడు అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. దాతను ఈ సందర్భంగా ఇద్దరు అధికారులు అభినందించారు.



## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం: జస్టిస్ మహేశ్వరి

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరి తెలిపారు. స్వామివారి ఆశీస్సులు లభించాయని తెలిపారు. సోమవారం ఉదయం జస్టిస్ మహేశ్వరి కుటుంబంతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు.

# అన్యమత ఉద్యోగులపై చర్యలకు నేడు బోర్డు కీలక నిర్ణయం

**రాజకీయ వ్యాఖ్యలపై మరింత కఠినంగా చట్టం అమలుకు తీర్మానం**

**తిరుమల జలాశయాలు ప్రభుత్వ జలవనరులశాఖకు అప్పగించేందుకు చర్చ**

**వైకుంఠ ఏకాదశి,ద్వాదశి టిక్కెట్లపై స్పష్టత**



**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో ఉద్యోగులు హిందువులే ఉండాలనే చట్టం ప్రకారం అన్యమత ఉద్యోగులపై అనుసరించాల్సిన చర్యలపై మంగళవారం (నేడు)తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే 31 మందివరకు టిటిడిలో హిందూయేతర ఉద్యోగులున్నట్లు టిటిడి విజిలెన్స్ అధికారులు గుర్తించారు.వీరందరినీ ప్రభుత్వ శాఖలకు పంపడం, విఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు తీసుకునే దిశగా రెండవసమావేశంలో నేడు వారిపై తుది నిర్ణయం వెలువడించనున్నారు. హిందూయేతర ఉద్యోగుల వల్ల తిరుమలలో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయనేది టిటిడి గ్రహించింది. గత తొలి సమావేశంలోనే టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు.దీనిపై నేడు మరి కీలకంగా ఆమోదం తెలియజేయనున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేయాలని గత సమావేశంలో నిర్ణయించినా అందుకు తలెత్తే సమస్యలు, లోటుపాట్లను ఎలా అధిగమించాలనేది నేడు చర్చించనున్నారు. తిరుమలకొండపై తాగునీటి అవసరాలకు టిటిడి జలవనరులవిభాగం ఆధీనంలో ఉన్నటువంటి ఐదు ప్రధానజలాశయాలు రాష్ట్రప్రభుత్వం జలవనరుల శాఖకు అప్పగించే అంశంపై చర్చించి నిర్ణయం వెలువడించనున్నారు. ఈ జలాశయాల భద్రతతోబాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీటిని ప్రభుత్వం ఆధీనంలోకి అప్పగించాలనేది ప్రస్తుత బోర్డు నిర్ణయం. దేవుని దర్శనానికి వచ్చిన రాజకీయనేతలు ఎవరూ కూడా రాజకీయ వ్యాఖ్యలు ,వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని తీర్మానించినా,దానిపై చట్టం చేసి మరింత కఠినంగా వ్యవహరించాలని విజిలెన్స్, పోలీసులకు ఆదేశాలివ్వనున్నారు. అంతేగాక ఎవరైనా రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసి నోరుజారితే వాళ్ళు తిరుమలదిగేలోపు కేసు నమోదుకు పోలీసులకు అవసరమైన అధికారాలు కల్పించనున్నారు. ఇదేగాక రానున్న జనవరి 10వతేదీ నుండి 119వతేదీ వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో బోర్డు సభ్యులు, వారి కుటుంబాలకు, కేంద్ర, రాష్ట్రమంత్రులకు ,ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన టిక్కెట్లు కేటాయింపు అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొండపై అనధికార తట్టలు, పట్టలు, దుకాణాదారుల ఆక్రమణలపై బోర్డులో కీలక నిర్ణయం తీసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమించేలా అధికారులకు ఆదేశాలివ్వనున్నారు. టిటిడి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు రెండవ సమావేశం మరింత కీలకంగానే ఉండనుందనేది తెలుస్తోంది.



## దైవ నామస్మరణతోనే మోక్షం: విద్యేశతీర్థ శ్రీపాదరు

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రతి ఒక్కరూ దైవనామస్మరణ, భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని ఉడిపి భండారికేరి మఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యేశతీర్థ శ్రీపాదరు స్వామి తెలిపారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని అన్నారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెం కయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయసాంప్రదా యంగా స్వాగతంపలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విద్యేశతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో 76మందికి రైల్వే జిఎం విశిష్ట రైల్ సేవ పురస్కారం

**30న అవార్డులు ప్రదానం**

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 23,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచిన వారికి రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అతివిశిష్ట్ రైల్‌సేవ పురస్కారంతో సత్కరించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే శాఖ జోన్ పరిధిలో 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్టప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన పన్నెండు విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించి వ్యక్తిగత జీఎం అవార్డులకు ఎంపిక చేశారు. ఈ మేరకు తాజాగా సోమవారం జీఎం అవార్డులను ప్రకటించారు. ఈనెల 30న జరిగే కార్యక్రమంలో జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారు.

**గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి జీఎం అవార్డులకు ఎంపికైన వారు :** సీనియర్ సెక్షన్ ఇంజనీర్(పి-వే)గా పనిచేస్తున్న ప్రితం కుమార్,ట్రాక్ మెయింటైనర్‌గా పనిచేస్తున్న దేవ కుమార్ కమర్షియల్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వడ్డేమాను ఉమామహేశ్వర్‌రెడ్డి,సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (డీజిల్/ఎలక్ట్రికల్)గా పనిచేస్తున్న సి మనోజ్ కుమార్,ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె మల్లికార్జున,మెయిల్/ఎక్స్‌ప్రెస్ గార్డుగా పనిచేస్తున్న సి చంద్రమోహన్‌లు జీఎం అవార్డులకు ఎంపిక అయ్యారు.

**విభాగాల వారిగా ఎంపికైన వారి వివరాలు ఇలా వున్నాయి :** సాధారణ పరిపాలన విభాగం నుంచి ఇద్దరు,అకౌంట్స్-01,కమర్షియల్-06,ఎలక్ట్రికల్-10,సివిల్ ఇంజనీరింగ్-15, మెకానికల్-16, పర్సనల్ విభాగం నుంచి 02,మెడికల్-02, ఆపరేటింగ్-13,ఎస్అండ్‌టి-5,సెక్యూరిటీ-02, స్టోర్స్ విభాగం నుంచి ఇద్దరు చొప్పున మొత్తం పన్నెండు విభాగాల నుంచి 76మంది సిబ్బందికి రైల్వే జీఎం విశిష్ట రైల్ సేవ పురస్కార్ అవార్డులను ఎంపిక చేసినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి.

# ఆర్టీసీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

**కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నందు 8 నూతన ఆర్టిసి బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీని బలోపేతం చేసి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయా ణికులకు నాణ్యమైన సేవలందించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. రాబోయే రోజులలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీ తో నడిచే బస్సులను రోడ్లపైకి తీసుకురావడం జరుగుతుం దన్నారు.

# ఓ విద్యార్థిని పట్ల మంత్రి లోకేష్ ఉదారత



**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉదారతను ఓ విద్యార్థిని పట్ల చూపించారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమస్యలపై త్వరిత గతిన స్పందిస్తూ ఔరా అనిపించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి చెందిన ఓ విద్యార్థిని మెదడు సంబంధిత సమస్యతో తీవ్రంగా బాధపడుతోంది.విద్యార్థిని సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో లోకేష్ స్పందించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గాఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్" ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. దాంతో లోకేష్ వెంటనే స్పందించి తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచించారు. అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీపూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు లోకేష్ అన్న అంటూ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పోస్టులు పెడుతూ అభిమానం చాటుకున్నారు.గతంలో కూడా పలువురు విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బాసటగా నిలిచిన వైనాన్ని విద్యార్థులు గుర్తుకు తెచ్చుకున్నారు. ఆపదలో సాయం చేయడంలో లోకేష్ ఎప్పుడూ ముందు ఉంటారని విద్యార్థులు నారా లోకేష్‌కు ధన్యవాదాలు చెబుతున్నారు.

## గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుకు ప్రత్యేక చర్యలు డిప్యూటీ సిఎం పవన్



**గుడివాడ డిసెంబరు 23 ప్రభాత వార్త:** గ్రామీణ మం చినీటి సరఫరా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు అందించే దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉపముఖ్య మం త్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడ రూరల్ మండలంలోని చౌట పల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి పవన్ సోమవారం పర్యటించారు. చౌట పల్లి గ్రామంలోని మల్లయిపాలెం హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలు తది తరులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మల్లాయిపాలెం త్రాగునీరు చెరువును పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్స్ వద్ద గల ఫిల్టర్ బెడ్ల పనితీరును కలెక్టర్ డి.బాలాజీకు అధికారులు వివరించారు. ఈ సందర భంగా అధికారులు నిర్వహించిన నీటి శుద్ధి పరీక్షలను పవన్ కళ్యాణ్ తిలకించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థను తెలియజేసేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీ లించారు. అనంతరం ఉప మఖ్యమంత్రి చొరవతో విడుదలైన రూ.2.27 కోట్లతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మరమ్మత్తులు చేసిన ఫిల్టర్ బెట్లద్వారా సరఫరా అవతున్న స్వచ్ఛమైన త్రాగునీటి నమూనాల ప్రదర్శనను అధికారులతో కలిసి పవన్ కళ్యాణ్ తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, అవ నిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఛీఫ్ ఇంజనీర్ హరిదాం నాయక్, గుడివాడ ఎమ్మార్వో రామకోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిడి నాటరా జన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, గుడివాడ జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ బిజెపి కన్వీ నర్ దావులూరి సురేంద్రబాబు,మండలం పార్టీ అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వరుసగా మూడో రోజూ భూకంపం

**ఒంగోలు (ముండ్లమూరు), డిసెంబరు 23, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలో గత 10 సంవత్సరాల కాలంలో తొమ్మిది సార్లు భూకంపం రావడంతో ప్రజలు భయాందోళలనకు గురయ్యారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడుతున్నారు. 9 సార్లు మండలంలో పలు గ్రామాల్లో భూకంపం రావడానికి కారణం ఏమి అయి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నదులలో గుండ్లకమ్మలు ఇసుక తోలడం వలన కానీ బోరు బావులు ఎక్కువగా తవ్వడం వలన కాని మట్టి తవ్వకాలు ఎక్కువగా తవ్వడం వలన కానీ భూమి ఒత్తిడికి గురై భూకంపం వస్తుందని లేదా ఇతర ఏ కారణాల వలన ఉత్తరం వినుకొండ మూల నుండి ఒంగోలు మూలకు భూమి కంపిస్తుందని అధికా రులు భూగర్భ శాస్త్రవేత్తలు భూమి ఎందుకు కంపిస్తుంది కనుగొనాలని ఆదివారం 10.30 నిమిషాలకు మూడు సెకండ్ల పాటు పెద్ద శబ్దం తో భూమి కనిపించడంతో ఇండ్లలోని వస్తువులు కింద పడగా పాఠశాలలో ప్రహారి గోడలు బీట లు బారాయి. పోలేరమ్మ గుడి ప్రహారి గోడ బీట లు పారగా సోమవారం 10.30కి మండ లంలోని పలు గ్రామాల్లో స్వల్పంగా భూమి కనిపించినట్లు తిరిగి మంగళవారం 1024 నిమి షాలకి స్వల్పంగా భూకంపం రావడంతో మండలంలోని ఈదర, భీమవరం, ఉమామహేశ్వరపురం, వేముల, వేములబండ, ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, సింగన్నపాలెం, చంద్రగిరి, వేంపాడు, పోలవరం, శంకరాపురం గ్రామాల్లో స్వల్పంగా భూమి కంపించడంతో ముండ్లమూరు మండలానికి భూకంపం కంపించిందని జిల్లా అధికారులు మండలంపై పరిశోధన చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దాం: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలి పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యా లయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీ స్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లా డుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపం చానికి వెలుగని, ప్రేమ, శాంతితో జీవిస్తూ ఆ ప్రేమ మూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరే షన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయ కులు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి టిడిపి కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవిత

## భోగాపురం విమానాశ్రయ పనులను వేగంగా పూర్తిచేయాలి

**సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్**



**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ నిర్మాణ పను లను నిర్దిష్ట కాలపరిమితికి లోబడి సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖలు, ఏజెన్సీలకు సూచించారు.ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన మొదటి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సిఎస్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈఅంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతంగా సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విమానాశ్రయ నిర్మాణంతో పాటు అక్కడ వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు,ఏజెన్సీల ద్వారా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లను కూడా సిఎస్ సమీక్షించారు.ముఖ్యంగా కస్టమ్స్,బ్యూరో ఇమిగ్రేషన్,సిఐఎస్ఎఫ్ భద్రత,ఆరోగ్య తదితర శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.అదే విధంగా విశాఖపట్నం నగరం నుండి భోగాపురం విమానాశ్రయానికి మెరుగైన కనక్టవిటీ తదితర అంశాలపై కూడా సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో కార్యదర్శి డా.ఎన్.యువరాజ్,ఎపి మారిటైం బోర్డు సిఇఒ ప్రవీణ్ ఆదిత్య పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ సంస్థల ప్రతినిధులు,పౌర విమానయాన సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన యుటీఎఫ్ నేతలు

**విజయవాడ,డిసెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు సచివాలయంలో సోమవారం కలిశారు. జనవరి 5నుంచి 8 వరకు నాలుగు రోజుల పాటు కాకినాడలో జరిగే యుటీఎఫ్ స్వర్ణోత్సవాలకు హాజరవ్వాలని సంఘం అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రచురణ కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతురావు కోరారు. 5వ తేదీ నుండి జరిగే మహాసభలను ప్రారంభించాలని సీఎంను కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇటీవల ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన బొర్రా గోపీమూర్తిని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, యుటీఎఫ్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.


**CORRIGENDUM**

**OFFICE OF THE MADANAPALLE MUNICIPALITY**

RFP NOTIFICATION IFB.No.1332/MDP/CBG/2024-25, Tender ID: 760040

Roc.No.26109/2024/JA(6)Mpl/E1 Dated : 23.12.2024

Refering to the Notification issued on 12.11.2024 in "VAARTHA" and 'THE HINDU" daily newspaper, the schedule is revised as follows.

Bid Submission Start Date & Time : 23-12-2024 at 04.00 PM

Bid submission Closing Date & Time : 26-12-2024 at 04.00 PM

*NOTE : All other Terms and Conditions are unaltered.*

**Commissioner**
**Madanapalle Municipality**

వార్త

దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

-బెర్ట్రండ్ రస్సెల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

మానవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైనది. ఆ అవిశ్వాసం సన్నగిల్లే దేశంలో అన్నం పెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు మరెవరూలేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు వందలు కాదు యేటా దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆహుతవుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెప్తున్నా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి ఎన్నోకార్యక్రమాలు చేపట్టారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్ లాంటి కార్యక్రమాలు కొంత ఊరట కలిగించినా రైతులను నష్టాల బారినుండి కాపాడలేకపోతున్నాయి. గతంలో కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నోజరిగాయి. స్ప్రింక్లర్లు, డిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద కోట్లాది రూపాయల సబ్సిడీ ఇస్తున్నారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పప్పు దినుసుల సాగు గణనీయంగా తగ్గుతున్నది. ప్రభుత్వ విధానాలు, ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతు బతుకులు ఛిద్రమవుతున్నాయి. మద్దతు ధరలు రైతులను కుంగదీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించే పంటలకు కనీస మద్దతు ధర దక్కడంలేదు. రైతులు పెడుతున్న పెట్టుబడికి ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. యేడాదియేడాదికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూలీల రేట్లు ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. ఈపరిస్థితుల్లో రైతులు ఆశించిన మేరకు కొంతమేరకైనా గిట్టుబాటు ఉండేలా ధరలు నిర్ణయిస్తారని ఆశించారు. కానీ వారి ఆశలన్నీ నిరాశలయ్యాయి. కనీస మద్దతుధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో, ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరలను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనాలేదని, వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్ 1998లో భాను ప్రతాప్‌సింగ్ కమిటీకి ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1965లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు 'వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్'ను కేంద్రం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు డాక్టర్ సేన్‌కమిటీ సూచనల మేరకు 'వ్యవ సాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. సాగువ్యయంతోపాటు పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ కమిషన్ మద్దతుధరను నిర్ణయిస్తుంది. విధానం అమలులో ఉన్నలోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటుధర లభించడం లేదనేదివాస్తవం. దీనికితోడు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ఎరువులు, కూలీల రేట్లు, సాగు ఖర్చు చుక్కలను అంటుకున్నాయి. ప్రధానంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ రైతులకు వ్యవసాయరంగాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. వ్యవసాయానికి ఈ పథకాన్ని అనుసంధానం చేస్తామని ఎప్పటినుంచో పాలకులు చెప్తున్నా అదిపూర్తిగా నెరవేరకపోవడంతో కూలీల కొరత వ్యవసాయాన్ని కుదిపేస్తున్నది. కూలీల కొరతతో వేలాదిమంది రైతులు సాగుకు స్వస్తిచెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా లేదా? అని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, వ్యవసాయాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. సబ్సిడీలుకూడా రైతులకు సకాలంలో అందించలేకపోతున్నారు. అయితే ఇలాంటి సబ్సిడీలు, మాఫీలు రైతులను భిక్షగాళ్లుగా మారుస్తుందని కొందరుమేధావులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థికవ్యవస్థ కూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క విషయం ఆలోచించాలి. దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్ని లక్షలకోట్ల రూపాయల మాఫీలకింద ఇసున్నారో సబ్సిడీలు అందచేస్తున్నారో, వడ్డీలనురద్దు చేస్తున్నారో ప్రజలకు తెలియందికాదు. అలాగే ఖాయిలాపడ్డ భారీ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. పారిశ్రామికంగా అభివృద్ధిచెందాలంటే అదితప్పదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ ఎందుకు వర్తింపచేయరు. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. అమెరికా, జపాన్, చైనావంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారీప్రోత్సాహకాలతో రైతులకు చేయూ తనిస్తున్న విషయం తెలియంది కాదు. ఒకపక్క అభివృద్ధి చెందినసాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో నిమగ్నమవుతుంటే మరొకపక్క కాలంచెల్లిన పద్ధతులతో అంతంతమాత్రం ప్రోత్సాహకాలతో మన రైతులు పోటీపడాలని ఆశించడం అవివేకమే అవుతుంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మనిషిజీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయం విస్మరించరాదు. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి.

వినయ సంపన్నుడైన వాడు తనను గురించి తాను ఎప్పుడూ చెప్పుకోడు.



గౌతమబుద్ధుడు

సంతృప్తిపడే వ్యక్తి ఏనాటికీ పేదవాడు కాదు. అలాగే అసంతృప్తి చెందే వ్యక్తి ఎన్నటికీ సంపన్నుడు కాలేడు.



థామస్ జెఫర్సన్

## ప్రజావాక్కు



### సభామర్యాదలు పాటించని సభ్యులు

చెక్కు చెదరని ప్రజాస్వామ్య వ్యవస్థగా ప్రపంచంలోనే ప్రసిద్ధికెక్కిన మన భారతదేశంలో పార్లమెంటరీ వ్యవహారాలురానురాను క్షీణదశకు చేరుకున్నాయా అనిపిస్తోంది. మొన్న శుక్రవారంతో ముగిసిన పార్లమెంట్ సెషన్స్‌లో కాంగ్రెస్‌బిజెపి పార్టీనాయకులమధ్య జరిగిన తోపులాట వలన ఉద్రిక్త వాతావరణం ఏర్పడడం, రాహుల్ గాంధీ మీద హత్యారోపణ, పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయడం చకచకా జరిగిపోయాయి. హోమ్‌మంత్రి అయిన అమిత్ షా అంబేద్కర్ పేరునుపలుసార్లు పలకడంతో ఆయన్ను అవమాన పరచారనికాంగ్రెస్ వారు గలాభా చేయడంతో సమావేశాలు అసంపూర్తిగా, అసభ్యంగా గందరగోళాల మధ్య ముగిసాయి. పార్లమెంటు చరిత్రలో ఇది ఎప్పటికి చెరగని ముద్రగా నిలిచిపోతుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నేటికీ మరువలేని భోపాల్ గ్యాస్ విషాదం

పంతొమ్మిదివందల ఎనభైనాలుగో సంవత్సరం డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి లీకైన విషవాయువుకారణంగావేలాదిమంది శ్వాసకోశ సంబంధమైన వ్యాధులకు గురైనారు. ఈ ఘోర విషాద దుర్ఘటన జరిగి 40 ఏళ్లు అయ్యినా నేటికీ ఈ విషాదాన్ని దేశ ప్రజలు మరువలేదు. భాదితులు న్యాయం కోసం ఇప్పటికీ పోరాడుతూనే వున్నారు. అదనపు పరిహారం కోసం తాజాగా సుప్రీంకోర్టులో బాధితసంఘాలుపిటిషన్‌దాఖలు చేశాయి. కేన్సర్, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారికోసమైనా ఆ రాష్ట్ర, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సరైనోడు

గతంలో మధ్యప్రదేశ్, కర్ణాటక, ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమయ్యాయి. ఆ పార్టీలో ఉన్న బలహీనతలను అవకాశంగా తీసుకొని ఈ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. తెలంగాణలోను అలానే జరుగుతుందని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అనుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చాలా బాగా నడిపిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

### తన కోపమే..

నేడు సమాజంలో కోపం అనేది ఒక వ్యసనంలా మారింది. ఎవరిని కదిలించినా కోపమే. పలకరించినా పలకరించకున్నా కోపమే. నవ్వినా ఏడ్చినాకోపమే. అన్నా అనకున్నా కోపమే. చూసినా చూడకున్నా పటించుకున్నా పట్టించుకోకపోయినా చేసినా చేయకున్నా, అడిగినా అడగకున్నా కోపమే. ఎందుకు మనిషి ఇంత కోపిష్టి గా మారుతున్నాడు. తీవ్ర అసహనం అసంతృప్తి ఒత్తిడి అహంకారం వల్ల కోపం బాగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అసూయా ద్వేషాలు పగాప్రతీకారాలు కూడా కోపమనే అగ్నికి ఆహుతి ఇస్తాయి. కొందరిలో అధిక రక్తపోటు ఆందోళన వల్ల కోపం బాగా వస్తుంది. తన కోపమే తన శత్రువు అని అంటారు పెద్దలు. కోపాన్ని తగ్గించుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయవద్దు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌ప్లస్ పాఠశాలలను రద్దుచేస్తున్నట్లు ఇటీవల ప్రకటించినది. వీటిని రద్దు చేయటం వల్ల అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పోరేట్ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బాగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వాటిని రద్దుచేయకుండా జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి ఇంటర్ విద్యబలోపేతం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

అంతులేని సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, విస్తరణవాదంకారణంగా ప్రపంచ భూసారం తగ్గి కనీస పోషకాలు లేని పంటలతో ప్రపంచ దేశాల ప్రజలు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారు. గత మూడు దశాబ్దాలలో ఐదు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలపాలయ్యారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ఒక్క వాయు కాలుష్యం కారణంగా ఏటా 16 లక్షల మంది చనిపోతున్నట్లు నివేదికలుచెబుతున్నాయి. రైతులను స్థితిమంతులను చేయడమే తమ ప్రభుత్వలక్ష్యంగా పేర్కొన్న ప్రభుత్వం, రైతులకు వ్యవసాయం పండుగలా మారేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

- సి. హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చిక్కిపోతున్న చట్టసభల భేటీకాలం!

*గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల (చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది. అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలాదారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజాప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే, నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంతరాలుపెరిగిపోతాయి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది. ప్రజాప్రయోజనాలు, ఆకాంక్షలు పరిరక్షి ంచబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు. రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి. చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలు జరిపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి.*



మేకిరి దామోదర్

ఆంగ్లేయులు మనకు అధికార పాలనా పగ్గాలు అప్పగించినంత మాత్రాన స్వతంత్ర భారతం ఆవిష్కృతమైనట్లు కాదు. మన ప్రజా పాలనలో అధికార దుర్వినియోగాన్ని ఎదిరించగలిగే శక్తిని ప్రజానీకం సముపార్జించుకున్న నాడే నిజమైన స్వరాజ్యం సిద్ధిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నించాలి. వాటి ఆగడాలను నిరసించాలి. అధికారమనే మత్తులో పాలకులు పెడతోవలు పట్టకుండా ప్రజలే చూసుకోవాలి. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పారదర్శకంగా పనిచేయాలి. చట్టసభల ద్వారా ప్రజలకుఅవి జవాబుదారీ కావాలి. అంటే పాలకులు ఏ నిర్ణయం, ఎందుకు తీసుకున్నారో ప్రజలకు తెలియాలి. సర్కారీ విధానాలు వెనుక వాస్తవాలు ఏంటో జనాలకు అవగతం కావాలి. 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజావాణిని వినిపించాలి'. ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలిస్తుందో లేదో కనిపెట్టుకొని ఉండాల్సింది పార్లమెంటే. మన పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమైనవి. మొత్తం 26 రోజులకు గాను లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యాకలాపాలు జరిగాయి. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభ ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. 75 ఏళ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. దీనిపై చర్చలు జరిగాయి. లోక్‌సభలో 15.43 గంటలు చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. అధికార విపక్షాలు రాజ్యాంగబద్ధ పాలన విస్మరించింది మీరంటే! కాదు మీరే అని వాదులాడారు. పై చర్చకు లోక్‌సభలో ప్రధానమంత్రి, రాజ్యసభలో అమిత్ షా చర్చలకు సమాధానం ఇచ్చిన సందర్భంలో డా॥బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించాడని తీవ్ర దుమారం రేగింది. అలాగే వివాదాస్పద జమిలి ఎన్నికల బిల్లు (ఒక దేశం, ఒకే ఎన్నికకు) సంబంధించిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)వేశారు. ప్రజాసమస్యలపై చర్చ లేకుండానే లోక్‌సభలో 20, రాజ్యసభ 19రోజులు కార్యాకలాపాలు జరిగాయి. రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులు ఆమోదం పొందగ, వాయిదాలు అంతరాయాలతో విలువైన ప్రజాకాలం వృధా అయ్యింది. ప్రజాసమస్యలు చర్చించాల్సిన చోట రణరంగంగా మారింది. ప్రజాస్వామ్య దేశంలో చట్టసభలను దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు అంటూనే కదనరంగంగా మార్చుచున్నారు. భరత జాతి తలరాతాలు మార్చాల్సిన అత్యున్నత విధాన నిర్ణేతలే



వ్యక్తిగత విమర్శలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. తమనుతాము పరిపాలించుకోవాలన్న ప్రజాభీష్టంలోంచి ఊపిరి పోసుకున్నదే ప్రజాస్వామ్యం, అది మేడిపండు చందం కాకూడదు. ప్రజాప్రతి నిధులుగా చట్టసభల సభ్యులందరూ శాసన నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి. కానీ ప్రభుత్వ ప్రతిపాదిత బిల్లుల్లో అనేకం నిమిషాల వ్యవధిలో సభామోదం పొందుతున్నాయి. అధికారపక్షం పట్టు విడుపులు ప్రదర్శిస్తూ ప్రతిపక్ష స్వరాలను ఆలకించాలి. సర్కారును వ్యతిరేకించడమే పనిగా సభలను స్తంభింప చేయకుండా అర్థవంతమైన విమర్శలకు విపక్షాలు కట్టుబడాలి. అప్పుడే ప్రజాప్రయోజనాలకు రక్షణరేఖగా పార్లమెంటు ప్రతిష్ట ఇనుమడిస్తుంది. మన స్వాతంత్ర్య సముపార్జనకు సార్థకతమవుతుంది. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలించడం, శాసనాలను రూపొందించడం, చట్టసభల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలపై లోతుగా చర్చించడంతోపాటు వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించడం చట్టసభల సభ్యుల ముఖ్యబాధ్యత. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను కూలంకశంగా పరిశీలించి, చర్చించి వాటిలో తప్పొప్పులను గుర్తించాల్సిందీ ప్రజాప్రతినిధులే. అస్పష్టమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన నిబంధన లేవి చట్టసభల్లోకి జొరబడకుండా చూడాల్సింది వారే. ఆ మేరకు బాధ్యతల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు విజయవంతం కావాలంటే ముందు చట్టసభలు ఎక్కువ రోజులపాటు సమావేశం కావాలి. కానీ పార్లమెంటుతో పాటు రాష్ట్రాల శాసనసభలు భేటి అయ్యే రోజులు సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది. మొదటి లోక్‌సభ(1952-57) సగటున ఏడాదికి 175 రోజులు పాటు భేటీ అయింది. 17వ, లోక్‌సభ(2019-24)కు వచ్చేసరికి ఆ సంఖ్య 55కు పడిపోయింది. ఆయా లోక్‌సభలు ఏడాదికి సగటున ఎన్ని రోజుల పాటు భేటీ అయ్యాయంటే..1వ, లోక్‌సభ 135రోజులు, 2వ, 116, 3వ 117, 4వ లోక్‌సభ 123, 5వ, 105, 6వ 110, 7వ93, 8వ, 99, 9వ, 85, 10వ86, 11వ 80, 12వ, 78రోజులు 13వ 82, 14వ 66, 15వ 71, 16వ 66, 17వ 55 రోజులు మాత్రమే జరిగాయి. ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా ప్రయోజనాలు ప్రజా ఆకాంక్షల మేరకు అర్థవంతమైన చర్చలే ప్రజాస్వామ్యానికి బలిమి. గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల(చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది. అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలా దారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజా ప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే, నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంతరాలుపెరిగిపోతాయి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది. ప్రజాప్రయోజనాలు, ఆకాంక్షలు పరిరక్షించబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు. రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి. చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలుజరపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి. •

# ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగితే ఇవ్వాల్సిందే!

లకావత్ చిరంజీవి

దేశంలోని సామాన్యుడికి చేతిలో పాశుపతాస్త్రం సమాచార హక్కు చట్టం పాలనలో పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, విద్యాలయాలలో, పురోగతి సమస్యలపై ప్రజాప్రతినిధులే కాకుండా సామాన్యులు సైతం ప్రశ్నించే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 18 ఏళ్లపూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ గ్రామాలలో, పట్టణాలలో సామాన్యులకు అవగాహన కల్పించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు ఏం పట్టనట్టు వ్యవహరిస్తుంది. భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజలతో ఏర్పడిన ప్రజాస్వామ్యం, అధికారులు పటిష్టంగా పనిచేయాలన్న ఆలోచనతో అవినీతిని అరికట్టాలన్నా, ప్రభుత్వాలు వాటిని ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నా, ప్రజాస్వామ్యంలో పౌరులకు విషయపరిజ్ఞానం ఉండడం కోసం సమాచారంలో పారదర్శకత చాలాముఖ్యం. ఈ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏమి రహస్యంగా పని చేయకూడదు. దేశ రక్షణ వంటి కొన్ని అంశాల గురించి తప్ప సాధారణ పాలనావ్యవహారాలకు సంబంధించిన దరఖాస్తు అడిగినా ప్రతి వివరాలు అన్ని దరఖాస్తు దారునికి చెప్పి తీరాల్సిందే. ఏమి చేస్తున్నారు? ఎలా చేస్తున్నారు? ఏమి చేయబోతున్నారనే సమాచారాన్ని పాలకులు కచ్చితంగా జనానికి చెప్పాలి. అందుకు వీలు కల్పిస్తూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. మొదట్లో కొన్ని సంవత్సరాల పాటు పద్ధతిగానే ఈ చట్టం అమలైంది. ఎన్నో అవినీతి భాగోతాలను అది బట్టబయలు చేసింది. దీని దెబ్బకు పార్టీలకతీతంగా పౌరులందరికీ సమాచార హక్కు చట్టం అంటే కంటగింపుగా అయింది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ చట్టం గురించి వివరిస్తూ అప్పట్లో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులను సైతం కొన్ని కార్యాలయాల్లో, విద్యాసంస్థలలో మూలనపడ్డాయి. ఈ కారణంగా సామాన్య జనాలకు ఇలాంటి చట్టం ఒకటుందనే విషయం కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దరఖాస్తు విధానం తెలియక కొందరు, తెలిసిన ఎలాంటి సమాచారం అడగాలో తెలియక మరికొందరు, అన్ని సక్రమంగా దరఖాస్తు చేసినా నెల రోజులో సమాచారం ఇవ్వాల్సిందిపోయి గడువు దాటినా సమాచారం ఇవ్వడంలో అలస్యం అవుతుంది. వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెలరోజులో సమాచారం ఇవ్వాల్సిపోయి ఏదో ఒకవంకతో దరఖాస్తు దారులకు తిప్పిపంపడం, సమాచారం లేదనిచెప్పడం, సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం, లేదంటే వారిని బెదిరించడం ఇలానే కొన్నిచోట్ల జరుగుతూనే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించినప్పుడు ఉన్నతాధికారుల సమావేశాలలో కూడా సమాచార హక్కుచట్టం అమలుపై చర్చించిన దఖలు లేదని స్పష్టంగా చెప్పవచ్చు. ఈచట్టం గురించి పాలకులకు, అధికారులకు పూర్తిగా అవగాహన లేదు. వివిధ కార్యాలయాలలో, విద్యాలయాలలో, సంస్థలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల దగ్గర నుండి ఏమేరకు ఫీజులు వసూలు చేస్తున్నారు? అర్హత కలిగిన ఉపాధ్యాయులున్నారా? పాఠశాలలో ఫైర్, విద్యార్థులకు ఆడుకోవడానికి ఆటస్థలం, సరిపోను మరుగుదొడ్లు, ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులకు భోజన సమయంలో ఏవిధంగా మెనూ పెడుతున్నారు? విద్యార్థులు లేకుండా ఉన్నట్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటునట్లు, వారి పేరు మీద బిల్లును డ్రా చేస్తున్నట్లు అవినీతిని నిర్మూలించడానికి సమాచారం కోసం దరఖాస్తు చేస్తే సంబంధిత అధికారులే అడిగిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులు తమను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని దరఖాస్తుదారులపై అసత్య ఆరోపణలుచేసి, వారిపై కేసులు పెడతామని అధికారులే తిరిగి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు అవగాహన లేకపోవడంతో ఈ చట్టం రానురాను మరుగున పడిపోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సామాన్యుడు అడిగిన సమాచారాన్ని ఇచ్చేందుకు అధికారులు మొండికేస్తే ప్రజలు కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లను ఆశ్రయిస్తారు. అలా దాఖలాలైతే రెండో ఫిర్యాదులను విచారించి సర్కార్ యంత్రాంగం నుంచి జనానికి సమాచారం ఇప్పించడం కమిషన్‌ల మొదటి కర్తవ్యం. ఈ చట్టం నిబంధనలను పాటించని అధికారులపై జరిమాన విధించే పని ఈ కమిషన్‌లదే. అంతటి కీలకమైన కమిషన్ పోస్ట్ ఖాళీగా ఉంటే మరి సామాన్యులు ఎవరికి ఫిర్యాదు చేయాలనే సందిగ్ధంలో ఫిర్యాదుదారులు ఉన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలచేతిలో ఒక వజ్రాయుధం లాంటిది. •

# వినియోగదారులకు సత్వర న్యాయం అవసరం



రాము కిష్టయ్య సంగన భట్ల

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగిఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు, అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటుచేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగ దారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణకోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు





నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్నిరూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరువేరు స్థాయిలలో వినియోగ దారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తుల పై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠవయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి. •

# గుంటూరు వార్త



## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించాలి



**బాపట్ల,డిసెంబర్23,ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. స్దానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పై వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన రిఓపెన్ అర్జీలకు పరిష్కారం చూతుతున్నారు కాని ఫీడ్ బ్యాక్ బాగాలేదన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రభుత్వం జిల్లా వారిగా ర్యాంకింగ్ ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను పరిష్కరించటంలో అలసత్వం వహిస్తే చరనయలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను పూర్తి స్థాయిలో విశ్లేషించుకుని పరిశీలించాలన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ హౌస్‌హోల్డ్ సర్వేను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని అదికారులనుఆదేశించారు.సర్వే పూర్తి చేయని అధికారులపై చరనయలు తీసుకుంటామన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాదర్‌గౌడ్,బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికార పి.గ్లోరియా,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి,డ్వామా పిడి ఏ.విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అ ధికారి ఉమా,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు,జిల్లా సాంఘీకసంక్షేమశాఖ అధికారి రాజ్‌దిబోరా,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన వారోత్సవాలు




**మంగళగిరి,డిసెంబర్ 23,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా పోలీసులు నిర్వహించిన "సైబర్ నేరాల పై అవగాహన వారోత్స వాలు " కార్యక్రమంలో భాగంగా "సైబర్ వలర్ - షార్ట్ వీడియో కాంటెస్టు" పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో మంగళగిరి రూరల్ పోలీస్టేషన్ పరిధిలో ఉన్న నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు అమూల్య,లిల్లీ ప్రసన్న టీమ్ పాల్గొని,ప్రథమ బహుమతిగా రూ.25వేలు,ప్రశంసాపత్రాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.కార్యక్రమంలో మంగళగిరి రూరల్ పోలీస్టేషన్ సిఐ శ్రీనివాసరావు,ఎస్సై వెంకట్,నిర్మల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి,డాక్టర్ యు.స్పందన,విద్యార్థులు పాల్గొన్నారు.నిర ్మల ఫార్మసీ కళాశాల డాక్టర్ యు.శౌరీలు,(సిఎస్ఏ ప్రొవిన్షియల్ సుపీరియర్,గుంటూరు ప్రావిన్స్),సెక్రటరీ,కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జి.నిర్మల జ్యోతి అభినందనలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




**మంగళగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని బైపాస్‌రోడ్డులోగల కార్యాలయం లో సోమవారం ధనలక్ష్మీ గోల్డ్ క్లస్టర్ గుంటూరు జిల్లాస్వర్ణకార సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో స్వర్ణకారులకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఫౌండేషన్ ఆప్ ఎమ్మెస్ఎంఇ క్లస్టర్ మేనేజర్ రాజ్‌కుమార్,విశ్వకర్మ స్వర్ణకార సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్,స్వర్ణకా సంఘం డైరెక్టర్ రామారావు హాజరయ్యారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ పట్లస్వర్ణకారుల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆన్‌లైన మోసాలు,సోషల్ మీడియా,ఫేక్ ఫోన్ కాల్స్,వాట్సాప్ లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.రోజువారి వాడేమొబైల్,లాప్‌టాప్ ద్వారా మన డేటాను హ్యాక్‌చేసి పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి ఫౌండేషన్ గూగుల్ సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వమించినట్లు స్వర్ణకార సంక్షేమం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తెలిపారు.కార్యక్రమంలో స్వర్ణకారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి



**పొన్నూరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పదోతరగతి విద్యార్థులు ప్రభుత్వం అందజేసిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. నిడుబ్రోలు కొండముది రోడ్డులోని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా, ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించడంతోపాటు నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వం నిర్ధేశించిన వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. తక్కువ సామర్థ్యం కలిగిన విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలో మండలాన్ని నూరుశాతం ఉతీ ్ణత సాధించేవిధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులందరూ ప్రత్యేకశ్రద్ధ కనబరిస్తే నూరుశాతం పెద్ద కష్టమేమీ కాదన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.సరస్వతి ,ఎస్.శ్రీహరి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు ఖండన

**నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఎం, బిసి సంక్షేమ సంఘం, దళిత సంఘాలు ఖండించాయి. ఈమేరకు ఆయా సంఘాల నాయకులు సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు. తక్షణమే అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేశ్వరరాజు, కామినేని రామారావు, సరికొండ తిమ్మరాజు, ముక్కడాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సిఐ వై వి ఎల్ నాయుడు రైతులను గౌరవిస్తూ పలువురు రైతన్నలను ఘనంగా సన్మానించారు....

**నందిగామ డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అనంతరం సి ఐ వైవియల్ నాయుడు మాట్లాడుతూ ముందుగా శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ ఫార్మర్స్‌డే వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులలో వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి ని భవిష్యత్తులో ఏమవుతావని అడిగితే డాక్టర్ ఇంజనీర్, కలెక్టరు అంటారే కాని వ్యవసాయం చేస్తానని ఏవరు అనరు. ఈ భావన మారాలి వ్యవసాయంలో కూడా విప్లవాత్మక మార్పులు వచ్చాయని లాభాల పంటలు పండించి ఒక డాక్టర్, ఇంజనీర్ కంటే ఎక్కువ సంపాదించవ్చని అన్నారు. అలాగే స్కూల్ యాజమాన్యం కూడా విద్యార్థులలో ఒక ఆలోచన కలిగే విధంగా ఇలాంటి ప్రోగ్రామ్ చేయటం ఎంతైనా అభినందించదగినది అని అన్నారు.

## మహర్దశకై మౌలిక వసతుల కల్పనకు డిపిఆర్ సిద్ధం చేయాలి

ఏప్రిల్ 1, 2025 నుండి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో సిఎఫ్ఎంఎస్ సంబంధం లేకుండా పురపాలన, నగరపాలక సంస్థల నిధులు వాటి అభివృద్ధి పనులకే ఖర్చు చేసుకునేందుకు రూట్ క్లియర్

సమగ్ర ఆర్థిక ప్రణాళిక లేకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వలన అస్తవ్యస్థంగా మున్సిపాలిటీలు

20 రోజుల్లో 123 మున్సిపాలిటీలు, 16 కార్పోరేషన్లలో మహర్దశకై మౌలిక వసతుల కల్పనకు డిపిఆర్ సిద్ధం చేయాలి

త్వరలో మున్సిపాలిటీల నుండి సింగిల్ విండో ద్వారా అన్ని రకాల భవన నిర్మాణ అనుమతులు

ప్రజలకు ఇబ్బంది లేకుండా పన్ను బకాయిలు వసూళ్ళకు కమిషనర్లు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి

పురపాలకశాఖామంత్రి పి.నారాయణ



**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** జనవరి నుండి అమరావతి నిర్మాణపనులు ప్రారంభమవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-19 కాలంలో మున్సిపల్‌శాఖ పనితీరు అద్భుతంగా ఉందని, తదుపరి ప్రభుత్వం సమగ్ర ఆర్థిక విధానం లేకుండా వ్యవహరించడం వలన ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందని మంత్రి నారాయణ అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్శిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో పురపాలకశాఖ కార్యదర్శి కె.కన్నబాబు నేతృత్వంలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల, ఇంనీర్ల రాష్ట్ర వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక పోవడం వలన అభివృద్ధి పనుల్లో జాప్యం ఏర్పడుతుందన్నారు. సిఎఫ్ఎంఎస్‌కి గత ప్రభుత్వం ప్రజల సొమ్ము షుమారు రూ.3200 కోట్లు తరలించారన్నారు. సదరు సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి సిఎఫ్ఎంఎస్‌తో సంబంధం లేకుండా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు తమ విధులను తామే సమర్థవంతంగా అభివృద్ధి పనులకు ఖర్చు చేసుకునేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి ఇచ్చారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర వర్క్‌షాప్‌లో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు రానున్న మూడు ఏళ్ళల్లో ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైన్లు, సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షం నీటి నిర్వహణపై డిపిఆర్‌ను 20 రోజుల్లో అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంకు రూ.62 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో తొలి విడతగా వచ్చే నెల నుండి సుమారు రూ.47 వేల కోట్లతో అమరావతి నిర్మాణ పనులను చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలోని 28 లక్షల మంది స్వయం సహాయక సభ్యుల ఆదాయాలను రానున్న కాలంలో రెట్టింపు చేయడానికి ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని, అందుకోసమే గతంలో ఎన్నడూ లేని విధంగా మెప్మా విభాగానికి ఐఎఎస్ అధికారికి బాధ్యతలు కేటాయించారని మంత్రి నారాయణ తెలియజేశారు. ఇళ్ళ నిర్మాణ విధానంలో దేశంలో రోల్ మోడల్‌గా నిలిచిన టిడ్కో గృహాలలో నివసించే వారిలో 10 శాతం మందికి సదరు ప్రాంతంలోనే జీవన్ బృతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుమారు 15 రాష్ట్రాల్లో అమలులో ఉన్న నిబనంధనలను అధ్యయనం చేసి నివేదిక ఇచ్చారని, నివేదిక మేరకు అధికారులు, బిల్లర్స్ అసోసియేషన్లతో పలు దఫాలు చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో జనవరి నుండి సింగిల్ విండో ద్వారా 15 రోజులో ్లనే భవన అనుమతులు జారీ జరుగుతుందన్నారు. అలాగు 2014-19 కాలంలో 13 జిల్లాల్లో వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపితే రెండు ప్రాంతాల్లోనే ఏర్పాటు చేశామని, తదుపరి ప్రభుత్వం ప్లాంట్ల ఏర్పాటుపై నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎక్కడా మరో ప్లాంట్ నిర్మాణం జరగలేదన్నారు. ప్రస్తుతం కాకినాడ, రాజమండ్రి, నెల్లూరు - గూడూరు, రాయలసీమ జిల్లాల మధ్యలో ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారని, వీటి వలన రాష్ట్రంలో ఇప్పటికే ప్లాంట్‌లు ఉన్న విశాఖపట్నం, గుంటూరుతో కలిసి సుమారు 75 శాతం వ్యర్థాల నిర్వహణకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌లో మెప్మా ఎం.డి. సిడిఎంఏ (ఇన్‌ఛార్జి) ఎన్.తేజ్‌భరత్, విశాఖపట్నం కమిషనర్ సంపత్‌కుమార్, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, కాకినాడ కమిషనర్ భావన తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

**వినుకొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి కె. అంజిరెడ్డి తెలిపారు. సోమవారం నరగాయపాలెం గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను ఆయన పరిశీలించారు. తుఫాన్, అధిక వర్షాల సమయంలో వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ఆధారంగా రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ ్ళ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 63 ఫిర్యాదులు

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారవేదికకు సోమవారం 63 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. నరసరావుపేటకు చెందిన శివప్రసాద్ జాబ్ కోసం చెల్లించిన మొత్తానికి సంబంధించి మోసం జరిగిందని, కంపెనీపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. సత్తెనపల్లికి చెందిన వెంకటలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త తనను పట్టించుకోవడం లేదని తెలిపారు. బొల్లాపల్లికి చెందిన బుక్కానాయక్ తన పొలానికి పోకుండా వేరొకరు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి తన ఫిర్యాదులో ఉద్యోగానికి సంబంధించి తన వద్ద రవిబాబు రూ.8.50 లక్షలు తీసుకొని మోసం చేశారన్నారు. ఆయా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలు ఇచ్చారు.



## శ్రీనివాస రామానుజంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### పూర్వ విద్యార్థి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి

**కొల్లిపర,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పూర్వ విద్యార్థి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేం ద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస రామానుజం చిత్రపటానికి ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరూ సాధించలేని అనేక గణిత సమస్యలను పరిష్కరిం చినట్లు తెలియజేసారు.అనంతరం విద్యార్థులకు గణిత శాస్త్రంలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు,రిటైర్డు ఎంఈవో ఆరిమండ బసవ కుటుంబరెడ్డి ,రిటైర్డు ప్రధానోపా ధ్యాయడు ఈదా సాంబిరెడ్డి,ఉపాధ్యాయుడు ఎన్‌డీవిఆర్ పణి,భూపతి నాయుడు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తహాశీల్దార్

**కొల్లిపర,డిసెంబరు 23 ప్రభాతవార్త:** నిత్యవసర సరుకులు పంపిణీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ హెచ్చరించారు,సోమవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో ఎండీయూ వాహనదారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి నిత్యవపర సరుకులు పంపిణీపై తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు పంపిణీ చేయలేదని ప్రజల నుండి పిర్యాదులు రాకుండా చూచుకోవాలన్నారు. అదేవిధంగా రేషన్ డీలర్లు తగిన సమయంలో డీడీలు అందజేయాలన్నారు. సమావేశంలో సీఎస్‌డీటి శ్రీనివాసమూర్తి,డిప్యూటి తహశీల్ధార్ ఉప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**వినుకొండ,డిసెంబర్23,ప్రభాతవార్త:** మండలంలోని జాలలపాలెం గ్రామంలోని ఆర్‌సిఎం చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ యర్రం అంజిరెడ్డి, గ్రామానికి చెందిన ఉపదేశి కీర్తిపాటి ఇన్నయ్యలు పాల్గొని క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వంకాయలపాటి రామకృష్ణ, వంకాయలపాటి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, పండగ నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం. సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను, కీర్తిపాటి వెంకటేశ్వర్లు, పిడతల చిన్న వెంకటేశ్వర్లు, గనుపుబాబు, కొమ్మతోటి అంకారావు, పిడతల ఇన్నయ్య, గనుపు విజయరాజు,పిడతల రాజా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం, కొండముది గ్రామ కాపురస్తుడు బోయిన శివశంకరరావు, తండ్రి సూర్యనారాయణ గారికి చెందిన గ్రామ డి.నెం.358/2ఎ, 2ఎలో ఎ.0.05సెంట్లు రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం.1427/1986 మరియు మా తాతగారైన నరాలశెట్టి వెంకయ్య గారి కుమారుడు వెంకటేశ్వరరావు గారికి చెందిన సర్వే నెం. 358/2ఎ, 2ఎలో ఎ.0.05సెంట్లు స్థలము రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం. 1426/1986 దస్తావేజులు జిరాక్సు తీసుకొని వస్తుండగా కొండముదిలో పోయినది. దొరికిన వారు సెల్: 9133415105కు తెలియజేయగలరు.

## పారిశుద్ధ్య కార్మికులకు, క్లాప్‌మిత్రలకు దుస్తులు పంపిణీ




**అమృతలూరు, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత కొన్న సంవత్సరాలుగా ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడే విధంగా పనిచేస్తున్నారని గ్రామ సర్పంచ్ దేవరకొండ రాము కొనియాడారు. సోమవారం పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు, క్లాప్ మిత్రలకు సర్పంచ్ రాము, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా వారికి అలావెన్సులు దుస్తులు, కొబ్బరి నూనె, సబ్బులు, గ్లౌజులు, మాస్కులు, కండువాలు, చెప్పులు అందచేశారు. అనంతరం సర్పంచ్ రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్మికులను, క్లాప్ మిత్రలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పారిశుద్ధ్య కార్మికులకు, క్లాప్ మిత్రలకు అందించే అలావెన్సులను అందించామని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న మల్లెల బాబూరావుకు ఇంటి వద్దకు వెళ్లి అలావెన్సులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్.బాలకృష్ణమూర్తి, వార్డు సభ్యులు సుంకర మనోహర్, ఆలూరి స్నేహలత, జెఎ ఏ.శ్రీనివాసరావు, బిల్‌కలెక్టర్ రిజ్వాన్‌బాబు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి రోడ్లకు ముమ్మరంగా ప్యాచ్ వర్క్ పనులు



**అమృతలూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** అమృతలూరు మండల పరిధిలోని ఆర్అండ్‌బి రోడ్లలకు అధికారులు ముమ్మరంగా ప్యాచ్ వర్క్ పనులను చేస్తున్నారు. మండల హెడ్‌క్వార్టర్ అమృతలూరు నుండి పాంచాళవరం మీదుగా గుడవల్లి వెళ్లె ఆర్అండ్‌బి రోడ్డు ప్యాచ్ వర్ క్ పనులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రభుత్వం నుండి రూ.18లక్షల నిధులను మంజూరు చేయించారు. దీంతో పాంచాళవరం ఆర్అండ్‌బి రోడ్లు ప్యాచ్‌వర్క్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్




**అమృతలూరు, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** అమృతలూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేది క్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తింగా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, ఎపిఎం ఎస్‌పి.రాంబాబు, పాస్టర్ డార్విన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల గ్రీవెన్స్‌కు 4 అర్జీలు



**తెనాలి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించిన గ్రీవెన్స్‌కు 4 అర్జీలు వచ్చినట్లు ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ పేర్కొన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ట్రైనీ కలెక్టర్ ఇంచార్జ్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ఎస్‌పి జగన్నాథ్ మాట్లాడుతూ మొత్తం నాలుగు అర్జీలు వచ్చాయని, వీటిలో రెవెన్యూ, సర్వే విభాగాలకు రెండు, పోలీస్‌శాఖకు ఒక అర్జీ వచ్చినట్లు తెలిపారు. సమస్యలను నిర్ధేశించిన సమయంలో పరిష్కరిస్తామన్నారు. ఈ గ్రీవెన్స్‌లో మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రేమ్‌సాగర్, ఎంపీడీవో కార్యాలయ కార్యదర్శి శ్రీనివాసరావు, వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## రైతులకు సేఫ్టీ కిట్లు అందజేత....

నందిగామ డిసెంబర్ 23 ప్రభాతవార్త: నందిగామ మండలం మాగల్లు గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ చైర్మన్ బివి సతీష్ రైతులకు పురుగుమందు కొట్టేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపుతూ పురుగు మందు కొట్టే సమయంలో రైతులకు ప్రమాదాలు జరగకుండా కళ్లజోళ్ళు బ్లౌజులు మాస్కులు సేఫ్టీ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ నారాయణరెడ్డి, టెరిటరీ మేనేజర్ ప్రకాష్ కుమార్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గోశాల నూతన నిర్మాణానికి 50000 వితరణ...

నందిగామ డిసెంబర్ 23 ప్రభాతవార్త: మాగల్లు గ్రామంలోని ఏ ఎస్ ఎన్ సి సేవా ట్రస్ట్ ఎక్స్ అఫీషియో సభ్యులు కల్పన నందిరాజు ద్వారా గోశాల పునర్నిర్మాణానికి హైదరాబాద్ త్రయి సంస్థ ప్రతినిధులు కే ఎస్ కే మూర్తి సత్యనారాయణ, నాగవర్ధని లు 50 వేల రూపాయల చెక్కును ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు, ట్రెజరర్ రాజా హనుమంతురావులు వారి కార్యాలయం గోశాల నిర్వాహకులు అంగర రాంబాబు గారికి అందజేశారు.

## వరలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన కంచేటి సాయిబాబు



**పెదకూరపాడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపాడు గ్రామంలో టిడిపి నాయకులు దాములూరి గోపి అమ్మ దాములూరి వరలక్ష్మి ఇటీవల కాశీ వెళ్ళి దర్శనం చేసుకొని తిరిగి వస్తూ మార్గమధ్యలో గుండెపోటుతో అకాల మృతిచెందారు. సోమవారం స్వగ్రామం అయిన బలుసుపాడులో పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జానీ కిషోర్, నాని, రాము, ఎంఎస్ఆర్ తిరుపతిరావు, పెద్దబ్బాయి, స్థానిక మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాఠశాల మౌలిక వస్తువుల కల్పనకు దాతలు సహకరించటం అభినందనీయం

**పెదకూరపాడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎంఎల్‌టి ఫౌండేషన్ రూ.10 వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను సోమవారం పాఠశాలకు అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఉంటుందని ఫౌండేషన్ వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కు చెందిన మల్లవరపు ఆరోగ్యయ్య, కె.జయరాజ్, హెచ్.ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎం.సి.ఛైర్మన్ జి.పున్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు దాతలు సహకరించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్రమంత్రి అమిత్‌షా పై చర్యలు తీసుకోవాలంటూ వినతి



**పెదకూరపాడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని ఆయనను మంత్రి పదవి నుండి తొలగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి ఛైర్మన్ గార్లపాటి దాసు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోట సుబ్బలు కోరారు. ఈమేరకు వారు సోమవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని,భారతరత్న పి.వి నరసింహారావు వర్ధంతి



**వినుకొండ,డిసెంబర్23,ప్రభాతవార్త:** నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భవన్ భవనం నందు పి.వి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు పి.వి సురేష్‌బాబు, గాలి శ్రీనివాసరావు, మంత్రిరాజు సత్యనారాయణ, పట్టణ పురోహితులు యడవల్లి శ్రీనివాసశర్మ, అన్నా ప్రగడ వెంకటేశ్వరరావు, భాగవతుల రవికుమార్, శర్మ మాస్టారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.వి నరసింహారావు దేశ ప్రధానిగా అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

## మహాలక్ష్మీ దేశభక్తి నేటి విద్యార్థినులకు స్ఫూర్తి




**తెనాలి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల సహకారం, అన్నిటికీ మించి కృషి పట్టుదల ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలన్న శ్రమ, మహాలక్ష్మిని, దేశ భద్రతను నిలువెల్లా నింపుకున్న బోర్డర్ సెక్యూరిటీ జవాన్‌గా తీర్చిదిద్దాయని మండల విద్యాశాఖ ద్వితీయాధికారి జయంత్‌బాబు అన్నారు. స్థానిక ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎం ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూలు ప్రధానోపాధ్యాయుని సునీత అధ్యక్షతన స్కూల్ పూర్వ విద్యార్థిని, పశ్చిమ బెంగాల్లో బోర్డర్ సెక్యూరిటీ జవాన్‌గా సేవలు అందిస్తున్న ఎద్దు మహాలక్ష్మి అభినందన సభ కార్యక్రమాన్ని స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ ద్వితీయ అధికారి జయంత్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహాలక్ష్మి బోర్డర్ సెక్యూరిటీ జవాన్‌గా సేవలందించేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. పాఠశాల స్థాయిలో మహాలక్ష్మి ఉన్నతికి తోడ్పడిన ఉపాధ్యాయులను ఎన్‌సిసి అధికారులను ఎమ్ఈవో అభినందించారు. నేటి విద్యార్థులు మహాలక్ష్మిని స్ఫూర్తిగా తీసుకొని ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం మహాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. సత్కార గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినిగా నాడు తనకు సహకరించిన ఉపాధ్యాయులను ఎన్‌సిసి అధికారులను గుర్తు చేసుకున్నారు. వారిచ్చిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని చెబుతూ కళాశాల స్థాయిలో ప్రోత్సహించిన అధికారులు భాస్కర్, బాలయ్య తన వెన్నంటి ఉండి తోడ్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు అనసూయదేవి, బి.వెంకట్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## కళాశాలలో రక్తదాన శిబిరం

తిరువూరు, డిశంబరు 23, ప్రభాతవార్త : తిరువూరు శ్రీవాహినీ కళాశాలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి



ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎందరో అత్యవసర పరిస్థితుల్లో సమయానికి రక్తం అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఈ రక్తదాన శిబిరం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొందరినైనా సమయానికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడవచ్చని కళాశాల యాజమాన్యం అన్నారు. ఈ శిబిరంలో శ్రీవాహిని కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కోశాధికారి ముత్యాల కిషోర్‌బాబు ప్రారంభించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు అభినందన పత్రం అందించారు. ఒకరి ప్రాణాన్ని కాపాడే ఈ మంచి సదవకాశంలో అందరూ భాగస్వాములు కావలసినదిగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కాళీ కృష్ణ విద్యార్థులను ప్రోత్సహించారు.

## డివిజన్ గ్రీవెన్స్‌కు 11 అర్జీలు



**తెనాలి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించిన గ్రీవెన్స్‌కు 11 అర్జీలు వచ్చాయని, స్వీకరించిన అర్జీలను ఆయా విభాగాలకు పంపించి, నిర్ధేశించిన గడువులోగా సమస్యలను పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ సంజనా సింహ పేర్కొన్నారు. సోమవారం తెనాలి డివిజన్ రెవెన్యూ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 11అర్జీలు వచ్చాయని, వీటిలో రెవెన్యూ విభాగానికి 5అర్జీలు, పంచాయితీ విభాగానికి 2, మున్సిపల్ విభాగానికి 1, పోలీస్ విభాగానికి 1సర్వే కొరకు ఒక అర్జీ వచ్చినట్లు సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ స్థాయి వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి పునాధులు పివి నరసింహారావు సంస్కరణలు



**తెనాలి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పివి నరసింహారావు నాడు తీసుకువచ్చిన సంస్కరణల పునాధులే నేడు దేశాభివృద్ధికి తోడ్పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు, మాజీ ప్రధాని పివి నరసింహారావుకు నివాళి అర్పించారు. తొలి తెలుగు ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలందించిన పివి నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం బోస్ రోడ్డులోని సాయిబాబా గుడి సెంటర్‌లో మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ పివి నరసింహారావును వరించిన పదవులకు వన్నె తెచ్చిన నాయకుడిని నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దారా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బండికళ్ళ బుల్లయ్య, పార్టీలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ యార్డుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలి....

నందిగామ డిసెంబర్ 23 ప్రభాతవార్త: మార్కెట్ యార్డును ప్రేమించిన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కాపీలను నందిగామ గాంధీ సెంటర్ నందు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోకి స్వేచ్ఛగా కార్పొరేట్లు జొరబడటానికి మార్కెట్ను హస్తగతం చేసుకోవడానికి వీలుగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టాలలో విధానాలలో నిబంధనలను సమూలంగా మార్పులకు తెరదేసింది అన్నారు. దీనివలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణ ప్రైవేటు మార్కెటింగ్ యార్డుల అనుమతిని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుమ్మడిలో ఏడుకొండలు కర్రీ వెంకటేశ్వరరావు సిఐటియు నాయకులు కే గోపాల్ లాజరు ఎస్ఎఫ్ ఐ నాయకులు గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను కేంద్ర హోంమంత్రి పదవి నుంచి తొలగించాలి....

కంచికచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త: భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 17వ తేదీన రాజ్యసభలో అభ్యతంకరమైన వ్యాఖ్యలు చేసినందున కేంద్రహోంమంత్రి అమిత్ షాభారత దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రివర్గం నుండి ఆయనను తక్షణమే తొలగించాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొలగించాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్ర కిరణ్ నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మందా వజ్రయ్య ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణంలోని చెవిటికల్లు సెంటర్ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, గొంది సురేష్, కొటారు రవిబాబు, తోట గోపాలరావు, సూదుల పూర్ణచంద్రరావు పెసరమల్లి శ్యామ్, నారిశెట్టి శ్రీనివాసరావు కనకపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ భక్తులకు సౌకర్యాలు పెంచండి : మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 23,ప్రభాతవార్త భవానీ దీక్షలో విరమణ సందర్భంగా భక్తులకు సౌకర్యాలను పెంచాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం భవానీ దీక్షా విరమణ విధుల్లో వున్న వారితో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని భవానీ భక్తుల రద్దీ పెరగడం వలన సౌకర్యాలను ఇంకొంచెం పెంచాలని, ఎప్పటికప్పుడు స్టాక్‌లో వాటర్‌బాటిళ్ళు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అంతేకాక స్నానాలకు ప్రకృతి కార్యకలాపాలకు ఉదయం పూట మరింత నీటి సరఫరాని అందచేసి భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని,పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని, శానిటరీ సూపర్‌వైజర్లు,ఇనస్పెక్టర్లు ఎప్పటికప్పుడు వర్కర్లతో పారిశుద్ధ్య నిర్వహణ చేసుకుంటూ ఉండాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 80 ఫిర్యాదుల స్వీకరణ



విజయవాడ క్రైం,డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి, ప్రజల నుండి 80 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో నగదు లావాదేవీలకు సంబంధించి 33,భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-06,మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-01,భూవివాదాలకు సంబంధించి-20,వివిధ మోసాలకు సంబంధించి-03,చోరీలకు సంబంధించి-02,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలకు,సంఘటనలకు సంబంధించి-15 మొత్తం 80 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించడంలో సహకారాన్ని అందించారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు సహాయం



**కర్లపాలెం, డిసెంబర్23, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో లంక కాలవ కట్టపై నివసిస్తున్న ఒక నిరుపేద వృద్ధ మహిళకు 10కేజిల బియ్యం, ఒక రగ్గు ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ఒక నిరుపేద కుటుంబానికి ఫౌండేషన్ ద్వారా పేదలకు తన వంతు సాయంగా సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పెనుమెత్స మల్లిఖార్జునరాజు, చాపల సుబ్రమణ్యం, డాక్టర్ హనుమంతరావు నాయుడు, వీరాంజనేయులు, డి నరేష్, నక్క రమేష్ పాల్గొన్నారు.

## పేరలి పంచాయితీ కార్యదర్శిగా శ్రీనివాసరావు



**కర్లపాలెం, డిసెంబర్23, ప్రభాతవార్త :** కర్లపాలెం మండలం పేరలి గ్రామ కార్యదర్శిగా డి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపిడివో శ్రీనివాసరఆవు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయనకు సిబ్బందిని పరిచయం చేశారు.

## విద్యుత్ చార్జీలు పెంచబోమని మోసం చేసిన చంద్రబాబు



**బాపట్ల, డిసెంబర్23, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు నేడు విద్యుత్ బిల్లులు రూపంలో ప్రజల రక్తం పీల్చేస్తున్నాడని వైసిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్తలతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఈ నెల విద్యుత్ బిల్లులు పెంపుదలకు నిరసనగా ఈ నెల 27వ తేదిన నియోజకవర్గ కేంద్రాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబందించిన పోరుబాట గోడ ప్రతులను అవిష్కరించారు. తప్పుడు హామీలతో విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన బాబు ప్రజలను మోసం చేశారన్నారు. సంపద సృష్టిస్తానని హామీలు ప్రకటించిన బాబు పన్నుల రూపంలో ప్రజల నెత్తిన విద్యుత్ విద్యుత్ బారాన్ని మోపి ప్రజలను ఆర్థికంగా కుంగదీస్తున్నారన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ నిరుపేద వర్గాలకు చెందిన ప్రజలపై వేలకి వేల రూపాయలు విద్యుత్ బిల్లుల రూపంలో భారం మోపుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు వైసిపి పోరాటం చేస్తుందన్నారు. ప్రతి వైసిపి నాయకులు విద్యుత్ అదనపు భారాన్ని వెంటనే తగ్గించాలని కోరుతూ పేదల పక్షాన వినతి పత్రాలను అదికారులకు అందజేయాలన్నరు. ఈ కార్యక్రమంలో వైసిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయ కర్త ఈపూరి గణేష్, పర్చూరు సమన్వయకర్త యడంబాలాజి, వేమూరు సమన్వయ కర్త వరికూటి ఆశోక్, బాపట్ల ఎంపిపి హరిబాబు, పట్టణ అధ్యక్షులు కాగిత సుదీర్‌బాబు, గవిని కృష్ణమూర్తి, వడ్డిముక్కల దేవిడ్, కొక్కిలగడ్డ చెంచయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులు యల్లావుల సోహిత్, జోగిరాజా, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య, గొర్రెముచ్చు పుష్పరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**చిలకలూరిపేటరూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:** విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని అందులో బాగంగా మొక్కలు నాటేందుకు ఆసక్తి చూపించాలని రోటరీక్లబ్ చిలకలూరిపేట అధ్యక్షుడు అళ్ల వేమనరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీడ్‌బాల్ తయారుచేసే విధానం అవగాహన కల్పించే కార్య క్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ సీడ్‌బాల్ ఏ విధంగా తయారుచేయాలో విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి, తమ కుటుంబసభ్యులు, వారి స్నేహితుల పేరిట ఒక్కోక్క మొక్క నాటాలని సూచించారు. ప్రతి విద్యార్థి షుమారు 500 సీడ్‌బాల్స్ తయారుచేసి వాటిని నీడలో ఆరబెట్టి పాఠశాలలో భద్రపరిచి వర్షాకాలంలో కొండ ప్రదేశాలలో కానీ, బంజరు భూములలో కాని వీటిని చల్లినచో అవి వృక్షాలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, రోటరీక్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చిలకలూరిపేట, డిసెంబర్23, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో వెంకటేశ్వర రస్వామి గుడివద్ద అభివృద్ధి పనులలో భాగంగా ప్రైపెలైన్ నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ పాల్గొని శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి ఆదేశాలతో అభివృద్ధి పనులలో భాగంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రహీం, ఎఈ అన్వార్, నల్లమోతు సాంబశివరావు, వార్డు టిడిపి అధ్యక్షులు షేక్ కాలేషా, అందెల సుమంత్, మారుబోయిన శ్రీనివాసరావు, మానెపల్లి సుధాకర్, సింహం సాయి, కొండెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎండుగుంపాలెం గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు

**నాదెండ్ల, డిసెంబర్23, ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామంలో నేడు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎవి రమణ తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ఎండుగుంపాలెం గ్రామ సచివాలయంలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సదస్సులో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో ఈనెల5వ తేదీనుండి 31 వతేది వరకు సదస్సులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ సంబంధిత అంశములైన మ్యుటేషన్, ఎల్ఈపిన గ్రామ కంఠాలు, భూఆక్రమణలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, మరియు సెక్షన్ 22ఎ తారుమారు వంటి అంశములపై విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇన్స్పెక్టర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా ఉంటారని తహసిల్దార్ పేర్కొన్నారు.

## ఈనెల 29వ తేదీన క్రైస్తవ పాటల పోటీలు

**చిలకలూరిపేట, డిసెంబర్23, ప్రభాతవార్త:** పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ భవనంలో ఈనెల 29వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవ పాటలపోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అందెల శౌరి, దార్ల రాజేష్‌లు సోమవారం తెలిపారు. మొదటి బహుమతి రూ 3వేలు నగదు, జ్ఞాపిక, రెండవ బహుమతి రూ2వేలు నగదు, జ్ఞాపిక, ఇతర బహుమతులు ఉంటాయని వారు తెలిపారు. రిజిస్టేషన్ చేయించుకొనవలసిన 9951197170, 8886169942, 9154031013 సెల్ నెంబర్లను సంప్రదించవలసినదిగా వారు కోరారు.

## నంబూరులో జరగబోయే ఇస్తమాకి కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నంబూరులో 12,13 తేదీలలో జరగబోయే ఇస్తమా ఏర్పాట్లు పై ఇస్తమా ప్రాంగణంలో అధికారులతో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోయే ఇస్తమాకి ఎక్కడ అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇస్తమా ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, ఇస్తమాకి సుమారు లక్ష మంది ముస్లింలు హాజరుకానున్నారని వారికి ఎక్కడ అంతరాయం లేకుండా చూసే బాధ్యత మా కూటమి ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అలాగే 12,13 నంబూరులో జరగబోయే ఇస్తమాకి ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ఆర్డీవో, డిఎస్పీ, ఇతర అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం ఈఓ యం శ్రీనివాసరావును సత్కరించిన అర్బన్ సిఐ పి రమేష్‌బాబు



**చిలకలూరిపేట, డిసెంబర్23, ప్రభాతవార్త:** శ్రీశైలం దేవస్థానం ఈఓ యం శ్రీనివాసరావు చిలకలూరిపేట ప్రాంతానికి రాగా సోమవారం అర్బన్ సిఐ పి రమేష్‌బాబు ఆయనను మర్యా దపూ ర్వకంగా కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి




**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్23, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం సంత్‌సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు సోమవారం ఈమేరకు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల వేదిక కార్యక్రమంలో బాగంగా డిప్యూటి తహసిల్దార్ ఎ సిహెచ్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై 2025 జనవరి 2వతేదిన జరిగే క్యాబినేట్ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకొని ప్రకటించాలని వారు కోరారు. సుగాలీల అత్యంత ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని ఆంధ్రప్రదేశ్, హర్యానా, గుజరాత్ తెలంగాణా రాష్ట్రాలలో ఘనంగా నిర్ణయిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనునాయక్, చిన్నానాయక్, బి రాంబాబు, యం వెంకటేష్ నాయక్, జి కృష్ణానాయక్, బి సోమ్లానాయక్, ప్రత్తిపాటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## యడల్‌యువర్ కార్యక్రమానికి 42 ఫిర్యాదులు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్‌యువర్ కమిషనర్ పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్, కౌన్సిల్‌హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్‌యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 18 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతలూ పిజిఆర్ఎస్ ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కారం చేయడానికి సచివాలయ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్ట్రర్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు మొత్తం 42 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళికా విభాగం -11, ఇంజనీరింగ్ విభాగం - 10, రెవిన్యూ విభాగం - 7, ప్రజారోగ్య విభాగం - 12, పరిపాలన - 1, ఉపా సెల్ విభాగంకి -1 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ, బాష తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి



**గుంటూరు విద్య, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ రంగంలో 40వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తుండగా అలాగే అన్నిప్రభుత్వశాఖల్లో రెండులక్షల పదివేల మందితో కలసి మొత్తం 2లక్షల 50వేల మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికి గత వైసీపి ప్రభుత్వం అరకొరగా జీతాల పెంచి సంక్షేమ పథకాలు మొత్తం తీసివేయడం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు వారి మేనిఫెస్టోలో ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 3నెలలు దాటినప్పటికీ ఇప్పటివరకు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పినా ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఆ పథకాన్ని వర్తింపచేయడం లేదని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ - టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు అన్నారు. ఈ విషయమై గాంధీ పార్కు పార్కింగ్ ఆవరణలో విలేకరుల సమావేశంలో మధుబాబు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం కంటే ముందున్న ప్రభుత్వాలు ఏవి కూడా ఈ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు తీసివేయలేదని దురదృష్టవశాత్తు గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు కావడం లేదని ఔట్‌సోర్సింగ్ కార్మికుల రేషన్‌కార్డులో వారి తల్లిదండ్రులుంటే వారికి కూడా పెన్షన్ సదుపాయాన్ని ఎత్తివేశారని ఇవన్నీ కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలోచెప్పినట్లుగా ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ఈ సంక్షేమ పథకాలు అమలుచేయాలని మధుబాబు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటిబాబు, ఉపాధ్యక్షుడు గుంటుపల్లి ప్రేమ్‌చంద్, ట్రెజరర్ నాగిపోకు సుమన్, కార్యనిర్వాహక కార్యదర్శి గాలి యేసుబాబు, సంయుక్త కార్యదర్శి వేపూరి రవిశంకర్, కార్మికులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం



**గుంటూరు విద్య, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని ఆయన పుట్టుక ప్రపంచ మానవాళికి ఒక గొప్ప సందేశమని పాస్టర్లు జోసఫ్, సామూ యల్ పేర్కొన్నారు. గోరంట్లలోని ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు మాట్లాడారు. స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసు బాబు మాదిగ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచానికి ఒక గొప్ప వెలుగని పేర్కొన్నారు. యేసుబాబు మాదిగ మాట్లాడుతూ సర్వ మానవాళి పాపంలో అంధకారంలో జీవిస్తున్న వారిని వెలుగులోనికి నడిపించి, పాపపు బంధకాలను విడిపించేందుకు యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని పేర్కొన్నారు. తల్లి మరియ పరిశుద్ధాత్మ ద్వారా ఏసుక్రీస్తుకు జన్మనిచ్చిందని ఆయన పుట్టుక పరిశుద్ధమైందని ఆయన జీవించిన విధానం పరిశుద్ధమైందని తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి భక్తిశ్రద్ధల మధ్య ప్రార్ధనలు నిర్వహించారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు శివమ్మ, ఉపాధ్యక్షురాలు కమలమ్మ, జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్‌మాదిగ, గుంటూరు నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షుడు బల్లారపు శ్యామ్, గుంటూరు వన్‌టౌన్ ఉపాధ్యక్షులు ఆరిముల్లా చెంచు, గుంటూరు టూ టౌన్ అధ్యక్షులు సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భాష్యంలో అట్టహాసంగా జాతీయ గణిత దినోత్సవ సంబరాలు



**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** గణితంలో ప్రావీణ్యం సంపాదించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని భాష్యం పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ కె.స్వప్న పేర్కొన్నారు. స్థానిక సాంబశివపేటలోని భాష్యం పాఠశాల్లో జాతీయ గణిత దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ ఎస్‌డి సలీమ మాట్లాడుతూ భాష్యం డైరెక్టర్ రామకృష్ణ గణిత ఉపాధ్యాయ వృత్తిలో ఎంతగానో రాణించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. తొలుత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను ప్రదర్శించారు. రామానుజన్ కాలిబర్ పరీక్షలు నిర్వహించి, నమూనాలు, పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినవారికి బహుమతులు పంపణీ చేశారు. తొలుత గణిత పితామహుడు శ్రీనివాస రామనుజం చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.వనజ, ఉపాధ్యాయులు టి.శ్రీనివాసరావు, కబ్బయ్య, కిషోర్, బేబి సరోజిని, విమలా రాణి, మహాలక్ష్మీ, అరుంధతి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న రూపాయి విలువ...పతనమవుతున్న తీరు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమవుతున్న తీరు ఆందోళన కలిగిస్తుందని రూపాయి విలువ ఈ స్థాయిలో కావడం గతంలో ఎప్పుడూ లేదని ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కూడా కలకలం రేపిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. ప్రస్తుత ఒకడాలర్ కు బదులుగా రూ.85.08పైసలు చెల్లించాల్సి వస్తుందని ఈ స్థాయిలో రూపాయి విలువ పడిపోవడంతో మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## అంబరాన్నంటిన సెమీక్రిస్మస్ వేడుకలు



**కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు సోమవారం అంబరాన్నంటాయి. ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించ గలమన్నారు. క్రీస్తు పుట్టుక గురించి విద్యార్థులకు వివరించారు. ప్రభు దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు. కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా చిన్నారుల ఆట పాటలు అలరించాయి. ఫాదర్ అనిల్‌కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, రెడ్డిపాలెం విచారణ గురువులు ఫాదర్ జాకబ్‌రెడ్డి, మేళ్లవాగు విచారణ గురువు బాలచందు, సుపీరియర్ సిస్టర్ మరిసిమా, పాఠశాల ప్రిన్సిపల్ బినోమా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ భారత్ విభూషణ్ పురస్కార గ్రహీత భవిరిశెట్టి



**కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ నిర్వహించిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం, పీఎఫ్‌సిసి ఛైర్మన్ పి. రామకృష్ణగౌడ్, మాజీ కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాలచారి, డి.శర్మ, సినీ ఆర్టిస్ట్ మాణిక్, మల్కాజిగిరి కోర్టు జడ్జి డాక్టర్ బి.మధుసూదన్, సభాధ్యక్షులు నేషనల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ వీఆర్ శ్రీనివాసరాజు చేతులమీదుగా భారత్ విభూషణ్ పురస్కార్ అవార్డు అందుకోవడం జరిగింది. 2024లో చేసిన సేవా కార్యక్రమాలు, వాసవీ సేవా కార్యక్రమాలు, వాసవీ సేవ చలివేంద్రం, వాసవీ సేవ అన్నప్రసాదకమిటీ, వాసవీ క్లబ్‌లో చేసిన సేవా కార్యక్రమాలు, జర్నలిస్టుగా పనిచేసే కార్యక్రమాలు, గుర్తించి బెస్ట్ రిపోర్టర్, బెస్ట్ సోషల్ యాక్టివిస్టుగా గుర్తించి తెలంగాణ రాష్ట్ర పెద్దల చేతుల మీదుగా భారత్ విభూషణ్ పురస్కార అవార్డు అన్న ప్రసాద కమిటీ కన్వీనరు భవిరిశెట్టి రామారావు, ధర్మపత్ని సీతామహాలక్ష్మి అందుకోవడం జరిగింది. చాలా సంతోషదాయమని వల్లూరి ఫౌండేషన్ వారు నేను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన ఆర్యవైశ్య నాయకులు భవిరిశెట్టి రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు ఉచిత సోలార్ పథకం




**కారంపూడి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారికి నెలకు 200 యూనిట్ల విద్యుత్తు వాడుకునే వినియోగదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి సోలార్ సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానల్స్ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మాచర్ల విద్యుత్తు ఏఈ ఎన్.సంగయ్య, కారంపూడి అసిస్టెంట్ ఇంజినీరు వీరాంజనేయులు తెలిపారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులు 200 యూనిట్లు వాడుకునే వారికి ఈ పథకం కామధేనులాంటిదన్నారు. ఈ పథకం కోసం ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమపేర్లను వెబ్‌సైట్లో నమోదు చేసుకో వాల న్నారు. ఆ తర్వాత మొత్తం ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. అధికారులు మీ ఇళ్లకు వచ్చి పరిశీలించి ఉచితంగా సోలార్ ప్యానల్స్ బిగించి, విద్యుత్తు వచ్చేలా చేస్తారని చెప్పారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



**మాచర్ల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, దళారులను ఆశ్రయించవద్దన్నారు. పలు గ్రామాల్లో రైతులతో నేరుగా ఆయన సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం ధాన్యం క్వింటాలు రూ.2320తోపాటు గోనె సంచులు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ధాన్యం పండించిన రైతులు తమ ఆధార్ నంబరుతో రైతు సేవా కేంద్రాల వద్ద రిజస్ట్రేషన్ చేయించుకుని శాంపిల్స్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ స్వాధీనం



**మాచర్ల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** పట్టణంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మాచర్ల పట్టణ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. సోమవారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ37టిడి 5666 నంబరు గల లారీని తనిఖీ చేయగా ఎలాంటి బిల్లులు లేకుండా ఇసుకను అమరావతి నుంచి మాచర్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించినట్లు ఎస్సై చెప్పారు. ఇసుక లారీని రెవెన్యూ అధికారులకు అప్పగిం చినట్లు ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

## 27న మాచర్ల ఎస్‌కేబీఆర్‌లో జాబ్‌మేళా



**మాచర్ల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న జాబ్‌మేళా ఏర్పాటు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మేళాకు నాలుగు కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఈ జాబ్‌మేళాకు ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ విద్యార్హతలు కలిగి 18-35 ఏళ్ల వయసు గల వారు తమ బయోడేటా, రిజ్యూమ్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్, సీడాప్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరగనున్నట్లు ఆమె తెలిపారు.

## రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శారదాదేవి 172వ జయంతి వేడుకలు



**మాచర్ల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శారదాదేవి 172వ జయంతి వేడుకలు పట్టణంలోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఆశ్రమంలోని చిన్నారులతో శారదాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ శారదాదేవి చేసిన సేవాకార్యక్రమాలను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. అందరినీ సోదరీ సోదరుల్లాగా భావించి సేవ చేయాలన్నారు. ప్రజలందరూ భారతమాత ముద్దుబిడ్డలేనని, చేసిన తప్పులను క్షమించి వారిని మంచి మార్గంలో, నడిపంచాలని శారదామాత చెప్పిన సూక్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

## క్రైస్తవ పాస్టర్లకు క్రిస్మస్ దుస్తులు పంపిణీ



**రెంటచింతల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ క్రీస్తు దేవాలయాలు, మందిరాల పాస్టర్లకు, సంఘ కాపరులు 100 మందికి స్వీయ ఖర్చులతో క్రిస్మస్ కానుకగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి స్థానిక తెలుగుదేశం నేతల ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతా సుఖశాంతులతో సంతోషంగా గడపాలన్నదే అన్ని పండుల పరమార్థం అన్నారు. సమాజంలో శాంతిని పెంపొందించి, అందరికీ ప్రేమను పంచేందుకు జన్మించిన దైవ కుమారుడు యేసుక్రీస్తు జననం స్పూర్తిదాయమని, మానవాళి క్రీస్తు మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలు పండుగలను సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రతిఒక్కరూ పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో దుస్తులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్ ఐజాక్, వసంతపురం నాగేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్‌రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మామిడి రవి, దానయ్య, జ్ఞానయ్య తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

# గణితానికి దిశానిర్ధేశం చేసింది మనమే

## కెఎల్ గణిత విభాగాధిపతి డాక్టర్ బి.వి.అప్పారావు



**తాడేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోగణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు వర్సిటీలోని గణిత విభాగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గణిత విభాగాధిపతి డాక్టర్ బివి అప్పారావు మాట్లాడుతూ సున్నాను కనిపెట్టి భారతీయులు ప్రపంచ గణితశాస్త్రానికి అద్భుత కానుక ఇచ్చారన్నారు. దశాంశ పద్ధతిని గుర్తించింది కూడా భారతీయులే కావడం విశేషమన్నారు. గణిత శాస్త్రానికి దిశానిర్ధేశం చేసిన శాస్త్రవేత్తలు మనదేశంలో చాలా మంది ఉన్నారని గుర్తుచేశారు. వారిలో ప్రధమంగా ఆర్యభట్ట, మహావీర, బ్రహ్మగుప్త, శ్రీనివాస్ రామానుజన్ లాంటి వారు గణితశాస్త్రంలో చేసిన పరిశోధనలు అపారమన్నారు. అత్యంత చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ మ్యాథ్స్ జీనియస్‌గా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, గణిత విభాగాధిపతి డాక్టర్ బి.వి.అప్పారావు, గణిత విభాగ ఆచార్యులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీలను చట్టపరిధిలో త్వరతగతిన పరిష్కరిస్తాం: జిల్లా ఎస్పీ



**బాపట్ల, డిసెంబర్23, ప్రభాతవార్త** : అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీదారులతో ముఖాముఖీ మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన అర్జీదారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి నివేదించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఆర్థిక లావాదేవిలు ఇతర పలు కారణాలతో మొత్తం 46మంది అర్జీదారులువారి సమస్యలను విన్నవించుకున్నారని ఆయనతెలిపారు అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ ఇంఛార్జ్ సిఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వాలిచర్లలో రెవెన్యూ సదస్సు



**హనుమంతునిపాడు, డిసెంబర్ 23, ప్రభాతవార్త** మండలంలోని వాలిచర్ల గ్రామంలో తహశీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుల్లో 48 మంది వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సుకు వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి రోజేష్, గ్రామ సర్వే అధికారి రాజశేఖర్, బాల కృష్ణయ్య, దేవాదాయ శాఖ ఈవో శంకర్, సర్పంచ్ కత్తిఏబు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల యూనిట్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కూరకు బాల నారాయణ, గాయం కాశిరెడ్డి, మల్లెల వెంకటరెడ్డి, అలా బసవయ్య, ఓబులకొండారెడ్డి, శివారెడ్డి, సయ్యద్ కాశీంవలి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 155ఫిర్యాదుల స్వీకరణ



**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : సిఎంఓ పోర్టల్ లోని ఫిటిషన్లతో పాటు ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందిన పిటీషన్ల నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, గంగరాజు ప్రజల నుండి 155ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పిటిషన్‌దారుల దరఖాస్తులను గుణాత్మకంగా పరిశీలించి వారి సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ సమస్యల పరిష్కారానికి పిటిషన్లు అందించేందుకు వచ్చిన దివ్యాంగుల పిటీషన్లను కలెక్టర్ నాగలక్ష్మీ దివ్యాంగుల వద్దకే వెళ్ళి స్వయంగా స్వీకరించారు. ఫిర్యాలు పరిష్కారాన్ని నిర్ణీత గడువులోపు ఎట్టి పరిస్థితుల్లో పరిష్కరించాలిస ఉందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లుదాఖలుచేయాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి శంకర్, పంచాయితీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, డిఎస్ఓ కోమలి పద్మ, డిసిహెచ్ఎస్ మయానా మజీదాబి, డిపిఓ బి.వి.నాగసాయికుమార్, డిసిఓ వీరాచారి, జిల్లా వ్యవసాయాధికారి నున్నా వేంకటేశ్వర్లు, ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పులిపాడులో పర్యటించిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



గురజాల, డిసెంబరు 23 ప్రభాతవార్తః మండలంలోని పులిపాడులో జనవరి 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొననుండడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల పరిశీలనకై జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సోమవారం పులిపాడులో పర్యటించారు. హెలిప్యాడ్ ల్యాండింగ్‌కు సంబంధించిన స్థలాన్ని గుర్తించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు కమిటీగా ఏర్పడి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి



పిడుగురాళ్ల, డిసెంబరు 23 ప్రభాతవార్తః విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్ఐ శివనాగరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థ ప్రాంగణంలో విద్యార్థులకు సైబర్ క్రైంలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత సోషల్ మీడియాకు అలవాటు పడి వాట్సాఫ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి వాటిల్లో తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలను, బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు, ఆధార్ వంటివి పోస్టు చేస్తున్నారన్నారు. వీటి వల్ల సైబర్ క్రైం భారినపడే ప్రమాదం ఉందన్నారు. అలాగే బెంగళూరుకు చెందిన నేషనల్ సెక్యూరిటి డేటాబేస్ ఎడ్యుకేషన్ కౌన్సిలర్ కొత్తపల్లి ప్రదీప్ సామాజిక మాధ్యమాల ద్వారా యువత సైబర్ క్రైం మోసాలకు ఎలా బాధితులవుతున్నారో ప్రాక్టికల్‌గా వివరించారు. ప్రిన్సిపాల్ నరేష్, తిరుమల ఆక్స్‌ఫర్డ్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఫణికిషోర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**తాడేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : మార్గశిరమాసం (ధనుర్మాసం)ను పురస్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక గుంటూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలంలోని ఉండవల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాల ప్రచారం జరిగింది. దీపావళీ పండుగ అర్థం ప్రకారం గురువు జ్ఞానాగ్ని ని పొందిన శిష్యుడు కార్మీకమాసం లో దీపపు వెలుగుల్లో అనగా యోగమార్గంలో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తలలోని ఆత్మవద్దకు చేరుటకు సులభంగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తుగా ఉంది. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోధ సమితి ఇందూ జ్ఞాన వేదిక గుంటూరు కమిటీ అధ్యక్షులు, సభ్యులు రౌతు శ్రీనివాసరావు, టివి. కృష్ణారావు, బి.శివలింగం నాయక్, టి.బ్రహ్మం, పట్టాభి శ్రీను, హరిబాబు, సుబ్బారావు, ఆదర్శ్ బి.విద్య, ఎస్కే దిల్‌షా, జయలక్ష్మిలు పాల్గొన్నారు.

# డిజిటల్ అసిస్టెంట్లు శ్రద్ధ వహించాలి



**పొన్నూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** అన్ని సచివాయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు అర్జీలను ఆన్‌లైన్ చేసే సందర్భంలో జాగ్రత్తలను పాటించాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిజిటల్ అసిస్టెంట్లు సక్రమంగా ఆన్‌లైన్ చేయకపోవడంతో అర్జీలు తిరస్కరణకు గురవుతున్నాయన్నారు. అర్జీదారు ఇచ్చిన దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో టైపు చేయాలన్నారు. జిల్లాలో మన మండలంలోనే అధికంగా తిరస్కరణకు గురవుతన్నాయన్నారు. విఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి అర్జీదారులకు వ్యయ ప్రయాసలను తగ్గించాలన్నారు. సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం



పొన్నూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయం, ఆచరణీయమని హైదరాబాదుకు చెందిన బిషప్ డాక్టర్ దానన్ జయరాజ్-ఇందిరా జయరాజ్ అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. శాంతి, సత్యం, త్యాగం, దయ, కరుణ అనే వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఏసుక్రీస్తు సూచించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగల్లో క్రిస్మస్ ఒకటన్నారు. దేవుడు మనకు అనేక పరీక్షలు పెడతాడని, వాటన్నింటిని కృషి, పట్టుదలతో అధిగమించాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పర్వదినాన్ని శాంతి, సౌభాగ్యాలతో నిర్వహించుకోవాలన్నారు. సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం బిషఫ్ డాక్టర్ దానన్ జయరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఫాస్టర్ సిహెచ్ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లిల్లీపుష్పం, సిహెచ్ సురేష్, పుట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు




పొన్నూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీల మాత్రమే అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అన్నిశాఖలకు సంబంధించిన అధికారులు ఇక్కడే ఉంటారని, అందువల్ల సమస్యలను ఆయా శాఖల అధికారులు స్వయంగా తెలుసుకొని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, వెలుగు ఎపిఎం జోయిబాబు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థికి ఎమ్మెల్యే అభినందనలు



**సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : పట్టణంలోని నారాయణస్కూల్‌కు చెందిన కడివెండి సుదీప్య ఇటీవల ప్రకటించిన స్నాప్స్‌కౌన్సిల్ ఫర్ అకాడమిక్ పొటెన్షియల్ స్టూడెంట్స్ వారిచే రీజినల్ ఒలంపియాడ్ మ్యాథమెటికల్‌లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థిని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు. స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు చేపట్టిన అమీర్



**అమరావతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : నూతన ఎస్.ఐ.గా అమీర్ సోమవారం సాయంకాలం బాధ్యతలు చేపట్టారు. అనంతరం శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీపై అమరావతి పిఎస్‌కు వచ్చినట్లు తెలిపారు. శాంతి పరిరక్షణలో బాధ్యతాయుతంగా పని చేస్తానని ఆయన తెలిపారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





అమరావతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ప్రజాసేవలో ఎల్లవేళలా తమ పాత్ర పోషిస్తూల బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక స్వచ్ఛంధ సేవా సంస్థ గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ అని పలువురు వక్తలు మాట్లాడారు. వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. పేద ప్రజలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ విన్నరసి, సిస్టర్ డియానా, సిస్టర్ గ్రేసి, లక్ష్మణ్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఖోఖో పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు ఎంపిక




**నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు సౌత్‌జోన్ పురుషుల ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలియజేశారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర కళాశాలల పురుషుల ఖోఖో పోటీలు ఈ నెల 21,22 తేదీలలో గుంటూరులోని టిజేపిఎస్ కళాశాలలో నిర్వహించారన్నారు. పోటీలలో తమ కళాశాల విద్యార్థులు పి.సైదారావు, డి.రమణారెడ్డి, ఎమ్.అవినాష్, కె.రామకృష్ణ, బి.ప్రదీప్‌లు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు కళాశాల సెక్రటరీ ఒడ్డుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనేడి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్, వ్యాయామ అధ్యాపకులు అభినందించారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం పొందిన యువనాయకులు వెంకటకిషోర్



**రొంపిచర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : మండలంలోని కర్లకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ యువ నాయకులు వడ్లమూడి వెంకటకిషోర్ టిడిపి శాశ్విత సభ్యత్వం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు చేతుల మీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వం కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకుడు తెలుగుదేశంపార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. 100లు సభ్యత్వం కట్టడం వలన అనుకోని సంఘటనలు జరిగిన సందర్భంలో రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా వర్తిసు ఒదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులుకూరి జగ్గయ్య, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గణిత ఉపాధ్యాయురాలిగా అంజలికుమారి



**నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : నకరికల్లు మండలంలోని దేచవరం మోడల్‌స్కూల్ గణిత ఉపాధ్యాయురాలు అంజనికుమారి ఉత్తమ గణిత బోధకురాలిగా ఎంపికై బహుమతులను గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం రాజమండ్రిలో రాష్ట్రస్థాయి గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. పేపర్ ప్రజెంటేషన్ పోటీలలో ఇన్నోవేటివ్ ఐడియాస్ ఇన్ టీచింగ్ మాథమాటిక్స్ అనే అంశానికి టిఎంఎల్‌కు గాను ఏపి మోడల్ స్కూల్‌కు చెందిన అంజలి రెండు ఉత్తమ బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.అబ్రహం చేతుల మీదుగా కుమారి బహుమతులు అందుకున్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

**నరసరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : పల్నాడు జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారులకు, సిబ్బందికి ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, విశాలాంధ్ర దినపత్రిక పల్నాడు జిల్లా బ్యూరో ఏకె మోహన్‌రావు, స్టాఫ్ రిపోర్టర్ ఏ.రమేష్‌లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాలశాఖ డిఐపిఆర్ఓ దీప్తి, డిపిఆర్ఓ ఓంప్రకాష్‌లు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : పట్టణంలోని రఘురాంనగర్ ప్రజావేదిక నందు సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం అందరి జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కన్నా ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని మెయిన్‌రోడ్డు నందు గల ప్రసిద్ధిగాంచిన అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్పమాలధారణ స్వాములకు సద్ధి కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. 41 రోజుల పాటు అయ్యప్పస్వామి మాలధారణ చేసి శబరిమల అయ్యప్పను దర్శించుకోవడం చాలా అదృష్టమన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయన ఆశీస్సులు ఉండాలని భగవంతుణ్ణి వేడుకున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# 26న షాపుల వేలం పాటలు



పొన్నూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త: శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవస్థానానికి చెందిన ఏడు షాపులకు ఈ నెల 26వ తేదీ ఉదయం 10గంటలకు లీజు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితికి లోబడి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పాటదారు పాటకు ముందు రూ.25వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. హిందూ మతమును ఆచరించువారు మాత్రమే పాటలో పాల్గొనాలన్నారు. హెచ్చుపాటదారుని ధరావత్తు, సెక్యూరిటీ డిపాజిట్‌లను పాట కాలం ముగిసిన తదుపరి మాత్రమే తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. హెచ్చుపాటదారుడు మూడు నెలల అద్దెను డిపాజిట్టుగా చెల్లించాలన్నారు. ప్రతి నెలా ఐదవ తేదీ లోపు అద్దె చెల్లించి రశీదు పొందాలన్నారు. పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయంలో పనివేళలయందు సంప్రదించాలని కార్యనిర్వహణాధికారి సూచించారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం తహశీల్దార్



**కొల్లిపర, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో తహశీల్ధార్ సిద్ధార్ధ, సీఎస్‌డిటీ శ్రీనివాసమూర్తి, డిప్యూటి తహశీల్ధార్ ఉప్పాల రమేష్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు డీలర్లు.. అధికారులు ప్రార్ధనలు నిర్వహించి ఏసుక్రీస్తు సందేశాలను తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, డీలర్లు, ఎండీయూ వాహనదారులు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

24-12Pg5.qxd:24-12Pg5.qxd 01/01/01 8:03 AM Page 1



# ముగ్గురు ఖలిస్తానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్

## పంజాబ్-యుపి పోలీస్ జాయింట్ ఆపరేషన్



**ఛండీఘర్, డిసెంబరు 23:** పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ స్థావరాలపై దాడులకు పాల్పడినట్లు అనుమానిస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాదులు ముగ్గురు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యారు. యుపి, పంజాబ్ పోలీసుల జాయింట్‌ఆపరేషన్‌లో ఫిలిభిత్‌వద్ద వీరున్నట్లు గుర్తించి చుట్టుముట్టారు. ఆపై వీరు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో వీరుముగ్గురు చనిపోయారని యుపి పోలీస్‌ప్రకటించింది. రెండు ఎకె47 తుపాకులు, రెండు గ్లోక్ పిస్టళ్లు, భారీ ఎత్తున ఆయుధసామగ్రి వారినుంచి పట్టుకున్నట్లు తెలిపారు. చనిపోయిన ముగ్గురుని వారిందర్‌సింగ్ అలియాస్ రవి, భైని బనియా మొహల్లాకు చెందిన గుర్వీందర్‌సింగ్, కాలనౌర్ లోని షుర్‌ఖుర్ద్ ప్రాంతానికి చెందిన జాషాన్ ప్రీత్‌సింగ్ అలియాస్‌ప్రతాప్‌సింగ్ అని గుర్తించారు. ఈ మాడ్యూల్‌నుఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్ పర్యవేక్షిస్తోంది. ఆ సంస్థ చీఫ్ రంజీత్ సింగ్ నీతా గ్రీస్‌లో స్థిరనివాసం ఉంటూ అక్కడి నుంచి కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నాడు. జస్వీందర్‌సింగ్ మన్ను కూడాఅగ్వాన్ గ్రామానికి చెందినవాడే అయితే గ్రీస్ వేదికగా వ్యూహాలు అమలుచేస్తున్నాడు.

ఈనెల 18వ తేదీ గురుదాస్‌పూర్‌జిల్లాలోని కాలానౌర్ పోలీస్ స్టేషన్‌పై గుర్తుతెలియని దుండగులు బక్షివాలా పోలీస్ పోస్టుపై చేతిగ్రేనేడ్ ఒకటి విసరడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ సంఘటనకు తామే బాధ్యులమంటూ కెజడ్‌ఎఫ్ సోషల్‌మీడియా వేదికగా ప్రకటించుకుంది. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్‌మాట్లాడుతూ ముగ్గురు సభ్యులు పోలీస్ పార్టీపై కాల్పులు జరపడంతో ఇక ప్రతిగా కాల్పులు జరపకతప్ప లేదన్నారు. తమకు అందిన సమాచారాన్ని వెంటనే యుపి పోలీస్‌లకు చేరవేసామని, జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గురినీ హతమార్చినట్లు తెలిపారు. ఈ సంఘటన వివరాలను బోర్డర్‌రేంజి డిఐజి సతీందర్‌సింగ్ మాట్లాడుతూ నిందితులు యుపికి పరారయి అక్కడ ఫిలిబిత్‌లో తలదాచుకుంటున్నట్లు తేలిందన్నారు. గురుదాస్‌పూర్‌పోలీసులు వెంటనే ఫిలిభిత్‌పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెనువెంటనే గురుదాస్‌పూర్‌నుంచి పిలిభిత్‌కువెళ్లి జాయింట్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. కాల్పులు ఎదురుకాల్పుల్లో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే సిహెచ్‌సి పురాన్‌పూర్‌కు తరలించామని అక్కడ మృతిచెందినట్లు తేలిందన్నారు.

గురుదాస్‌పూర్ ఎస్‌ఎస్‌పి హరిష్ దాయమా మాట్లాడుతూ తదుపరి దర్యాప్తును వేగవంతం చేసామని, ఈ టెర్రర్ మాడ్యూల్‌లోని అందరిని పట్టుకుంటామన్నారు. రానున్న కాలంలో మరిన్ని అరెస్టులు, గాలింపులు ఉంటాయన్నారు. బిఎన్‌ఎస్ పరిధిలో సెక్షన్ 109, 324(4), ఆయుధ చట్టం సెక్షన్ 4(5)పరిధిలో కాలనౌర్‌లో కేసులునమోదు చేసామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టాన్ని కూడా నమోదుచేసినట్లు తెలిపారు. గతనెలలోనే రాష్ట్రంలోని విభిన్న పోలీసు స్టేషన్లపరిధిలో పేలుళ్లు సంభవించాయి. ఈపేలుళ్ల నిందితులను కూడా గుర్తించామని, ఐదు చోట్ల జరిగిన పేలుళ్లలో గుర్తించినవారిని అరెస్టుచేసామని, మరో రెండుకేసులు దర్యాప్తు కొనసాగుతున్నదన్నారు.

# హసీనాను అప్పగించండి

## భారత్‌కు దౌత్యపరంగా లేఖ ఇచ్చిన బంగ్లాదేశ్



**ఢాకా, డిసెంబరు 23:** దేశంలోని తాత్కాలిక ప్రభుత్వం తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని వివరిస్తూ దౌత్యపరమైన లేఖను భారత్‌కు అందచేసింది. 77 ఏళ్ల హసీనా గత ఆగస్టు ఐదో తేదీనుంచి భారత్‌లోనే నివసిస్తున్నారు. విద్యార్థులు ఉవ్వెత్తున నిర్వహించిన నిరసనలతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి 16 ఏళ్ల ప్రధాన మంత్రిత్వానికిసైతం గుడ్‌బై చెప్పి భారత్‌కు వచ్చేసారు. బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఇప్పటికే హసీనా, మరికొందరు కేబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలిటరీ, సివిల్ అధికారుల కోసం లుక్‌ఔట్ నోటీసులు జారీచేసింది. మానావాళిపై జరిగిన నరమేధంలో వీరందరికి ప్రమేయం ఉందంటూ లుకౌట్ నోటీసులు జారీచేసింది. న్యాయప్రక్రియను కొనసాగించేందుకు హసీనాను తమ దేశానికి పంపించాలని ఇప్పటికే మౌఖిక విజ్ఞప్తినతని పంపించామని, విదేశాంగ సలహాదారు తౌహిద్ హుస్సేన్ మీడియాకు తెలిపారు. అంతకుముందు హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ మాట్లాడుతూ తమ కార్యాలయం ఇప్పటికే విదేశాంగశాఖకు లేఖను ఇచ్చిందని, ఉద్వాసనకు గురయిన ప్రధాని హసీనాను భారత్‌నుంచి రప్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈప్రక్రియ కొనసాగుతున్నదని హసీనాను దేశానికి రప్పించేందుకే తమవంతు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్ భారత్‌ల మధ్య ఈఒప్పందం ఇప్పటికీ కొనసాగుతోందని, అందువల్లనే హసీనాను భారత్‌నుంచి తమ దేశానికి రప్పించగలమని ఆయన ధీమా వ్యక్తంచేసారు.

తాత్కాలిక ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు మహ్మద్‌యూనస్ మాట్లా డుతూ హసీనాను భారత్‌కు అప్పగించాలని ఒత్తిడి తెస్తామని ప్రకటించారు. ప్రతి హత్యకు మేం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్నదని, ఏకపక్ష పోకడలతో పాలనచేసిన షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత్‌ను ఒత్తిడిచేస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే. యూనస్ బాధ్యతలు స్వీకరించినతర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ 1500 మంది ఇప్పటివరకూ చనిపోయారని, 19,931మంది ఇతరులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు.



## బుల్లెట్‌రైలుకంటే వేగంగా దూసుకు పోతున్న ద్రవ్యోల్బణం

### మోడీ సర్కారుపై జైరామ్‌రమేష్ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో నిత్యావసరాల ధరలు భారీ స్థాయిలోపెరుగుతున్నాయని ఇందుకు మోడీప్రభుత్వ విధానాలే కారణమనికాంగ్రెస్ ఆరోపించింది. మోడీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్‌ట్రైన్ ఇంకా రాకపోయినా ద్రవ్యోల్బణం మాత్రం ఆరైలుకన్నా వేగంగా దూసుకుపోతోందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. దీనివల్ల సామాన్యుడి నడ్డి విరుగుతోందని ఈవిషయంపై ప్రజలకు సమాధానాలు చెప్పాలని పార్టీతరపున డిమాండ్ చేసారు. గడచిన పదిన్నరేళ్లలో ద్రవ్యోల్బణం రెండుమూడు రెట్లు పెరిగిందని, కూరగాయలు వంటనూనె, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటీ ఖరీదైపోతోందని టమాటాలనుంచి ఆలుగడ్డలవరకూ నూనెలు పాలు సామాన్యులకు దూరం అవుతున్నాయని జైరామ్ రమేష్ అన్నారు. మోడీ హామీ ఇచ్చిన అచ్ఛేదిన్ ఇవేనా అని ఎక్స్‌వేదికగా కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజలు సమాధానం కోరుతున్నారన్నారు.

# బంగ్లా పాక్‌లమధ్య బలపడుతున్న బంధం

## చిట్టగాంగ్ రేవుకు చేరుతున్న పాక్ నౌకలు



**ఢాకా, డిసెంబరు 23:** షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు భారీగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరితో ముందుకు వెళుతోంది. రెండు దేశాల మధ్య వాణిజ్యబంధం బలపడుతోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గతనెల పాక్‌నుంచి నేరుగా బంగ్లాకు తొలి కార్గోషిప్ రాగా ఆదివారం మరో సరకురవాణా నౌక చిట్టగాంగ్‌పోర్టుకు చేరుకుంది. పనామా జెండాతో ఉన్న ఆ రెండో నౌక 811 కంటైనర్లలో సోడా యాష్; మార్బుల్ బ్లాక్, ముడివస్త్రాలు, షుగర్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని తేలింది ఈజిప్టులో పాక్‌ప్రధాని షహబాజ్‌షరీఫ్ బంగ్లా తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ భేటీ జరిగిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం సంభవించింది. రెండుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలని ఇద్దరు నేతలు భేటీలో నిర్ణయించినట్లు తేలింది. బంగాళా ఖాతంలోని చిట్టగాంగ్‌పోర్టు ఎంతో కీలకమైనది. హసీనా నాయకత్వంలో గత బంగ్లా సర్కార్‌తో ఉన్న మైత్రికారణంగా ఆపోర్టు కార్యకలాపాలపై భారత్ ఓ కన్నేసి ఉంచేది. దానివల్లనే 2004లో 1500 బాక్సుల చైనా ఆయుధాలను స్వాధీనంచేసుకోగలిగింది.

ఆ సరకు రవాణా వెనక పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ సూత్రధారి అని వాటిని భారత్ లోని ఉగ్రసంస్థ ఉల్ఫాకు అందించడంకోసమనే ఆరోపణలు వచ్చాయి. ఇపుడు చిట్టగాంగ్ మోంగ్లా పోర్టులు వినియోగించేందుకు వీలు కల్పించేలా రెండుదేశాలమధ్య ఉన్న షిప్పింగ్ ఒప్పందాన్ని యూనస్ సర్కారు సమీక్షిస్తోంది. హసీనా ప్రభుత్వం ఉన్నపుడు పాక్‌కార్గోను భౌతికంగా తనిఖీ చేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఆనిబంధన తొలగించింది. దాంతో కార్గో తరలింపు పాక్‌నౌకలకు సులువవుతోంది. అప్పట్లో పాక్‌నుంచి వచ్చే సరకు మలేషియా, సింగపూర్, శ్రీలంకల్లో అన్‌లోడ్‌చేసేవారు. తర్వాత ఆలోడ్‌ను వేరే నౌకల్లోకి ఎక్కించి బంగ్లాకు పంపేవారు. ప్రస్తుత నిబంధనలు సడలించడంతో సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందవచ్చన్న అనుమానాలున్నాయి. బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో ప్రతి ఏటా పౌస్ మేళా నిర్వహిస్తారు. దానికి మనదేశం వ్యాపారులు, బంగ్లా, నేపాల్, భూటాన్ వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటుచేస్తారు. ఈసారి వాటికోసం ఎవరూ బంగ్లా వ్యాపారులు దరఖాస్తులు చేసుకోలేదు. 1892లో రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి దేవేంద్రనాథ్ ఈమేళానుప్రారంభించారు. తర్వాత శాంతినికేతన్ ట్రస్ట్ ఈ మాసం నిర్వహిస్తోంది. వారంరోజులుజరిగే ఈమేళాలో సుమారు 20 లక్షలమంది సందర్శకులువస్తారు. బంగ్లాలో ప్రచురించిన పుస్తకాలు, అక్కడి చీరెలు, ఇతర దుస్తులను ఈస్టాల్స్‌లో ప్రదర్శిస్తారు. గతంలో పాక్,బంగ్లా, ఒకేదేశంగా ఉండేవి. నాటి పశ్చిమ పాకిస్థాన్ అణచివేతలను భారత్ సాయంతో ఎదిరించిన తూర్పు పాకిస్థాన్ 1971లో బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించింది.

# ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు!



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 23:** అమెరికాకు త్వరలో అధ్యక్షబాధ్యతలు స్వీకరిస్తున్న డొనాల్డ్ ట్రంప్ ఈసారి తన కార్యవర్గంలో భారత అమెరికన్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పలువురు భారత సంతతికిచెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించినట్రంప్ తాజాగా తన పాలకవర్గంలో మరో భారత అమెరికన్ వ్యాపారవేత్తకు చోటుకల్పించారు. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వయిజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్‌కృష్ణన్‌ను నియమిస్తున్నట్లుప్రకటించారు.

వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో సీనియర్ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్ పనిచేస్తారు. శ్వేతసౌధం ఎఐ క్రిప్టో జార్ డేవిడ్ ఓ శాక్స్‌తో కలిసి ఆయన పనిచేస్తారు. కృత్రిమ మేధతో అమెరికన్ న్యాకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళతారని ట్రంప్ తెలిపారు. శ్రీరామ్‌కృష్ణన్ స్పందిస్తూ అధ్యక్షుడికి తన కృతజ్ఞతలు తెలిపారు.

తమిళనాడు చెన్నైలో జన్మించిన శ్రీరామ్ కృష్ణన్ అన్నా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 2007లో మైక్రోసాఫ్ట్‌లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా తన కెరీర్ ఆరంభించారు. ఆతర్వాత ఫేస్‌బుక్ యాహూ ట్విటర్ స్నాప్ వంటిసంస్థల్లో పనిచేసారు. 2022లో ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన సమయంలో కృష్ణన్ అక్కడే ఉన్నారు. ఆసమయంలో సంస్థకానున్న సిఇఒగా కృష్ణన్ వస్తారన్న ప్రచారంకూడా జరిగింది.

# పుణేలో ఫుట్‌పాత్‌పై దూసుకెళ్లిన డంపర్ లారీ

## నిద్రిస్తున్న పసిపిల్లలు సహా ముగ్గురు మృతి

**ముంబై, డిసెంబరు 23:** ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు.

సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను 22 యేళ్ల విశాల్ వినోద్ పవార్, యేడాది వయసున్న వైభవి రితేష్ పవార్, రెండేళ్ల వయసున్న వైభవ్ రితేష్ పవార్‌గా గుర్తించారు. గాయపడిన ఆరుగురిని సాసూన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారి తెలిపారు. మద్యం మత్తులో డంపర్‌లారీని నడిపిన 26 యేళ్ల డ్రైవర్ గజానన్ శంకర్ టోత్రేను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అసద్ నుంచి విడాకులు కోరిన భార్య



**డమాస్కస్, డిసెంబరు 23:** తిరుగుబాటు దారులు మొత్తం దేశాన్ని అక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సిరియాను వీడి రష్యాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో అసద్ వ్యక్తిగత జీవితంగురించి ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అసద్‌నుంచి ఆయన భార్య విడాకులు కోరినట్లు తెలుస్తోంది. అసద్‌భార్యపేరు అస్మా ఇంగ్లండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లితండ్రులకు జన్మించిన ఆమె అక్కడే పెరిగారు. 2000వ సంవత్సరంలో 25 ఏళ్లవయసులో సిరియాకు వచ్చారు. ఆ ఏడాదే అసద్‌ను వివాహంచేసుకున్నారు. తర్వాతనుంచి ఆదేశ మొదటి మహిళగా కొనసాగారు. ఇటీవలే అధికారం కోల్పోయిన అసద్ కుటుంబంతో సహా రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ తరుణంలో అస్మా భర్త నుంచి విడాకులు కోరుతూ రష్యాకోర్టులో దరఖాస్తు చేసుకున్నారు. తిరిగి లండన్‌కు వెళ్లిపోయేందుకు ప్రత్యేక అనుమతి కోరినట్లు తెలుస్తోంది. ఆమె అభ్యర్థనను రష్యా అధికారులు పరిశీలిస్తున్నారు. మాస్కోలోఆశ్రయం పొందడం ఇష్టంలేక ఈ విడాకులు ప్రస్తావించినట్లు ప్రచారం జరుగుతోంది. 24 ఏళ్లపాటు సిరియాను పాలించిన అసద్ పాలన ముగిసింది. డమాస్కస్‌ను తిరుగుబాటుదళాలు ఆక్రమించుకున్న సమయంలోనూ తాను దేశాన్ని వీడి వెళ్లిపోవాలని అనుకోలేదని ఇటీవల ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే. రష్యా బేస్‌నుంచే పోరాటం చేయాలనుకున్నానని చెప్పారు. అయితే ఆసైనిక స్థావరంపై డ్రోన్ల దాడులు జరగడంతో రష్యా సైన్యం తనను సురక్షిత ప్రాంతానికి తరలించిందని అన్నారు.

## జీతాలకోసం ఎమ్మెల్యేల ఎదురుచూపులు

**శ్రీనగర్, డిసెంబరు 23:** జమ్ముకాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండునెలలైనా ఎమ్మెల్యేలకు ఇప్పటివరకూ తొలినెల జీతాలు రాలేదు. ఇదే విషయమై స్పీకర్ అబ్దుల్ రహీమ్‌రాథర్‌దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యేల వేతనాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరణ కోరుతూ ఆయన జమ్ముకాశ్మీర్ ప్రభుత్వానికి అధికారికంగా లేఖరాసారు. ఈ అంశంపై తక్షణ స్పష్టత ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీని కోరారు. ప్రస్తుత నిబంధనలు సరిపోవని భావించినట్లయితే ఎమ్మెల్యేల జీతభత్యాలు పెంచే బిల్లును ప్రవేశపెట్టే అధికారం శాసనసభకు ఉంటుందని అధికారులు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ స్వంత చట్టాన్ని రూపొందించేవరకూ లెఫ్టినెంట్ గవర్నర్ విధిగా ఎమ్మెల్యేల జీతాలను నిర్ణయించాల్సి ఉంటుంది,

# ఏరియల్ లైట్ షోలో పరస్పరం ఢీకొన్న డ్రోన్లు!

## ఫ్లోరిడా క్రిస్మస్ వేడుకల్లో ఊహించని ప్రమాదం



**వాషింగ్టన్, డిసెంబరు 23:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఊహించని ప్రమాదం జరిగింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో డ్రోన్లు పరస్పరం ఢీకొన్న ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఫ్లోరిడాలోని ఇయోలా సరస్సుపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఏరియల్ లైట్ షోలో భాగంగా డ్రోన్ల ప్రదర్శన సైతం ఏర్పాటు చేశారు. దీంతో వాటిని చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో అనుకోకుండా గాలిలో ఎగురుతున్న వందలకొద్దీ డ్రోన్ల పరస్పరం ఢీకొట్టుకున్నాయి. అవి వేగంగా వచ్చి కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రేక్షకులపై పడడంతో ఏడేళ్ల బాలుడితోపాటు పలువురు గాయాలపాలయ్యారు. గాయపడిన పిల్లాడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. డ్రోన్లుకూలిపోతున్న దృశ్యాన్ని ఓ నెటిజన్ సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. ఓర్లాండో సిటీ భాగస్వామ్యంతో స్కై ఎలిమెంట్స్ సంస్థ డ్రోన్ల ప్రదర్శనను నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈకార్యక్రమానికి ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌ఎఎ) అనుమించిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఏమై ఉంటాయి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# మాజీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** మాజీ ఐఎఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆమెపై నమోదుచేసిన ఫోర్జరీ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఖేడ్కర్ దాఖలుచేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పూజాఖేడ్కర్ ముందస్తు బెయిల్‌ను తిరస్కరిస్తూ ఆమెను అరెస్టుచేయకుండా ఆగస్టులో ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా రద్దుచేస్తున్నట్లు వెల్లడించింది. ఖేడ్కర్ నకిలీపత్రాలు ఉపయోగించి ఐఎఎస్ క్లియర్‌చేసినట్లు బలమైన ఆధారాలున్నాయని సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించిన రిజర్వేషన్లకు ఆమె అర్హురాలు కాదని న్యాయస్థానంపేర్కొంది. ఖేడ్కర్ తన చర్యలతో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పనరీక్షల్లో ఒకటైన యుపిఎస్‌సీ వ్యవస్థనే తారుమారుచేయడానికి ప్రయత్నించారని ఇపుడు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తే దర్యాప్తును సైతం ప్రభావితంచేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఈకేసులో దర్యాప్తు పరిధిని విస్తృతంచేయాలని న్యాయబద్ధంగా విచారణ జరపాలని దర్యాప్తుసంస్థను ఆదేశించింది. పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్‌పై అధికార దుర్వినియోగంతోపాటు యుపిఎస్సీలో తప్పుడు అఫిడవిట్‌పత్రాలు సమర్పించారనే అరోపణలు వచ్చాయి.

ఈవ్యవహారంపై దర్యాప్తు చేసినయుపిఎస్సీ ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్‌శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీపత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యుపిఎస్‌సీ వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదుచేయడంతో పాటు అభ్యర్థిత్వాన్ని రద్దుచేసింది. దీనితో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏపత్రాలను ఫోర్జరీ చేయలేదని తెలిపారు. యుపిఎస్సీకి తనపై అనర్హత వేటువేసే అధికారం లేదని వాదించారు.

## నేడు సీమ మీదుగా క్రిస్మస్ ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 23,ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు- గుల్బర్గా- బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06589ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న రాత్రి 9.15గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06590ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25న బుధవారం ఉదయం9.35గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుందన్నారు. ఈ రైలు మార్గమధ్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, రాయచూరు, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# హెజ్‌బొల్లా చుట్టూ కృత్రిమ ప్రపంచం సృష్టి





**జెరూసలేం, డిసెంబరు 23:** లెబనాన్‌లో హెజ్‌బొల్లాను అంతం చేయడానికి ఇజ్రాయెల్ దాదాపు పదేళ్ల క్రితమే పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకొందట. అందులో భాగంగా ఆ గ్రూపు చుట్టూ ఏకంగా ఓ కృత్రిమ ప్రపంచాన్నే సృష్టించిందట. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసి ఇటీవల రిటైరైన ఇద్దరు అధికారులు స్వయంగా వెల్లడించారు. దీంతో హెజ్‌బొల్లాపై వాకీటాకీల ఆపరేషన్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటకొచ్చాయి. తాము లక్ష్యాలకు గురిపెట్టి యేళ్ల తరబడి సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అమెరికాలోని ఓ ఛానెల్ నిర్వహించిన 60 మినిట్స్ కార్యక్రమంలో ఈ విషయాలను వెల్లడించారు. పేలుడు పదార్థాలు నింపిన వాకీటాకీలను హెజ్‌బొల్లా కేడర్‌లోకి చొప్పించాలన్న ప్లాన్ దాదాపు 10 యేళ్ల క్రితమే ఊపిరి పోసుకొందని వారిలో ఒక ఏజెంట్ తెలిపాడు. ఇజ్రాయెల్ నుంచి తాము వాకీటాకీలు కొంటున్నామన్న విషయాన్ని అసలు హెజ్‌బొల్లా గ్రహించలేకపోయిందన్నారు. ఆ సంస్థ చుట్టూ ఏకంగా కృత్రిమ ప్రపంచాన్నే సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇక పేలుడు పదార్థాలు అమర్చిన పేజర్లను కూడా హెజ్‌బొల్లాలోకి చేర్చే పనిని 2022లోనే మొదలు పెట్టామన్నారు. తైవాన్ నుంచి ఆ సంస్థ కమ్యూనికేషన్ పరికరాలు కొనాలని నిర్ణయించగానే.. ఒక్కసారిగా మొస్సాద్ అప్రమత్తమైంది. తాము మిలిటెంట్ గ్రూప్‌నకు అంటగట్టాల్సిన పేజర్ల సైజును.. తగిన మొత్తంలో పేలుడు పదార్థాలు అమర్చేలా స్వల్పంగా పెద్దగా ఉండేటట్లు చూసుకొంది. అది కేవలం దానిని వాడే హెజ్‌బొల్లా ఫైటర్‌ను మాత్రమే గాయపరిచేలా పలుమార్లు డమ్మీలను పరీక్షించింది. ఆ పేజర్లలో ఎలాంటి రింగ్‌టోన్ మోగితే తక్షణమే దానిని జేబులోంచి తీసి లిఫ్ట్ చేస్తారనే దానిపైనా ప్రయోగాలు చేసింది. హెజ్‌బొల్లాతో ఆ పేజర్లను కొనుగోలు చేసేందుకు ఒప్పించేలా యూట్యూబ్‌లో వాణిజ్య ప్రకటనలను ఇవ్వడం మొదలుపెట్టింది. ఈ సరికొత్త పేజర్లు డస్ట్‌ప్రూఫ్, వాటర్ ప్రూఫ్, లాంగ్ బ్యాటరీ లైఫ్‌ను ఇస్తాయని నమ్మబలికింది.

# పర్భణీ దళితుని కస్టడీ హత్య పోలీసులదే!: రాహుల్

**ముంబయి, డిసెంబరు 23:** మహారాష్ట్ర పోలీసులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. పర్భణీలో జరిగిన అల్లర్లలో అరెస్టయిన వ్యక్తి మరణించడానికి పోలీసులే కారణమంటూ ఆయన ఆరోపించారు. ఆతడు ఒకదళితుడని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్న ఆ వ్యక్తిని హత్యచేసారంటూ కీలక వ్యాఖ్యలు చేసారు. మహారాష్ట్రలోని పర్భణీలో సిమెంట్‌తో తయారుచేసిన రాజ్యాంగ ప్రతినమూనాను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసంచేసారు. దీనితో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. అయినా నిరసనలు ఆగలేదు. పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. హింసాకాండకు పాల్పడ్డారని 50 మందిని పోలీసులు అరెస్టుచేసారు. వీరిలో న్యాయవిద్య చదువుతున్న సోమ్‌నాథ్ సూర్యవంశీ కూడా ఉన్నారు. కస్టడీలో ఉన్న ఆతడికి ఛాతిలో నొప్పిరావడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆతడుమృతిచెందాడు. తాజాగా బాధిత కుటుంబాన్ని రాహుల్ పరామర్శించి ఇది పోలీసులు చేసిన హత్యేననిఆరోపించారు. సోమ్‌నాథ్‌ది కస్టోడియల్ డెత్ పోలీసులే ఆతడిని చంపేసారు. ఆతడు రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నాడని ఆ వ్యక్తిని హత్యచేసారు. అసెంబ్లీలోనూ సిఎం ఫడ్నవిస్ ఈఘటనగురించి అవాస్త వాలు మాట్లాడారు. రాజ్యాంగాన్ని నాశనం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. దీనికి సీఎం ఫడ్నవిస్ కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

24-12Pg6exHMNWJQE.qxd:24-12Pg6exHMNWJQE.qxd 01/01/01 8:47 AM Page 1





శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు చెక్‌పెడుతూ గేట్లకు బీగాలు తగిలించిన దృశ్యం

## ధనుర్మాసం అభిషేకాలకు రద్దీ: కొత్త సంస్కరణలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది. ముఖ్యంగా సోమవారం అభిషేకాలకు సంబంధించి మొదటి రెండు కాలాల్లో భక్తులకు అనుమతి లేదు కాబట్టి మూడవ కాలం అభిషేకానికి లెక్కకు మించి భక్తులు హాజరు కావటంతో రెప్పపాటు దర్శనానికి పరిమితమౌతున్నారు. ఉదయం నుంచి భక్తుల సంబరం కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పునీతం కాగా, రాహుకేతుదోష నివారణ పూజలతో ఉపశమనం కల్గింది. ఆలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం కోసం ఇఓ టి. బాపిరెడ్డి కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దళారులను అరికట్టుటకు సంస్కరణలు అమలు చేస్తున్నారు. దాంతో సిబ్బంది పరుగులు తీస్తున్నారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు ఒకే కాలంలో 128 జరిగాయి. సాయంత్రం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 42 జరిగినట్లు వివరించారు. రాహుకేతు దోష నివారణ పూజలు 4వేలు జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 5వేలు విక్రయించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతోశోభాయమానంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయఇఓ టి. బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్ హరియా దవ్, ఎస్‌ఓనాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

## 17 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

**పుత్తూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ముందస్తు సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి తమిళనాడులోని ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన పుత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. సిఐ సురేంద్రనాయుడు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. తిరువళ్లూరు జిల్లా కుత్తంబాకం తాలూకా ఇరులపాళ్యం గ్రామానికి చెందిన ఎం.ప్రభాకరన్ (25), తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూరు జిల్లా అవనాశి తాలూకాలోని చెన్నమలైపాళ్యం గ్రామానికి చెందిన సి.మణి మేఖలై (35)లు ఇద్దరూ శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు వీరిని పట్టణంలోని పున్నమి సర్కిల్ వద్ద కాపు కాసి పట్టుకుని వీరి నుంచి సుమారు రూ. 2,55,000 లక్షల విలువైన 17 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మణిమేఖల గతంలో మూడు సార్లు గంజాయి అక్రమ రవాణా చేసినట్టు పోలీసుల ఎదుట అంగీకరించగా, ప్రభాకరన్‌కు ఇదే తొలిసారి. తిరువళ్లూరు జిల్లాలో ఆన్‌లైన్ మార్కెటింగ్ కంపెనీలకు చెందిన గోదాముల్లో పనిచేస్తున్నపుడు ప్రభాకరన్‌కు సహచరుల వల్ల గంజాయి సేవించడం అలవాటైంది. మణిమేఖల తిరుపూరులోని బనియన్ల ఫ్యాక్టరీ ఔట్‌లెట్ నుంచి బనియన్లు కొనుగోలు చేసి రిటైల్‌గా వీధుల్లో విక్రయిస్తూ జీవనం సాగించేది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం గంజాయి స్మగ్లింగ్ చైన్‌లోని ఒక వ్యక్తి వీరిద్దరనీ ఫోన్ ద్వారా కాంటాక్ట్ అయి ఈరోడ్ రైల్వే స్టేషన్‌కు పిలిచి అక్కడ మరో వ్యక్తి ద్వారా ఈ డీల్ అప్పగించాడు. ఆ మేరకు వీరిద్దరూ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు వెళ్లగా అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వీరికి గంజాయి ప్యాకెట్లు అప్పగించాడు. అక్కడ నుంచి వీరు బస్సులో ప్రయాణించి రేణిగుంట వద్ద దిగి, అక్కడ నుంచి చెన్నైకు బస్సులో వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. శ్రీకాకుళం నుంచి గూడూరు మీదుగా చెన్నైకు నేరుగా పలు రైళ్లు వుండగా స్మగ్లర్లు బస్సు మార్గం ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదే సమయంలో తిరుపతి నుంచి కూడా నేరుగా ఈరోడ్‌కు వెళ్లే అవకాశం వున్నప్పటికీ పుత్తూరు రోడ్డు మార్గాన్ని ఎంచుకోవడం వెనుక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

గత రెండు, మూడు సంవత్సరాలుగా పుత్తూరు, నగరి పట్టణాల్లో గంజాయి రవాణా, వినియోగం యదేచ్ఛగా జరుగుతోందన్న విషయం బహిరంగ రహస్యమే. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ సైతం గంజాయి వినియోగంపై ఒక సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులను గట్టిగా ప్రశ్నించారు. తమ వద్ద వున్న గంజా యిలో కొంత భాగాన్ని పుత్తూరు, నగరి పట్టణా ల్లో కొంత మందికి సరఫరా చేసేందుకు పుత్తూరు రోడ్డు మార్గాన్ని స్మగ్లర్లు ఎంచుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి.

## హెడ్మాస్టర్ ఆత్మహత్య

### స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి నష్టపోయారు
### స్నేహితులు మోసం చేశారని ఫిర్యాదు

**అనంతపురం, డిసెంబరు 23, (ప్రభాతవార్త బ్యూరో)** తక్కువ కాలంలో సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు స్టాక్ మార్కెట్ వైపు యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు ఎగబడుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పులు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టి ఎక్కువ శాతం మంది నష్టపోతు అప్పుల ఊబిలో కురుకు పోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. అందుకు ఉదాహరణ అనంతపురం జిల్లాకూడేరు మండలం కమ్మూరులో అప్పుల బాధ తాలలేక హెడ్మాస్టర్ భాస్కర్ రాజు(57) ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కూడేరు మండలం బ్రాహ్మ ణపల్లి వద్ద ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ సమీపంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది. డి. హీరె హాల్ మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేసే భాస్కర్ రాజు ఆత్మహత్య చేసుకోవడం ఉద్యోగుల్లో ముఖ్యంగా ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశంగా మారింది. స్టాక్‌మార్కెట్‌లో నష్టపోయిన భాస్కర్ రాజు. సుమారు రూ. 60 లక్షలు అప్పు చేసినట్లు తెలుస్తోంది. స్నేహితులు మోసం చేశారంటూ మనస్తాపంతో పురుగుల మందు తాగినట్లు భాస్కర్ రాజు ఒక స్నేహితునికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు తెలియ వచ్చింది. శ్రీనివాసులు, నరేష్ అనేవారు తనను మోసం చేశారని, పెట్టుబడులు పెట్టించి ఇబ్బందులు గురి చేశారని, బ్యాంకులో తెచ్చిన రుణాలకు వడ్డీలు కట్టలేక భాస్కర్ రాజు ఇబ్బంది పడినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్ర 420 పరుగులకు ఆల్ అవుట్

### మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్ సుశ్రుత్ సావంత్ అద్భుత సెంచరీ
### 34 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన ఆంధ్రా జట్టు



132 పరుగులు చేసిన సూరత్ సవంత్

**అనంతపురం, డిసెంబరు 23(ప్రభాత వార్త బ్యూరో)** బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహిస్తున్న అండర్ – 19 కూచ్ బెహర్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా రెండో రోజైన సోమవారం బ్యాటింగ్ బడిలో దిగిన మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. మిడిల్ ఆర్డర్ దిగిన సుశ్రుత్ సావంత్ 372 బంతుల్లో 18 ఫోర్లుతో 130 పరుగులు చేసి సెంచేరి పూర్తి చేసి వికెట్ కోల్పోయాడు. దీనితో రెండో రోజు జరిగిన మ్యాచ్లో మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. తర్వాత బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ ఎం యువన్, ఆదిత్య రెడ్డిలు తలొక మూడు వికెట్లు తీసుకున్నారు. ఎన్ రాజేష్ రెండు వికెట్లు కైవసం చేసుకోగా బి యశ్వంత్, ఎ. ఎన్. వి లోహిత్ తలొక వికెట్లు కైవసం చేసుకున్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆంధ్రా జట్టు అంతగా రాణించలేకపోయింది. కేవలం 34 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన పరిస్థితి నెలకొంది. వరుణ్ సాత్విక్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు, లోహిత్ లక్ష్మినారాయణ 28 పరుగులు చేశారు.

# క్రైస్తవ, మైనారిటీలకు ప్రభుత్వం అండ

### గుంటూరులోని క్రిస్టియన్ భవనం త్వరలో పూర్తి
### విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి సహనం, పొరుగువారి పట్ల ప్రేమ అత్యుత్తమ మానవీయ లక్షణాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హింసను అహింసతో ఎదుర్కోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇవి ప్రబోధించడమే కాకుండా ఆచరించి చూపించిన మహనీయుడు ప్రభువైన క్రీస్తు అన్నారు. ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలిప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటి. సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకులు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం.

**క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు:** రాష్ట్రంలో క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. ముఖ్యమంత్రిగా పని చేసిన మూడుసార్లు లేని ఇబ్బందులు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు.

గత 6 నెలల నుంచి రాత్రి పగలు ఆలోచిస్తూ పట్టుదలగా పరిశోధిస్తున్నా జరిగిన విధ్వంసానికి మాత్రం దారి క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయవాడలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు సవిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నాణ్యత లోపిస్తే చర్యలే

### కంకిపాడు బస్టాండు నుంచి రొయ్యూరు రోడ్డును పరిశీలించిన డి.సిఎం పవన్


రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. అందుకు బాధ్యులు ఎవ్వరైనప్పటికి కఠినచర్యలు తప్పవన్నారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు బస్టాండ్ నుంచి గొడవర్రు మీదుగా రొయ్యూరు రోడ్డు. రెండు నెలల క్రితం నడిచేందుకు కూడా అనువుగా లేని పరిస్థితి నుంచి ఇప్పుడు సాఫీగా ప్రయాణం చేసేలా నిర్మాణం అవుతోంది. పాలకుడు మాటిస్తే కలలో కూడా మర్చిపోకూడదు అంటారు. గత రెండు నెల క్రితం కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదే వేదికపై పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గొడవర్రు రొయ్యూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నివేదించారు. ప్రజలు కనీసం ఆ రోడ్డు నుంచి నడవలేకపోతున్నారనే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. దానిపై అప్పట్లోనే సభా వేదిక నుంచి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానికోసం వెంటనే నిధుల సమీకరణ చేసి ఐదు కిలోమీటర్ల రోడ్డుకు మోక్షం కలిగించారు. కంకిపాడు, రొయ్యూరు, గొడవర్రు పంచాయతీల్లో ఉన్న 21 వేల మంది ప్రజలకు ఈ రోడ్డు ద్వారా ప్రయోజనం కలగనుంది. కేవలం రెండే నెలల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి కావొచ్చింది. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం సోమవారం పవన్ కళ్యాణ్‌గొడవర్రు గ్రామంలో పర్యటించారు.

**స్వయంగా రోడ్ల నాణ్యత పరిశీలన:** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కంకిపాడు, గొడవర్రు, రొయ్యూరు రోడ్డును వేస్తున్న తీరును అడిగి తెలుసుకున్న తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అధికారులు చెప్పిన లేయర్లకు తగ్గట్లుగా రోడ్డు వేస్తున్నారా లేదా? అన్నది రోడ్డును తవ్వించి మరీ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర , పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పంచాయతీరాజ్ కమిషనర్ క్రృష్ణ తేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు.

# అమరావతి అభివృద్ధి వ్యయాన్ని ప్రజలపై మోపం

### మంత్రి పొంగూరు నారాయణ




**విజయవాడ, డిసెంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ దేశానికైనా, రాష్ట్రానికి కైన ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని ఏపీ పురపాలన. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం సాయంత్రం మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. అదే విధంగా అంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదని, ఎవరు ఎటు వంటి వివర్శలు చేసిన ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విజయనగం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అనర్జీ ను, కాకినాడకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ను, తాడేపల్లి గూడానికి నిట్ ను, మంగళగిరికి ఎయిమ్స్ ను, విజయవాడకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ మ్యాన్యుప్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందన్నారు. ఇదే విధంగా విశాఖపట్నంలో టిసిఎస్, గుగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్‌ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుప్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగు చున్నదన్నారు.

**వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఇంకా అమరావతిపై కక్ష తీరలేదు:** రాష్ట్రంలోని 26 జిల్లాలనూ సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలోని రాష్ట్రానికి, దేశానికైనా రాజధాని అవసరమన్నారు. అమరావతి రాజధానిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో పాటు అన్ని ప్రాంతాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. రుణాలు తీసుకొచ్చామని వాటి భారం ప్రజలపై మోపేది లేదని స్పష్టం చేశారు. భూముల విలువ పెరిగాక రుణాలు తిరిగి చెల్లిస్తామన్నారు. ప్రజలపై భారం లేకుండా పనులు సాగుతాయని చెప్పారు. గతంలో మేం తీసుకొచ్చి పరిశ్రమలను వైకాపా ప్రభుత్వం తరిమేసింది. మళ్లీ పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. జనవరి 15 కల్లా రజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం. కటని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకొని అనేక సమస్యలు తెచ్చింది. బ్యాంకులకు రూ.102 కోట్లు చెల్లిస్తే గానీ ముందుకు కదలని పరిస్థితి, ఆ నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. భూముల అమ్మకం, సంపద సృష్టితోనే రుణాలు చెల్లిస్తాం. వైకాపా నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరలేదు. అందుకే ఆ పార్టీ విష ప్రచారం చేస్తోంది అని నారాయణ విమర్శించారు.

# జనవరి 2 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

### వేదిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 35వ పుస్తక మహోత్సవం నగరంలోని ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో జనవరి 2 నుంచి నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్ష్మయ్య, టి.మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గవర్నరుపేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ.. జవవరి రెండు నుంచి 12 వరకు ఈ పుస్తక మహోత్సవం జరుగుతుందన్నారు. తొలుత నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించాలని అనుకున్నామని, ఆ తర్వాత ఎం.జి.రోడ్డులో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించుకునేలా అనుమతులు ఇప్పించారని తెలిపారు. సొసైటీ తరఫున పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 200 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పబ్లిషర్స్ తరలి రానున్నారన్నారు. పుస్తక మహోత్సవ్ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వర రావు (సాహితీ నవజీవన్ బుక్‌లింక్స్), ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ పత్రిక సంపాదకులు చెరుకూరి రామోజీరావు (ఈనాడు గ్రూప్స్ చైర్మన్ ), ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా పేరు పెట్టినట్లు తెలిపారు.

రెండవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవం అనంతరం సాయంత్రం ఏడు గంటలకు చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఈనాడు ఎడిటర్ ఎం.నాగేశ్వర రావు హాజరవుతారని తెలిపారు. జనవరి ఆరవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పుస్తక ప్రియుల పాదయాత్ర ఉంటుందని, ఈ కార్యక్రమం మొగల్‌రాజపురం సిద్దార్థ ఆడిటోరియం నుంచి పుస్తక మహోత్సవ్ ప్రాంగణం వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతిభా వేదికపై ప్రతిరోజూ పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. జనవరి 12న ముగింపు సభ ఉంటుందని తెలిపారు.

పుస్తక మహోత్సవ్‌లో ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు "నాకు నచ్చిన పుస్తకం నన్ను ప్రభావితం చేసిన పుస్తకం, నన్ను మార్చిన పుస్తకం" అనే అంశంపై ఎవరైనా మాట్లాడవచ్చని తెలిపారు. అయితే ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, ఉపాధ్యక్షులు జె.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ కె.రవి, ట్రెజరర్ జి.లక్ష్మి. గోళ్ల నారాయణరావు పాల్గన్నారు.

# 2వ రోజు దుర్గమ్మను దర్శించుకున్న 86వేలమంది భవానీలు



**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి ప్రాంగణం, ఆలయ పరిసరాలన్నీ దుర్గమ్మ నామస్మరణతో ఆధ్మాత్మిక శోభలీనుతున్నాయి. ఇంద్రకీలాద్రికి వెళ్ళే దారులన్నీ భవానీలతో నిండిపోయాయి. రాష్ట్రం నుండే కాక పక్క రాష్ట్రాలంయిన తమిళనాడు తదితర ప్రాంతాల నుండి అశేషంగా తరలివస్తున్న భవానీలు జై భవానీ, జై దుర్గా అని భక్తితో బెజవాడ దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటున్నారు. క్యూలైన్లన్నీ భవానీలతో నిండిపోయాయి. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటీ ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పలు ప్రాంతాలనుండి నగరానికి చేరుకున్న భవానీలు గిరి ప్రదక్షణ చేస్తూ తరువాత దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి మాల విరమణలు గురుభవానీల నేతృత్వంలో చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శతచండీయాగం ను భక్తులు దర్శించుకుంటున్నారు. భవానీ మాలధారుల దీక్షవిరమణ ల సందర్భంగా తీసుకున్న చర్యలను ఇఓ సోమవారం పోలీస్ అధికారులతో చర్చించారు. పరిశీలించారు. ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారి పవిత్ర అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కేశఖండనశాల, క్యూ లైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర అన్ని ప్రాంతాలు భవాణీలతో నిండిపోయాయి. కనకదుర్గానగర్‌లోని కౌంటర్లలో భక్తులు శ్రీ అమ్మవారి లడ్డూ, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేశారు. అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం భవానీ దీక్ష 2024 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని భక్తులు వినియోగించాలన్నారు.

**2వ రోజు 86వేల మందికి దర్శనం:** దుర్గమ్మను భవానీ మాలదీక్షల విరమణల సందర్భంగా రెండవరోజైన ఆదివారం నాడు 86వేల మంది దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రెండవరోజు 21వేల మందికి అన్నప్ర సాదం (పులిహోర, దద్ధోజనం) అందించినట్లు ఇఓ తెలిపారు. మొదటిరోజైన శనివారం 42వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు.

**భవానీల సేవలో బ్యాటరీకార్లు :** భవానీ దీక్షల విరమణలకు తరలివస్తున్న భవానీల సేవలో బ్యాటరీ కార్లు విశేష సేవలందిస్తున్నాయి. వృద్దులు, వికలాంగులను దుర్గమ్మవారి ఆలయానికి ఈబ్యాటరీకార్ ద్వారా చేరుస్తున్నారు.

24-12P[illegible]g7exHMNWJQE.qxd:24-12P[illegible]g7exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1





సోమవారం హైదరాబాద్‌లోని పివి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు

## నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పివి

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 23,ప్రభాతవార్త:**నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, బహుభాషా కోవిదుడు జ్ఞాన సంపదకు నిదర్శనం పివి నరసింహా రావు అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.అన్నారు.సోమవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ పీ.వీ.జ్ఞానభూమి పీ.వీ.మార్గ్‌లో మాజీ ప్రధాని, భారతరత్న పీ.వీ.నర్సింహారావు 20వ వర్ధంతి సందర్భంగా పీ.వీ.ఘాట్ వద్ద ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావుతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీ.వీ.కుటుంబసభ్యులతో కలిసి పివి నరసింహారావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీ.వీ.నర్సింహారావు ఘాట్ ప్రాంగణంలో ఐ క్యాంప్‌ను ప్రారంభించి కళ్లద్దాలు పంపిణీచేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌కు సంబంధించిన బిడ్డ పీ.వీ. అని ఆయన అత్యున్నత స్థానానికి ఎదగడం అందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వేణుగోపాలచారి,పీసీసీ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,ఎమ్మెల్సీ సురభివాణీదేవి, పీ.వీ.ప్రభాకరరావు తదితరులు నివాళులు అర్పించారు.

**దేశ ఆర్థిక ప్రగతికి నాంది పలికిన పివి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు ఆర్థిక విప్లవాన్ని సృష్టించి దేశ ఆర్థిక ప్రగతికి నాంది పలికారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముందుగా పివికి నివాళులు అర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పివికి ఘన నివాళులు అర్పించిన అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారతదేశ పూర్వ ప్రధాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పివి నరసింహ రావు 20వ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ మెంబర్స్ లాంజ్ లోని ఆయన చిత్ర పటానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, ప్రొఫెసర్ కోదండరామ్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అధికారులు కూడా నివాళులు అర్పించారు.



## అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి అరెస్టు

**3 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**నిషేధిత అటవీ ప్రాంతంలో ఎర్రదుంగలు సేకరించిన నిందితుడు**

**తిరుపతి కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలో మూడు ఎర్రచందనం దుంగలు కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 3 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీపీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి. బాలిరెడ్డి, వీ. శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే.అల్లిబాషా ఆదివారం సాయంత్రం బాలపల్లి అటవీ ప్రాంతంలోని గుంజనా సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. గంగరాజుపల్లి సమీపంలోని సున్నపురాళ్ల కోన వద్దకు చేరుకోగా, ఒక వ్యక్త తచ్చాడుతూ కనిపించాడు. అతనిని చుట్టుముట్టి విచారించగా, అతని వద్ద మూడు ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన ఆ వ్యక్తిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. టాస్క్ ఫోర్సు పోలీసు హెచ్ సి సుబ్రమణ్య రాజు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.



## యువతను వ్యవసాయంవైపు ఆకర్షించడంపై దృష్టి పెట్టాలి

### ఎపి మాజీమంత్రి ఎన్ రఘువీరారెడ్డి

### వర్సిటీ వజ్రోత్సవాల ధన్యవాద సమావేశం

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 23,ప్రభాతవార్త :** విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడం పై నేడు మనందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి సూచించారు. లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటా యన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారని.. ఆసంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు నిర్వహించిన వజ్రోత్సవ ఉత్సవాల ధన్యవాదాల సమావేశం సోమవారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రఘువీరారెడ్డి హాజరై ప్రసంగించారు.

50 ఏళ్ల క్రితం తాను ఇదే విశ్వవిద్యాలయంలో బిఎస్‌సిలో చేరుదామనుకున్నప్పటికీ ఇంటర్ మార్కులు తక్కువ రావడం వల్ల చదవలేకపోయానని కానీ తర్వాత సుమారు 11 సంవత్సరాలు పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా రైతాంగానికి సేవలు అందించే అవకాశం చిక్కిందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చామన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రథమస్థానంలోకి తీసుకురావాలని సూచించారు.

# ఆరు నెలల్లో ఎల్బీనగర్ టిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి

### పేదలకు ఉచిత వైద్యం అందించాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం

### రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఉచిత వైద్యం అందించి వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆరు నెలల్లో ఆసుపత్రి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలో నిర్మాణం అవుతున్న టిమ్స్ హాస్పిటల్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు.టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నలుమూలల నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు చెల్లించలేక అనేకమంది నిరుపేదలు వైద్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక పైసా ఖర్చు కాకుండా నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే ఉచితవైద్యం అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టామన్నారు. జూన్, జులైలోనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం వెయ్యి పడకలతో జీ13గా మొత్తం 14 ఫ్లోర్లలో ఎల్.బీ.నగర్ టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.

రూ.900 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులు చేస్తున్న ఎల్అండ్‌టి కంపెనీ, నిర్మాణ డిజైన్ రూపొందించిన ప్రముఖ ఆర్కిటెక్ట్ కంపెనీ ఆస్కార్, పొన్ని ఆర్కిటెక్ట్స్ పనుల నాణ్యతను పరిశీలనకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంపెనీ, బ్యూరో వెరిటాస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. పనులు వేగవంతం చేసేవిధంగా నిరంతరం పర్యవేక్షణ జరుపుతామన్నారు. ఆరోగ్యశ్రీ రూ.5లక్షలు ఉంటే రూ.10లక్షలు వరకు పెంచి పేదలకు వైద్యం అందుబాటులోకి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఎల్‌ఓసిలను ఇవ్వడం ఆపేశారని, మెడికల్ రియంబర్స్మెంట్ కూడా ఆరు నెలల తర్వాతనే చెక్కులు ఇచ్చేవారని విమర్శించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్స్‌గా నిర్మాణం చేయడానికి కేంద్రం ద్వారా నిధులు మంజూరు చేయించామన్నారు. భారతదేశంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నుండి హయత్‌నగర్ వరకు మెట్రో పనులు కూడా తొందర్లో జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## దేశ ప్రగతికి విద్యార్థులు వినూత్నంగా యోచించాలి

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎబివిపిలో పని చేసిన వారు ఎంత ఎత్తుకు ఎదిగిన జాతీయ భావాలను మాత్రమే కలిగి ఉంటారని..దేశ నిర్మాణంలో విద్యార్థులు, యువత ముందుండాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నఎబివిపి రాష్ట్ర 43వ మహాసభలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.దేశ ప్రగతి కోసం విద్యార్థులు సరికొత్త ఆలోచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి భరతమాత సేవలో తరలించాలని..దేశాన్ని విశ్వగురువు చేయాలన్న వివేకానందుని లక్ష్యం వైపు పయణించాలన్నారు.



ఎబివిపి మహాసభలలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

విద్యార్థి శక్తి జాతీయ శక్తి జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైందన్నారు. కలలు కనడంతోనే సరిపెట్టుకోకుండా దాన్ని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

అఖిల భారత సంఘటన కార్యదర్శి అశీష్ చౌహాన్ మాట్లాడుతూ ఎబివిపి ప్రస్థానం అన్నింటికన్నా భిన్నమైందని ఎబివిపి సామాజిక సమస్యలపై కూడా పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరి నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి మాట్లాడుతూ ఎబివిపి 75 యేండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని 55 లక్షల మందితో అతిపెద్ద విద్యార్థి సంఘంగా విస్తరించిందన్నారు. ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్, ఎబివిపి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పివికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** దేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానేత చిత్రపటానికి సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పుష్పాంజలి ఘటించారు. సిఎంతోపాటు నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి ఇతర నేతలు ఉన్నారు.

## ఎస్‌హెచ్‌జిలకు 231 ఎకరాల్లో సోలార్ పవర్‌ప్లాంట్లు

### 150 ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల మహిళలచే మొదటి విడతలో దాదాపు 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పలు పథకాలను సోమవారం సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీజన, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లా డుతూ ఐదు జిల్లాల్లో తొలిదశలో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లను రానున్న ఆరునెలల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న దేవాదాయ భూములను లీజుకు తీసుకొని అందులో స్వయం సహాయక బృందాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి, రాష్ట్ర మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్య మంత్రి సంకల్పంలో భాగంగా, ఈ మహిళా సంఘాలచే 150 ఎలక్ట్రిక్ బస్సులను సేకరించి, వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌టిసికి అప్పగిం చాలని తెలిపారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలను జూన్ మాసాంతం లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మాదాపూర్ లోని ఇందిరా మహిళా శక్తి బాజార్‌లో జనవరి 25 లోగా సరస్ మేళా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంపై మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష

### సమీక్షలో పాల్గొన్న బిజెపి ఎంపి ఈటల

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** చర్లపల్లి రైల్వే స్టేషన్ ఈనెల 28న ప్రారంభం కానున్న నేపథ్యంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దళ్ల శ్రీధర్ బాబు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తన అధికార నివాసంలో మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు భేతి సుభాష్ రెడ్డి, ప్రభాకర్, తాడూరి శ్రీనివాస్, ఉన్నతాధికారులతోసమీక్ష నిర్వహించారు. సమావేశంలో స్టేషన్ విస్తరణకు అవసరమైన టిజిఐఐసి, రెవెన్యూ, అటవీ భూములను కేటాయిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. రాంపల్లివైపు రోడ్డు నిర్మాణం, లైట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషన్ ఇలంబర్తిని మంత్రి ఆదేశించారు.



**మరిన్ని కోవర్కింగ్ సదుపాయాలు రావాలి**

అంకుర సంస్థలకు ప్రధాన కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో ప్లగ్ అండ్ ప్లే కో వర్కింగ్ డెస్క్‌లను ఏర్పాటు చేసే సంస్థలు మరిన్ని రావాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. సోమవారం అమీర్‌పేట ఎంపిఎం గ్రాండ్ కాంప్లెక్స్‌లో 400 సీట్ల కో-వర్కింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. వాణిజ్యవేత్త గిరీష్ మల్పానీ నెలకొల్పిన వెల్‌వర్క్ అనే సంస్థ గచ్చిబౌలిలో ఇప్పటికే ఒక కో-వర్కింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా అమీర్‌పేటలో రెండో ఫెసిలిటీని మంత్రి ప్రారంభించారు.


## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో డిసెంబరు 25 నుంచి యేడాది పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా సమాజ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 24వ తేదీ మధ్యాహ్నం 1గంటకు రాష్ట్ర కార్యాలయంలో వాజ్‌పేయి జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సుధాన్సు త్రివేది ప్రారంభిస్తారన్నారు. డిసెంబరు 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌లలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించి, శద్ధాంజలి ఘటించాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో శోభాయాత్ర నిర్వహించిన అనంతరం కూడళ్లలో స్మారకంగా సభలు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఫొటో ఎగ్జిబిషన్‌తో పాటు వాజ్ పేయి కవితా సంపుటిని, దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ సదస్సులు, ప్రదర్శనల నిర్వహణలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లో ఉదయం 11 గంటలకు భారతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వందమందితో రక్తదాన శిబిరం నిర్వహణ ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు శోభాయాత్ర, సాయంత్రం 4 గంటలకు బిజెపి ప్రాంత కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వాజ్‌పేయి కవితా సంపుటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా సదస్సు ఉంటాయన్నారు.

## ఉపాధిహామీ పనులకు వెళుతున్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి

### రుణమాఫీ, బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి : మాజీమంత్రి హరీశ్‌రావు




మీడియా సమావేశంలో మాట్లాడుతన్న మాజీమంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనులకు వెళుతున్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించాలని, రుణమాఫీ, బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన మెదక్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఆనే కే బాద్ బతుకమ్మ కా తోఫా బంద్ హోగయా, రంజాన్ కా తోఫా బంద్ హోగయా, క్రిస్మస్ కాబీ తోఫా బంద్ హోగయా అని, ఇలా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకు అన్ని మతాల వారికి అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఇవాళ ఎవరికీ శాంతి లేదు, భద్రత లేదని, రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఒర్లుడు తప్ప ఒదార్పు లేదన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు రోడ్డు మీద ధర్నా చేస్తున్నా వారికి ఇచ్చిన మాట యాడాదికో, ఆరు నెలలకో, మూడు నెలలకో చేస్తా అని చెప్పి వారిని ఓదార్చడం లేదన్నారు. అడిగిన వాళ్లను అదరగొట్టుడు, ప్రశ్నించిన వాళ్ల మీద పగబట్టుడు.. ఇదీ ఈ రాష్ట్రంలో ఇవాళ జరుగుతుదన్నారు. అసెంబ్లీలో అడిగిన దానికి సమాధానం లేదని, రేవంత్ అడ్డగోలుగా అదరగొట్టే మాటలు మాట్లాడుతున్నాడని, అసెంబ్లీలో కూడా రేవంత్‌రెడ్డి హద్దులు దాటి ప్రవర్తించాడని, అబద్ధాలు మాట్లాడాడన్నారు. అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల గురించి చేతులెత్తేశాడని, నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చిండన్నారు. ఏడాది కాలంలో 1 లక్షా 27 వేల కోట్ల అప్పులు చేసిండు రేవంత్‌రెడ్డి బడా కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకొని బిల్లులిచ్చిండన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హార్టికల్చర్ కీలక పాత్ర

### రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక పద్ధతులను పాటించాలి

### హార్టికల్చర్ వర్సిటీ ఉపకులపతి దండ రాజిరెడ్డి

**ములుగు, డిసెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్చికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ములుగు మండలకేంద్రంలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టిల్చర్ యూనివర్సిటీలో 10వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ గ్రాఫ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కె.మాతూర్ హాజరు కాగా యూనివర్సిటీ ఉపకులపతి దండ రాజిరెడ్డి ఆయనతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యాన రంగానికి విశ్వవిద్యాలయం గణనీయమైన కృషి చేస్తుందని, రాష్ట్రంలో 5.23 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయన్నారు. పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలలో వివిధ విజయాలను ప్రదర్శిస్తూ బోధించడానికి, పరిశోధన చేయడానికి జ్ఞానాన్ని విస్తరించడానికి విశ్వవిద్యాలయం యొక్క మిషన్‌ను వివరించారు. కొత్త సిలబస్‌ను అమలు చేయడం, స్మార్ట్ క్లాస్‌రూంల అభివృద్ధి, అత్యాధునిక ప్రయోగశాల ఏర్పాటు, అంతర్జాతీయ సహకారం వంటి కీలక విజయాలు సాధించామన్నారు. అనంతరం మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ద ఇండియా 2024 గ్రహీతలు లోకసాని పద్మారెడ్డి, వేముల వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.



## సిరులవేణి సింగరేణికి 136 యేళ్లు

### అంబరాన్నంటిన 'సింగరేణి సంబురాలు

### సింగరేణి డే వేడుకల్లో సంస్థ సిఎండి బలరాం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సిరులవేణి సింగరేణి తల్లి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అంబరాన్నంటేలా సంబురాలు నిర్వహించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది. రాష్ట్ర ఏర్పాటుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంస్థ తనవంతు కృషి చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలతో పాటు కొత్తగూడెం కార్పోరేట్‌లోని ప్రకాశం స్టేడియంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి సంస్థ ఆవిర్భవించి 138వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సరిపెట్టుకోకుండా వ్యాపార రంగంలో కూడా దూసుకుపోతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటోంది. పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని, ప్రస్తుత ప్రైవేట్ సంస్థలతో నిలదొక్కుకోవాలంటే సింగరేణిలో వినియోగిస్తున్న యంత్రాలను 20 గంటలు ఉపయోగించుకోవడంతో పాటు కార్మికులకు కూడా 5 గంటలు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంస్థ సీఎండీ బలరాం అన్నారు. సింగరేణి డే సందర్భంగా హెడ్డాఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు.

అనంతరం సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి స్టాళ్లను ప్రారంభించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డైరెక్టర్లతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి కార్యక్రమాలను తిలకించారు. అనంతరం సీఎండీ బలరాం మాట్లాడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమిష్టి కృషితో గత 22 సంవత్సరాలుగా లాభాల బాటలో నగిపిస్తున్నామన్నారు.

ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ కంపెనీల పోటీని తట్టుకొని మార్కెట్ లో మనుగడ సాధించాలంటే ప్రతీ కార్మికుడు తమ విధుల్లో ఎనిమిది గంటల సమయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాల సామర్థ్యాన్ని కూడా 20 గంటలు వినియోగిస్తే ఉత్పత్తి ఖర్చు తగ్గి లాభాలు వీరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అంశంపై ఆలోచించి తల్లి సింగరేణిని కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలన్నారు.

24-12pg10exHMNWJQE.qxd:24-12pg10exHMNWJQE.qxd 01/01/01 8:06 AM Page 1



# ఖేల్ రత్న: భాకర్‌కు దక్కని చోటు



**ఢిల్లీ:** ప్రతి సంవత్సరం మాదిరిగానే అథ్లెట్ల విజయాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడు కూడా భాకర్ ఖేల్ రత్న నామినేషన్లను అహ్వానించింది. అయితే ఖేల్ రత్న నామినేషన్ల నుండి భారత్ షూటర్, ఒలింపియాడ్ డబుల్ పతక విజేత మను భాకర్ పేరు ఖేల్ రత్న సిఫార్సుల జాబితాలో లేకుండా పోయింది. భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ మరియు ఏస్ డ్రాగ్ ఫ్లిక్కర్ హర్మన్‌ప్రీత్ సింగ్‌ను భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవానికి సిఫార్సు చేశారు. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో, పురుషుల హాకీలో భారతదేశం పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న అవార్డుకు దరఖాస్తు చేసుకున్నాడు. పారిస్ పారాలింపిక్స్‌లో పురుషుల హైజంప్ టీ64లో ప్రవీణ్ ఆసియా రికార్డుతో స్వర్ణం సాధించాడు. ఇక క్రీడా భాకర్ అవార్డు కోసం దరఖాస్తు చేయలేదని మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఆమె తన దరఖాస్తులో పంపినట్లు మను కుటుంబం చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ విజయ్ వసంత్ భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను ఖేల్ రత్న అవార్డుతో సత్కరించాలని యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవ్యను కోరారు. గత వారం బ్రిస్బేన్ టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నిర్ణయాన్ని భారత ప్రముఖ ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ వెల్లడించాడు. కాగా ఒక క్రీడాకారుడు అవార్డు కోసం నమోదు చేసుకోకపోతే, వారు సాధించిన విజయాలను బట్టి ఎంపిక కమిటీ సుమో మోటో కాగ్నిజెన్స్ తీసుకునే అవకాశం ఉంది. ఈ విధంగానే గతంలో భారత పేసర్ మహ్మద్ షమీ కూడా అర్జున అవార్డుకు దరఖాస్తు చేసుకోలేదు. కానీ అతను నామినేట్ అయ్యాడు. షమీ కోసం నేషనల్ స్పోర్ట్స్ డే అవార్డుల కమిటీ సుమోటోగా కాగ్నిజెన్స్ తీసుకుంది.

# టాప్‌లో హరియాణా స్టీలర్స్

## మాజీ ఛాంపియన్ యు ముంబా ఓటమి



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ పదకొండో సీజన్ లీగ్ దశలో హరియాణా స్టీలర్స్ జట్టు అగ్ర స్థానాన్ని ఖరారు చేసుకుంది. పూణేలో జరుగుతున్న మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 47-30 పాయింట్లతో మాజీ చాంపియన్ యు ముంబా జట్టును ఓడించింది. హరియాణా తరఫున శివమ్ పటారె అత్యధికంగా 14 పాయింట్లు స్కోరు చేశాడు. మెహమ్మద్ రెజా, వినయ్ 6 పాయింట్లు చొప్పున సాధించగా, రాహుల్ 5 పాయింట్లు సంపాదించాడు. యు ముంబా తరఫు సతీశ్ కన్నన్ 9 పాయింట్లతో ఆకట్టుకున్నాడు. 22 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హరియాణా జట్టు 16 మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో ఆరు మ్యాచ్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా 84 పాయింట్లతో టాప్ ర్యాంకును ఖరారు చేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 42-32 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్సును ఓడించింది. తలైవాస్ తరఫున హిమాన్షు 13 పాయింట్లు సాధించాడు. బెంగళూరు బుల్స్ రెయిడర్ సుశీల్ 15 పాయింట్లతో మెరిసినా, తన జట్టును గెలిపించుకోవడంలో విఫలమయ్యాడు. కాగా ఇప్పటికే హరియాణా స్టీలర్స్, పట్నా పైరేట్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, జైపూర్ పింక్ పాంథర్స్ ప్లే ఆఫ్స్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. చివరిదైన ఆరో బెర్త్ కోసం యు ముంబా, తెలుగు టైటాన్స్ జట్లు రేసులో ఉన్నాయి. బెంగాల్ వారియర్స్ ఈ నెల 24న జరిగే మ్యాచ్‌లో యు ముంబా గెలిస్తే ప్లేఆఫ్స్ బెర్తును దక్కించుకుంటుంది.

## వరల్డ్‌లో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బిసిసిఐ

**ఢిల్లీ:** ప్రపంచంలో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) గుర్తింపు తెచ్చుకుంది. ఇది తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1975 కింద రిజిస్టర్ అయింది. స్థాయికి తగినట్లే ఈ సంవత్సరం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బ్యాంక్ బ్యాలెన్స్ దాదాపు 4,200 కోట్ల రూపాయలకు పెరిగింది. క్రికెట్ బోర్డు మొత్తం సంపాదన ఇప్పుడు ఏకంగా రూ.20,686 కోట్లకు చేరుకుని, ప్రపంచంలోని అత్యంత సంపన్న స్పోర్ట్ ఆర్గనైజేషన్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఎక్కువ ఆదాయాలు ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులు, ద్వైపాక్షి క క్రికెట్ హక్కుల నుంచి వస్తోంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కూడా భారీ లాభాలు అందిస్తోంది. అదనంగా బీసీసీఐ, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జనరేట్ చేసే ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పొందుతుంది. 2022 జూన్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కుల ఒప్పందం ద్వారా బీసీసీఐ 48,390 కోట్ల రూపాయలు పొందింది. దీంతో సంపాదన మరింత పెరిగింది. కాగా, ఆర్థిక సంవత్సరం 2023లో బీసీసీఐ నగదు, బ్యాంక్ బ్యాలెన్స్ 16,493 కోట్ల రూపాయలుగా ఉంది. అంతకు ముందు సంవత్సరంలో ఈ మొత్తం 10,991.29 కోట్ల రూపాయలు కావడం గమనార్హం. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరానికి 20,686 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ లెక్కన దాదాపు 4,200 కోట్ల రూపాయలకు భారీగా పెరిగింది. అలానే బీసీసీఐ జనరల్ ఫండ్ కూడా గణనీయమైన పెరుగుదలను చూసింది. జనరల్ ఫండ్ మొత్తం 6,365 కోట్ల రూపాయల నుంచి 7,988 కోట్ల రూపాయలకు చేరుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారత్ క్రికెట్ బోర్డు 7,476 కోట్ల రూపాయల మేర ఆర్జించవచ్చని అంచనా వేశారు.





# బౌలర్లే హీరోలు

## వికెట్లలో అద్భుతాల సృష్టి

**ఢిల్లీ:** భారత్ లిస్టులో అర్ష్‌దీప్, బిష్ణోయ్, అక్షర్‌ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఢిల్లీ: టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లో భారత క్రికెట్ జట్టుకు ఈ సంవత్సరం గొప్పగా కలిసొచ్చింది. ఇక్కడ బ్యాట్స్‌మెన్‌తో పాటు బౌలర్లు కూడా తమ సత్తా చాటారు. ఈ సంవత్సరం, క్రికెట్ కారిడార్‌లలో ఒకదాని తర్వాత ఒకటి, అద్భుతమైన, చిరస్మరణీయమైన ప్రదర్శనలు కనిపించాయి. భారత జట్టులోని కొందరు బౌలర్లు ఈ ఏడాది పొడవునా తమ బౌలింగ్‌తో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత క్రికెట్ జట్టులోని ఆ ముగ్గురు బౌలర్లు కొత్త ఒరవడి సృష్టించారు. ఈ జాబితాలో భారత్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ ఉన్నారు. భారత క్రికెట్ జట్టు యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సంవత్సరంలో గొప్ప సీజన్‌ను కలిగి ఉన్నాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో చాలా వికెట్లు తీశాడు. అతను టీ20 ప్రపంచ కప్-2024లో అత్యధిక వికెట్లు తీయడమే కాకుండా, ఈ సంవత్సరం భారతదేశం తరపున అత్యధిక టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన బౌలర్ కూడా. 2024లో టీ20 ఇంటర్నేషనల్‌లో 18 మ్యాచ్‌లు ఆడిన అతను 36 వికెట్లు పడగొట్టాడు అలాగే క్రమంగా, మణికట్టు స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ స్థానం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టుకు పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పుడు అతని స్థానంలో రాజస్థాన్ స్పిన్ బౌలర్ రవి బిష్ణోయ్ నిలిచాడు. ఈ యువ స్పిన్ బౌలర్‌కు ఈ ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20 క్రికెట్‌లో చాలా మ్యాచ్‌లు ఆడే అవకాశం వచ్చింది. అతను దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. బిష్ణోయ్ ఈ సంవత్సరంలో భారత్ తరపున 16 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 22 వికెట్లు పడగొట్టాడు. ఇక ప్రస్తుత ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతో పాటు, స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు, 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు.

## బ్యాడ్మింటన్ టోర్నీలో.. సెమీఫైనల్లోకి రౌనక్ చౌహాన్, ఆదర్శిని





**ఢిల్లీ:** 86వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు మరియు మహిళల సింగిల్స్ విభాగాల్లో రౌనక్ చౌహాన్, ఆదర్శిని శ్రీ అధిక ర్యాంక్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. బెంగళూరులో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్ ఫైనల్‌లో 21-10, 21-16తో రెండో సీడ్ ఆయుష్ శెట్టిని మట్టికరిపించిన చౌహాన్ 14వ సీడ్ అలప్ మిశ్రాను ఓడించగా, ఆదర్శిని శ్రీ 23-21, 21-12తో శ్రేయ లేలేపై విజయం సాధించింది. సెమీఫైనల్లో, చౌహాన్ 21-9, 21-9తో శంకర్ సరస్వత్‌ను చిత్తు చేసిన మాజీ జాతీయ ఛాంపియన్ మిథున్ మంజునాథ్‌తో తలపడగా, ఆదర్శిని 13వ సీడ్ దేవిక సిహాగ్‌తో తలపడింది. ఆమె రుజులా రాముపై 17-21, 21-19తో విజయం సాధించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో అగ్రశ్రేణి జంట సతీష్ కుమార్, ఆద్యా వరియాత్ జోడీ కూడా క్వార్టర్ ఫైనల్స్ దశలోనే 21-16, 19-21, 21-14తో రోహన్ కపూర్, రుత్విక శివానిల జోడీపై ఓడిపోయింది. ఇటీవలే గౌహతి మాస్టర్స్ సూపర్ 100 కిరీటాన్ని గెలుచుకున్న సతీష్ కుమార్ సింగిల్స్ టైటిల్‌ను కొనసాగించాడు, అతను 21-11, 21-12తో కౌశల్ ధర్మమేర్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.

## మహిళల వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ విక్టరీ

**ఢిల్లీ:** మహిళల మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా విండీస్‌తో తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయకే తనం ఎగురవేసింది. 211 పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై గెలిచింది. 315 పరుగులలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి జట్టు కేవలం 26.2 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. ఫ్లెచర్ (24) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు మాథ్యూస్ (0), జోసెఫ్ (0) డకౌట్‌గా వెనుదిరిగారు. భారత్ బౌలర్లలో రేణుక ఠాకూర్ సింగ్ 5 వికెట్లు పడగొట్టి విండీస్ జట్టును దెబ్బతీసింది. ప్రియా మిశ్రా 2, సాధు ఒక వికెట్ తీశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 314 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (90), ప్రతీకా రావెల్ (40) తొలి వికెట్‌కు110 పరుగులభాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బౌండరీలతో విండీస్ జట్టును బెంబేలెత్తించారు. అయితే భీకరంగా మారిన ఈ జోడీని మాథ్యూస్ విడగొట్టింది. ఆమె బౌలింగ్‌లో ప్రతీకా కాట్ అండ్ బౌల్డ్‌గానే పెవిలియన్ బాట పట్టింది. తొలి డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ (44)తో కలిసి స్మృతి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, జట్టు స్కోరు 160 పరుగుల వద్ద జేమ్స్ బౌలింగ్ స్మృతి ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరింది. అనంతరం హర్మన్ ప్రీత్ కౌర్ (34), రిచా ఘోష్ (26), రోడ్రిగ్స్ (31), దీప్తి శర్మ (14) దూకుడుగా ఆడటం వల్ల టీమ్‌ఇండియా మహిళల జట్టు భారీ స్కోరు చేసింది. విండీస్ బౌలర్లలో జేమ్స్ 5 వికెట్లు పడగొట్టగా కెప్టెన్ మాథ్యూస్ 2, డాటిన్ ఒక వికెట్ తీశారు.

# ఈ యేడాది చివరి ఐపిఒ ఇదే..






**ముంబై, డిసెంబరు 23:** ఈక్విటీలతో పోల్చితే ఐపీవోల్లో వేగంగా రాబడి రావటాన్ని చాలా మంది పెట్టుబడిదారులు ప్రస్తుతం ఆకర్షనీయంగా భావిస్తున్నారు. అయితే డిసెంబర్ చివరి వారంలో ఐపీవోల రద్దీ ఊపిరిసలపకుండా చేస్తోంది. ఈ క్రమంలో 2024కి చివరి ఐపీవో వివరాల గురించి అందరిలోనూ ఆతృత కొనసాగుతోంది. కేవలం డిసెంబర్ నెలలో దాదాపు 19 పెద్ద కంపెనీల ఐపీవోలు స్టాక్ మార్కెట్లను తాకాయి. ఒకదాని తర్వాతమరొకటి లిస్ట్ అవుతూ ఇన్వెస్టర్లకు కుప్పలుకుప్పలుగా రాబడిని తెచ్చిపెట్టాయి. పైగా రిటైల్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 31న అందుబాటులోకి వస్తున్న ఒక కంపెనీ ఐపీవోపై పెట్టుబడిదారుల దృష్టి కొనసాగుతోంది. డిసెంబర్ 27న దాదాపు 5 కంపెనీల ఐపీవోలు లిస్టింగ్ కోసం వస్తున్నాయి. ఈ క్రమంలో అందరి చూపు ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఐపీవోపైనే కొనసాగుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపీవో డిసెంబర్ 30, 2024న రాబోతోంది. కంపెనీ తన ఐపీవో పరిమాణాన్ని ప్రకటించనప్పటికీ తాజా ఐపీవో ద్వారా మొత్తం 1.21 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచాలని నిర్ణయించింది. ఇందులో 0.86కోట్ల తాజా ఈక్విటీ షేర్లు ఉంటుండగా, మిగిలిన 0.35 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించాలని నిర్ణయించింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో జాబితా అవుతాయని తెలుస్తోంది. రణబీర్ సింగ్ ఖద్వాలియా ఓఎఫ్ఎస్ కింద వాటాలను విక్రయించనున్నారు. ఆర్యమాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. కంపెనీ తాజా ఐపీవో నుంచి వచ్చే డబ్బులో రూ.70 కోట్లను తయారీ సామర్థ్యాల విస్తరించటానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కొంత భాగాన్ని రుణ చెల్లింపులకు కూడా వినియోగించనుంది. 1994లో స్థాపించబడిన ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ట్రాక్టర్‌లు, పిక్ అండ్ క్యారీ క్రేన్స్, వివిధ హార్వెస్టింగ్ మెషినరీల తయారీలో ప్రత్యేకత ను కలిగి ఉంది. ప్రస్తుతం కంపెనీ తన ఉత్పత్తులను దేశంలో ఇండో ఫార్మ్, ఇండో పవర్ అనే రెండు బ్రాండ్ల కింద విక్రయాలు చేపడుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లోముగిశాయి. గత వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో నేడు లాభాల్లో కదలాడాయి. దీంతో ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హెచ్‌ఈఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ ఉదయం 78,488.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,041.59) లాభాల్లో సూచిక. ఇంట్రాడేలో 78,918.12 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని





తాకిన సూచి, చివరికి 498.58 పాయింట్ల లాభంతో 78,540.17 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్ల లాభంతో 23,758.45 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 85.13 వద్ద జీవనకాల కనిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్ఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. జొమాటో, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫినసర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.96 డాలర్ల వద్ద ట్రేడవగా. బంగారం ఔన్సు 2640 డాలర్ల వద్ద కొనసాగింది. మారుతి సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు నష్టపోయాయి.

# మస్క్ 'ఎక్స్' ప్రీమియం ప్లస్ ఛార్జి పెంపు!



**వాషింగ్టన్, డిసెంబరు 23:** సామాజిక మాధ్యమం ఎక్స్ ప్రీమియం తన ప్రీమియం ప్లస్ ధరలను భారత్ సహా ఇతర ప్రపంచ మార్కెట్లలో పెంచింది. ఈ మైక్రోసాఫ్ట్ బ్లాగింగ్ వేదిక వెల్లడించింది. సేవలను ప్రమీయం ప్లస్ అభివర్ణిస్తారు. అమెరికాలో దీని ధర ఏకంగా 40 శాతం వరకు పెంచినట్లుగా ఉంది. వీటిల్లో పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్‌ను చూడవచ్చని పోస్టు చేశారు. ధరలు కూడా ఆయా ప్రాంతాలు, పన్నులు, చెల్లింపు విధానాలను బట్టి మారుతుందని అమెరికాలో ఎక్స్ ప్రీమియం గతంలో నెలకు ధర 16 డాలర్లు (రూ.1,360) కాగా, ఏటా 168 ((రూ. 140000)గా నిర్ణయించారు. కొత్త ధరలు 22 డాలర్లు (సుమారు రూ.19,000)గా ప్రకటించారు. ఇక ఇప్పటి వరకు భారత్‌లో నెలకు రూ.1,300 కాగా, ఏటా రూ.13,600గా వసూలు చేస్తున్నారు. దీనిని తాజాగా నెలకు రూ.1,750, ఏటా రూ.18,300కు పెంచారు. కెనడా, నైజీరియా, తుర్కియేలో కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ చందారులకు పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్ లభిస్తుందని ఎక్స్ చెబుతోంది. దీనితోపాటు గ్రోక్ ఏఐ మోడల్ యాక్సెస్, సపోర్టుకు వీరికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చే మాస్క్ తన మైక్రోబ్లాగింగ్ వేదికపై ఉంది. కీవర్డ్స్ ఎన్‌ను మానిటర్ చేయడానికి రాడార్ అనే ప్రత్యేకమైన టూల్‌ను అందుబాటులో ఉంచుతుంది.

# హోండా, నిస్సాన్ కంపెనీలు విలీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** హోండా, నిస్సాన్ కంపెనీలు పరస్పరం విలీనం కాబోతున్నాయి. ఈమేరకు విలీన ప్రణాళికలను ప్రకటించాయి. ఈ రెండు సంస్థలు అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన తయారీదారుగా అవతరించినట్లవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్లో పోటీతత్వాన్ని పెంచడం, టెస్లా, చైనా వాహన తయారీదారు బీవైడ్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి ఈ విలీనం ఎంతో ఉపయోగపడుతుందని ఇరు కంపెనీల అధికారులు తెలిపారు. మిత్సుబిషి మోటార్స్ కూడా ఈ విలీనంలో చేరబోతున్నట్లు ప్రకటన. ఈ సందర్భంగా హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మాట్లాడుతూ హోండా, నిస్సాన్ జైంట్ హోల్డింగ్ కంపెనీకి హోండా





నాయకత్వం వహిస్తుంది. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేయడంలో నిస్సాన్‌ను చాలా ఏళ్లుగా అనుభవం ఉంది. ఇది హొండాకు సొంత ఈవీలు, తదుపరి తరం హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. 2025 జూన్ నాటికి చర్చలు పూర్తి చేసి 2026 నాటికి విలీనాన్ని పూర్తి చేయడానికి ఇరు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. ఈ విలీనం వల్ల 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్లు)కు పైగా విలువ చేసి కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఇరు సంస్థల అధికారులు తెలిపారు.

# ఎయిర్‌టెల్‌కు పెరిగిన కస్టమర్లు

**ముంబై, డిసెంబరు 23:** ప్రైవేటు టెలికాం కంపెనీలైన జియో (రిలయన్స్ జియో), వొడాఫోన్ ఐడియాకు మరోసారి షాక్ తగిలింది. జులైలో వరుసగా ధరల పెంపు కారణంగా సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న ఆ కంపెనీలు అక్టోబర్‌లోనూ మరోసారి పెద్దసంఖ్యలో వినియోగదారులను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకోగలిగింది. అలాగే, ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి స్వల్పంగా సబ్‌స్క్రైబర్లను సంఖ్యను పెంచుకుంది. అక్టోబర్ నెలకుగానూ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెలువరించిన డేటాలో ఈ విషయం వెల్లడైంది. అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ 19.28 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకుంది. సెప్టెంబర్ నెలలో ఇదే కంపెనీ 14.35 లక్షల మంది వినియోగదారులను చేజార్చుకోవడం. సెప్టెంబర్ నెలలో దాదాపు 19.7లక్షల మంది వినియోగదారులను జియో కోల్పోగా, అక్టోబర్‌లో మరో 31.60 లక్షల మంది. ఆ నెట్‌వర్క్‌ను వీడారు. అప్పుల ఊబిలో ఉన్న వొడాఫోన్ ఐడియా నుంచి మరో 19.71. లక్షల మంది వినియోగదారులు ఆ నెట్వర్కు గుడ్ చెప్పారు. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య 15.5 లక్షలుగా ఉంది. నవంబర్‌లో ఈ సంఖ్య 15.0 లక్షలుగా ఉంది. టారిఫ్‌ల సవరణ అనంతరం ప్రైవేటు రంగ టెలికాం సంస్థల నుంచి పెద్దఎత్తున వినియోగదారులను ఆకర్షించిన బీఎస్ఎన్ఎల్ అక్టోబర్ నెలలో కొత్తగా మరో 5 లక్షల మంది వినియోగదారులను ఆకర్షించింది. సెప్టెంబర్‌లో 8.5 లక్షల మంది వినియోగదారులతో ఈ సంఖ్య కాస్త తక్కువ పెద్దసంఖ్యలో





వినియోగదారులను కోల్పోయింది. 39.9 శాతం మార్కెట్ వాటా పరంగా రిలయన్స్ జియోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బీఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. 4జీ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వస్తే బీఎస్ఎన్ఎల్ యూజర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వాణిజ్యం

## సోలార్ ఐపిఒకు షాక్

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో వరుసగా ఐపీవోల కోలాహలం కొనసాగుతోంది. ప్రధానంగా ఈ ఏడాది చివరికి వచ్చిన వేళ దలాల్ స్ట్రీట్ ఐపీవోలతో మరింతగా బిజీగా మారిపోతోంది. అయితే మార్కెట్ రెగ్యులేటర్ మాత్రం ఎస్ఎంఈ ఐపీవోలతో జాగ్రత్తగా ఉండాలని ఇన్వెస్టర్లకు నిర్దేశించిన వేళ తాజాగా మరో కంపెనీ ఐపీవోకు బ్రేకులు పడ్డాయి. సోలార్91 క్లీన్ టెక్ కంపెనీ ఐపీవో సోమవారం తెరుచుకోని మంగళవారం రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి రావాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రారంభానికి ముందుగానే గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ ఒక్కోటి రూ.100 ప్రీమియం కూడా పలికింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ ఐపీవో ప్రక్రియను తదుపరి నోటీసు ఇచ్చే వరకు నిలిపివేయాలని కంపెనీకి బీఎస్ఈ ఆదేశాలు జారీచేసింది. దీంతో ఎస్ఎంఈ





కేటగిరీలో వచ్చిన సోలార్ సొల్యూషన్స్ కంపెనీ ఐపీవో ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. ఎలాంటి ఆటంకం లేకుండా ఐపీవో ముందుకు కొనసాగి ఉంటే ఇన్వెస్టర్లు తొలిరోజు 51 శాతం రాబడిని తమ పెట్టుబడిపై అందుకునే వారని గ్రేమార్కెట్ ప్రీమియం సూచించింది. కంపెనీపై మీడియాలో ఫిర్యాదుదారులు లేవనెత్తిన కొన్ని ప్రశ్నల దృష్ట్యా, దీనికి తదుపరి విచారణ అవసరమని బీఎస్ఈ ఐపీవోను నిలిపివేస్తూ డిసెంబర్ 23న ప్రకటించింది. తదుపరి విచారణ పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా టిక్రి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రశాంత్ జైన్, సిర్మా శీబీఎ టెక్నాలజీకి చెందిన కృష్ణ కుమార్ పంత్ వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.106 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఇష్యూ సబ్ స్క్రిప్షన్ డిసెంబర్ 24 నుంచి 27 వరకు షెడ్యూల్ చేయబడింది. కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.185195గా ఉంచింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించటంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.17 లక్షలు పెట్టుబడిపెట్టాల్సి ఉంది. కంపెనీ వ్యాపారం.. సోలార్91 క్లీన్ టెక్ 2015లో స్థాపించబడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14